www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 | సంచిక (Issue) : 71 | ఒంగోలు సిటీ

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తే. ఉ. 6.28; దుర్ముహూర్తం: మ. 12.40-1.32, మ. 3.16-4.09; అమృతఘడియలు: మ. 2.54-4.36; రాహుకాలం: ఉ. 7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45

Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru

39 Years of Excellence 1986-2024

Infinity Learn by Sri Chaitanya

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య విజయవాడ విద్యార్థుల విశ్వరూపం

(మయూరి భవన్, రామన్ భవన్, శ్రీచక్ర భవన్, గాయత్రి నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

Rank	Name	H.T. No
ఆలిండియా 1 RANK	BIBASWAN BISWAS*	245058146 (SC)
ఆలిండియా 3 RANK	SATIVADA JYOTHIRADITYA	246022079 (OBC)
ఆలిండియా 4 RANK	VASANTA SRIRAJ	246162238 (ST)
ఆలిండియా 5 RANK	HIMANSHU THALOR*	242050438 (OBC)
ఆలిండియా 6 RANK	RAJDEEP MISHRA*	241016176
ఆలిండియా 8 RANK	P V S D SAI MOHITH	246008172 (EWS)
ఆలిండియా 9 RANK	M E VENKATA PARTHIV	246162250 (EWS)
ఆలిండియా 10 RANK	A S S D B SIDHVIK SUHAS	24619101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

Rank	Name
106	ADITYA ADHANA
112	CHELLURI CHAKRADHAR
120	VAIDIK
122	POTTA NISWANTH
123	SREEKANTH M
124	AYUSH GANGAL
125	MANOJ SOHAN GAJJALA
135	AWESH SUBHAM PRADHAN
142	MEDIKONDURI AARYAN SRIRAM
145	KRISHNA AGRAWAL
149	VISHARAD SRIVASTAVA
150	AKASH KUMAR
152	ARYAN GUPTA
154	BATCHU ADWAITH
156	AARUSH
160	ARCHIT RAHUL PATIL
164	ABHINAV V
165	MARADANA SAI SIVA LOCHAN
167	DORISALA SRINIVASA REDDY
169	KASAVAJJALA SAI SHREYAS
172	P NIKHIL CHANDRA
175	PALAGIRI SATHISH REDDY
178	KRISH JAIN
180	SOHAM DANGE
181	YALAMARTHI SATYA SRI NEELESH
183	GADE V S S R K TEJAS REDDY
185	REDDI ANIL
192	MAVURU JASWITH
204	GUNTAKANTI SAI GOUTHAM
206	INAPAKURTI RAJESH
207	ABILAVYAVEER SINGH RANA
210	GAUTHAM TATHANDA
213	T SAI DHEERAJ
214	AKARSH RAJ SAHAY
215	YENDIKATLA TAGORE RAVINDRA SREE
219	SHREYAS ASTHANA
223	GURRAM HARI CHAITANYA
224	ARMAN SINGHAL
227	KUMARAKALVA PRABHAKAR REDDY
228	RACHIT AHUJA
233	KONDREDDY SAI HANEESH REDDY
235	MUDDA MANIKANTA PRUTHVI RAJ
238	JULAPELLY HANIKAR RAO
242	AVTANSH GARGYA
244	SIDDU CHANDRA TEJA
248	INESH AGGARWAL
249	SALLURI VIVEK
252	GOLLA LEKHA HARSHA
253	DESU G V N S ARYA CHARAN
259	PALAKSH GOYAL
260	DIVYANSH PANKAJ NARKHEDE
264	ARNAV GARG
274	KODALI RAMANA GOPAL
275	SIDDHANT AGRAWAL
283	DHRUV GAUD
297	SHREYAS BALLATGI
299	ADITHYA A
304	SHUBHRADEEP PAUL
308	KUNTIMADDI HARI HARA TEJA
311	MD KHAJA GHOUSE MOHIUDDIN
318	SHUBHRSHI TRIPATHI
326	CHANUKONDA SRINIDHI
333	MURARI GANESH SAI
334	GUMMA GNANESH
339	YASH VASHISHT
353	SIKHAKOLLI GURU SAI TEJA
355	VENNELA MITHEESH KUMAR
369	YASHDEEP SINGH
379	ALAPATI PURNA PRITAM REDDY
384	TUSHAR
393	POLAMARASETTY KARUNYA
395	KESHAV NAYANDAR
399	ANNEPU SATWIK
401	RAMANATHI SRI HARINATH
402	KOTHA HARDHIK REDDY
405	BETHI PRIYESH REDDY
406	THORAT ARNAV GORAKSHNATH
410	AVVARU YASASVI
420	ANNAREDDY VENKATA TANISH REDDY
421	SANVI JAIN
431	ALUGU SAHASRANSH REDDY
435	GURNOOR SOHAL
436	RAMIREDDYGARI SUREKCHAN REDDY
440	KUSUKUNTLA VISHAL REDDY
454	THAMALAM JAYADEV REDDY
465	ANJAN SINGLA
467	SHUBHAJEET DAS
470	KRISH NARSARIA
481	ANURAG KISHOR PATIL
484	PRABHNOOR
494	VASANTA SRIRAJ
495	VISHRUT GURRALA
508	KAMJULA SUMANTH REDDY
509	DEVESH MARYA
519	SATHVIK PRABHU
522	SANNAPUREDDY RAHUL REDDY
525	RAHUL RAO
544	NIKET GARG
551	KESHAV KAUSHIK
556	LUKKA AKHIARA
573	SUMIT VISHWAKARMA
579	PANCHAKENI ASHWIN RAO
591	SHOURYA AGARWAL
599	PULIGADDA SUHAS
600	GOLLAPALLI SURYA VENKATA MANIDEEP
604	CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM
617	BOREDDY SRI SAI ABHINAV REDDY
620	LAKSHIT JAIN
645	SRINIVAS REDDY GUNTAKA
647	ADITYAVARDHAN SRIVASTAVA
658	KAKUMANU DHANUSH
662	RACHIT TUSHARBHAI JANI
670	DASARI UPENDRA
671	KARTIK GOYAL
685	PEDAPROLU LAKSHMI KUSHAL
690	KOLLI SURYA SHASHANK
693	THOTA DHEERAJESWAR
694	MARISETTI SAI CHARAN
696	IBTESAM AHMED
704	MUTHYAPU MANVIK
708	CHESTA JAIN
712	YERRAMGARI RAM CHARAN GOUD
713	BOOSARAJU SACHIN
714	JALAGAM SAI RISHITH
716	SUJAL SATISH MOTAGI
720	THIRAPATI PRUDHVI REDDY
724	LAKSHAY KUMAR
725	BUGADA ROOPANSHA
729	KANAKALA JASWANTH KUMAR
740	PRIYAL PATEL
764	ADISH GUPTA
767	NANNAPANENI HARSHA KIRAN
772	NITHISH B
779	BUDDA TANMAY
780	MOYYA HARSHA VARDHAN
784	AYUSH RAI
787	GOLLA SHRIRAM
792	KALLU VENKATA PRASUN
795	AARON JASON BAPTIST
802	KOLLI KARNAKAR REDDY
803	RAMALINGAM NAIDU ALLU
804	NELLA PRATHIK KUMAR
807	DOVINDU SIDHARTHA REDDY
808	DHRUV MUNDRA
809	SAGARIKA SINHA
813	MOHAMMAD ASAD UR RAHMAN NISAR
836	ADITYA GARG
838	SWAMINATH SHIJU
839	PAKALA TARUN REDDY
844	ERANKI VENKATA JHANAVI
845	VADDAMANU AKASH AADHITHYA
846	PUNEETH NETTEM
852	KOMCHADA HARSHITH SUBUDHI
873	CHALLARAPU ABHIRAM
874	RISHABH PARWAL
879	KORADA JAYAVARDHAN
880	PATURI HEMANTH SAI
891	DHAIRYA GOYAL
898	M B THEJESSHWAR
899	VINAYAK CHANDRA SRIVASTAVA
909	LEKHYA PILLARIKUPPAM
926	RATTANDEEP SINGH PUAR
928	PENUGONDA VENKATA SRINIVAS
929	HARI SAI SRI TEJA DIKSHITH
935	PONNAGANTI PAVAN KUMAR
944	KARRI VENKATA KARRENNA VYSHAV
945	RAMAGIRI SATHWIK
973	MUTHU S
976	NALLA NANDAN SANTOSH
997	NIHAR CHOUHAN
998	LAKKIREDDY DIXIT REDDY
999	TELAGAMSETTY MANIKANTA SAI
1000	PEMMASANI SRINAADH

Congratulations

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

VIJAYAWADA
RAMAN BHAVAN-I : 97040 65666, 96526 99222

VISAKHAPATNAM
80740 17511, 91772 06961

GUNTUR
97042 88444

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

Knowledge Hub — ADMISSIONS OPEN — NEET | IIT JEE | FOUNDATION — COACHING CENTRES

VIZAG 91774 44307

www.srichaitanyaknowledgehub.com

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

మట్టి పనుల పేరుతో మేత

దర్శిలో తవ్వేకొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు
వైసీపీ ముఖ్యనేతలకు నామినేషన్ పద్ధతిలో పనులు
ఒక్కొక్కరికి రూ.50లక్షలకుపైగా కేటాయింపు
అడ్డగోలుగా జడ్పీ నిధులు దోచిపెట్టిన వైనం
పర్సంటేజీలు తీసుకొని
బిల్లులు చేసిన అధికారులు

లోపలి పేజీల్లో

ఆ నాలుగు మండలాల్లో ఏం జరిగింది?

దర్శి, ఎర్రగొండపాలెంలో ఓటమిపై
టీడీపీలో అంతర్మథనం
లోటుపాట్లపై నిశిత పరిశీలన
క్లీన్ స్వీప్ అవకాశాన్ని
కోల్పోయామని ఆవేదన

సోమవారం | 10-6-2024 | Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru | ప్రకాశం

వైసీపీ నేతలతో అంటకాగారు. ప్రతిపక్షాలే టార్గెట్‌గా పేట్రేగిపోయారు. టీడీపీ నేతలను అనేక రకాలుగా వేధించారు. అక్రమ కేసులు బనాయించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా ఏకపక్షంగా వ్యవహరించారు. పలు ఘటనల్లో బాధితులపైనే కేసులు నమోదు చేశారు. ఒంగోలులో టీడీపీ నేతలపై రౌడీషీట్లు కూడా తెరిచారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందన్న ధీమాతో తెంపరితనం ప్రదర్శించారు. అలాంటి పోలీసు అధికారుల్లో ఇప్పుడు వణుకు మొదలైంది. ఆ శాఖలో పైస్థాయి నుంచి కానిస్టేబుల్ వరకూ వైసీపీ సేవలో తరించిన వారంతా ప్రస్తుతం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునేందుకు క్యూకడుతున్నారు. అదేసమయంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ అనుకూలురుగా ముద్రపడి సుదూరప్రాంతాలకు బదిలీ అయిన, ఇతరత్రా ఇబ్బందులుపడిన పోలీసు అధికారులు, సిబ్బంది కూడా టీడీపీ శాసనసభ్యులను ఆశ్రయిస్తున్నారు.



ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు

వైసీపీ అనుకూలంగా బరితెగించి పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బంది టీడీపీలో తమకు తెలిసిన నాయకుల ద్వారా ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. తాము ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే అలా వ్యవహరించామని కొందరు చెప్పుకుంటున్నారు. ఇంకొందరు తమను క్షమించాలని ప్రాథేయపడుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ ఇలాంటి వారి బదిలీ ఖాయంగా కనిపిస్తోంది. ఒంగోలులో ఏకపక్షంగా రౌడీషీట్లు తెరవడం, అసలు ఘటనలో లేని వారిపై కేసులు నమోదు చేయడం లాంటి విషయమై టీడీపీ నేతలు సీరియస్‌గా ఉన్నారు. మొత్తంమీద రాష్ట్రంలో అధికార మార్పిడి పోలీసు శాఖలో ప్రకంపనలు సృష్టిస్తోంది.

ఇప్పుడెలా?

వైసీపీతో అంటకాగిన పోలీసు అధికారుల్లో వణుకు
ప్రభుత్వం మారడంతో గుండెల్లో గుబులు
ఐదేళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన పలువురు
ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, వేధింపులు
ఒంగోలు సమతానగర్, రిమ్స్ ఘటనల్లో
లేనివారిపైనా రౌడీషీట్లు
ఇప్పుడు తప్పించుకునేందుకు ప్రయత్నాలు

ఒంగోలు (క్రైం), జూన్ 9 : వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో జిల్లాలోని కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరించారు. టీడీపీ నేతలకు కనీస గౌరవం ఇవ్వకపోగా అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారు. వైసీపీ నేతల ఆదేశాలకు అనుగుణంగా రకరకాలుగా వేధించారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ మళ్లీ విజయం సాధిస్తుందని ధీమాతో ఉన్న వారి అంచనాలు తలకిందులయ్యాయి. టీడీపీ అధికారంలోకి వచ్చింది. తప్పులు చేసిన వారిపై చర్యలు తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో వైసీపీతో అంటకాగిన వారందరిలోనూ ఇప్పుడు బదిలీల భయం పట్టుకుంది. ఇప్పుడేం చేయాలి అన్న ఆలోచనలో పడ్డారు. మరలా గెలిచేది మేమే.. మాకే పనిచేయాలంటూ చెప్పిన వైసీపీ నేతలంతా ఇప్పుడు పత్తాలేకుండాపోయారు. దీంతో ఆయా పోలీసు అధికారులు, సిబ్బందిలో గుబులు మొదలైంది.



అంతా వివక్ష

ఎన్నికల కోడ్ వస్తే పోలీసు శాఖ పారదర్శకంగా పనిచేస్తుందనేది ఒకప్పటి మాట. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలీసులు వ్యవహరించిన తీరును చూస్తే ఈవిషయం అర్థమవుతుంది. కేసుల నమోదు నుంచి రౌడీషీట్లు తెరిచే వరకూ ఏకపక్షంగా వ్యవహరించారు. కొండపి నియోజకవర్గంలో పార్టీ మారకపోతే రౌడీషీట్లు తెరుస్తానని టీడీపీ నేతలను ఓ ఎస్సై బెదిరించాడు. పోలింగ్ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలలో వైసీపీ నేతలపై కేసుల నమోదుకు అక్కడి పోలీసు అధికారులు మీనమేషాలు లెక్కించారు. ఒంగోలులోని సమతానగర్‌లో వైసీపీ మూకల దాడులు, అనంతరం రిమ్స్‌లో బీభత్సం తదితర ఘటనల్లో బాధితులపైనే కేసులు నమోదు చేశారు. ఇదే విషయమై టీడీపీ నేతలపై రౌడీషీట్లు కూడా తెరిచారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారికి భద్రత కల్పించకుండా గుడ్లప్పగించి చూసిన పోలీసు అధికారులూ ఉన్నారు. ఇవి మచ్చుకు ఉదాహరణలు మాత్రమే. ఎన్నికల సమయంలో పారదర్శకంగా ఉండాల్సిన అధికారులు అనేక మంది వైసీపీ నేతల కనుసన్నల్లో పనిచేశారన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దీంతోపాటు గత ఐదేళ్లుగా టీడీపీ నేతలు, కార్యకర్తలను అనేక రకాలుగా వేధించిన వారు కూడా ఉన్నారు. ఇలాంటి వారంతా ఇప్పుడు వణికిపోతున్నారు.

పోలీసు శాఖలో కలవరం

జిల్లాలో నిన్నమొన్నటి వరకూ చట్టాన్ని పక్కన పెట్టి ఒకరకంగా అధికార పార్టీ రాజ్యాంగాన్ని అమలు చేసిన పోలీసు అధికారుల్లో కలవరం మొదలైంది. వారంతా బదిలీకి సిద్ధంగా ఉన్నప్పటికీ తాము చేసిన తప్పులపై చర్యలు లేకుండా చూసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అదేసమయంలో పోలీసుశాఖలో కొందరు ముఠాగా ఏర్పడి అధికార పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరించారు. అనేక మందిని కానిస్టేబుళ్లు అని కూడా చూడకుండా టీడీపీ వారు అని ముద్ర వేసి పేరుపేరునా వెతికి మరీ సుదూర ప్రాంతాలకు బదిలీ చేయించారు. ఇప్పుడు ఈ ముఠా పరిస్థితి ఏమిటన్నది పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. అదేసమయంలో ఇంతకాలం లూప్‌లైన్‌లో ఉన్న వారు తమను బయటకు తీసుకురావాలని ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలను కోరుతున్నారు.

వాన జోరు

తొలివారంలోనే నెల మొత్తం
సగటు కన్నా అధిక వర్షపాతం
పలు మండలాల్లో భారీగా..
పశ్చిమప్రాంతంలో జలకళ
చెక్‌డ్యాంలు, కుంటల్లోకి చేరిన నీరు


నిండిన కుంట

ఒంగోలు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నైరుతి రుతుపవనాల ఆరంభంలోనే వాన జోరు కొనసాగుతోంది. విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనెల తొలివారంలోనే జిల్లా సగటు కంటే అధిక వర్షపాతం నమోదైంది. పలు మండలాల్లో ఈనెల సాధారణ వర్షపాతం కన్నా రెండు, మూడు రెట్లు ఎక్కువగా వాన పడింది. జిల్లాలో సాధారణ వార్షిక వర్షపాతం 841.30 మి.మీ, కాగా అందులో జూన్ నుంచి సెప్టెంబరు వరకు నైరుతి రుతుపవనాల కాలంలో 366.2 మి.మీ, అక్టోబరు నుంచి డిసెంబరు వరకు ఈశాన్య రుతుపవనాల కాలంలో 384.8 మి.మీ కురుస్తుంది. ఇక జనవరి నుంచి మే వరకు శీతాకాలం, వేసవి కాలం కలిపి 90.30 మి.మీ ఉంటుంది. నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యే జూన్‌లో జిల్లాలో 57.9 మి.మీ సగటు వర్షపాతం నమోదవుతుంది. ఈ సమయంలో కురిసే జల్లులతో రైతులు దుక్కులు దున్ని నెలాఖరు నుంచి ఖరీఫ్ పైర్ల సాగు చేపడతారు. మే ఆఖరులో ఒక మోస్తరు జల్లులు పడితే నైరుతి ఆరంభంలోనే తొలకరి పైర్లు వేయడం ఆరంభిస్తారు. అయితే గత కొన్నేళ్లుగా నైరుతి మొదలయ్యే జూన్‌లో సాధారణ వర్షాలు కూడా పడక ఖరీఫ్ సాగు ఆలస్యమవుతోంది. రెండేళ్లుగా జూన్‌లో లోటు వర్షపాతం నమోదైంది. 2022 జూన్‌లో 13.3 శాతం లోటుతో 50.20 మి.మీ, 2023లో సుమారు 22.10 శాతం లోటుతో 45.10 మి.మీ మాత్రమే కురిసింది. దీంతో ఆ రెండేళ్లు పంటల సాగు ఆలస్యమైంది. ఈ ఏడాది అందుకు భిన్నంగా తొలివారంలోనే సగటు కన్నా అధిక వర్షం కురిసింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు ముందే ప్రవేశించడం, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో మంచి వర్షాలు పడ్డాయి.

తొమ్మిది రోజుల్లో 67.70శాతం వర్షపాతం

జిల్లాలో ఈనెల ఆరంభం నుంచి 9వతేదీ వరకూ ఏకంగా 67.70శాతం వర్షపాతం నమోదైంది. అది ఈనెల మొత్తం సగటు వర్షపాతమైన 57.9శాతం కన్నా సుమారు 10.20 శాతం అధికం. ఈ సమయానికి కురవాల్సిన దాని కన్నా జిల్లాలోని 39 మండలాల్లో అధికంగానే వర్షపాతం నమోదైంది. ఈ పరిణామం తొలకరి పైర్లకే కాక మొత్తం ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు బాగా ఉపకరిస్తుందని రైతులు చెప్తున్నారు. అంతేకాక తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఈనెల సగటు వర్షపాతం 57.9 మి.మీ కాగా ఇప్పటికే అత్యధికంగా గిద్దలూరులో 155.88 మి.మీ కురిసింది. టంగుటూరులో 155.0 మి.మీ, తర్లుపాడులో 133.6, త్రిపురాంతకంలో 128.6, పుల్లలచెరువులో 121.4, జరుగుమల్లిలో 116.0, చీమకుర్తిలో 107.4, హనుమంతునిపాడులో 106.0. మర్రిపూడిలో 99.2మి.మీ వర్షపాతం నమోదైంది. కురిచేడులో 78.4 మి.మీ, వెలిగండ్లలో 77.6, పొన్నలూరులో 77.4, కనిగిరిలో 75.6, మద్దిపాడులో 71.8, పామూరులో 71.0, దోర్నాలలో 69.8, ఎర్రగొండపాలెంలో 69.4, పొదిలిలో 66.8, సింగరాయకొండలో 60.4 మి.మీ నమోదైంది. ఇతర మండలాల్లోనూ ఒక మోస్తరు వర్షం కురిసింది.

ఓడిపోయాం..ఇప్పుడేమి చేద్దాం..!

వైసీపీ కార్పొరేటర్లలో అంతర్మథనం
టీడీపీ గెలుపుతో భవిష్యత్‌పై చర్చ
మేయర్ నివాసంలో సమావేశం
బాలినేని సూచనల మేరకు ముందుకెళ్లే యోచన
సైకిల్ ఎక్కడమే మంచిదని పలువురి అభిప్రాయం



మేయర్ సుజాత నివాసంలో సమావేశమైన వైసీపీ కార్పొరేటర్లు

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 9: ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఊహించని విజయం సాధించడంతో వైసీపీ కార్పొరేటర్లు అంతర్మథనంలో పడ్డారు. అటు రాష్ట్రంలోను, ఇటు ఒంగోలు నియోజకవర్గంలోనూ టీడీపీ కూటమి భారీ మెజారిటీతో గెలుపు సాధించగా, భవిష్యత్ ఏమిటనే ప్రశ్న వైసీపీ కార్పొరేటర్లలో నెలకొంది. ఈ మేరకు ఆదివారం మేయర్ గంగాడ సుజాత నివాసంలో పలువురు వైసీపీ కార్పొరేటర్లు సమావేశం కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇప్పటికే గత నాలుగైదు రోజుల నుంచి మేయర్ టీడీపీ నేతలతో టచ్‌లో ఉన్నారనే ప్రచారం జరుగుతుండగా, మరోవైపు కొందరు వైసీపీ కార్పొటర్లు టీడీపీలోకి వస్తామంటూ పలువురు ద్వారా రాయబారాలు జరుపుతున్నారు. ఇప్పటివరకు వైసీపీ రాష్ట్రంలో అధికారంలో ఉండగా, ఒంగోలులోనూ కార్పొరేషన్‌లో పాలకవర్గ సభ్యులు అధికంగా ఉన్నారు. అయితే ఇటీవల ఎన్నికల సమయంలో ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరగా, జనసేనతో కలుపుకుని ఏడుగురు సభ్యులుగా ఉన్న టీడీపీ సంఖ్య పదికి చేరింది. అయితే ఎన్నికల తరువాత నెలకొన్న పరిణామాలతో పరిస్థితులు తారుమారు కావడంలో వైసీపీ కార్పొరేటర్లు ఆలోచనలో పడ్డారు. ఓటమికి గల పరిస్థితులపై బేరీజు వేసుకుంటుండగా, మరోవైపు టీడీపీ సైకిల్ ఎక్కడమే మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. కార్పొరేటర్లుగా తమ పదవీకాలం మరో రెండు సంవత్సరాలు ఉండగా, అందుకు అనుగుణంగా డివిజన్‌లో ప్రాతినిథ్య చేజారిపోకుండా ఉండేందుకు టీడీపీవైపు చూస్తున్నట్లుగా సమాచారం. అందులో భాగంగానే ఆదివారం మేయర్ నివాసంలో ఇద్దరు డిప్యూటీ మేయర్‌లతోపాటు మరి కొంతమంది కార్పొరేటర్లు సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఒకవైపు వైసీపీలో సీనియర్‌గా ఉన్న నాయకుడు, ఇప్పటి వరకు తమకు అండగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి కౌంటింగ్ రోజు మధ్యాహ్నం నుంచి హైదరాబాద్ వెళ్ళిపోవడం, కనీసం కార్యకర్తలతో సమావేశం కూడా ఏర్పాటు చేసి భరోసా ఇవ్వలేదనే ఆందోళన వారిలో కనిపిస్తుంది. వారి భవిష్యత్ కోసం ఒకసారి బాలినేని కలిసి చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయం పలువురు కార్పొరేటర్లు వెల్లడించినట్లు సమాచారం. ఇదిలా ఉంచితే బాలినేనితో మాట్లాడేందుకు హైదరాబాద్ వెళ్ళాలా ? లేక ఒంగోలు వచ్చే వరకు ఎదురు చూడాలా ? అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటికే కౌన్సిల్ సమావేశం జరిగి మూడు నెలలు దాటగా, త్వరలోనే సమావేశం ఏర్పాటు కావాల్సిన అవసరం కూడా ఉందని, ఆ లోపు ఏం నిర్ణయం తీసుకోవాలనే అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా, ఒంగోలులో దామచర్ల జనార్ధన్‌కు భారీ మెజారీ రావడానికి గల కారణాలు, ప్రతి డివిజన్‌లోనూ టీడీపీకి అధిక మెజారిటీ రావడంలో జరిగిన లోపాలు, ఇతర అంశాలపై చర్చించిన వారు సైకిల్ ఎక్కాలా..పార్టీలోనే కొనసాగాలా అనే అంశంపైనే ప్రధాన చర్చ నడిచినట్లు తెలిసింది. ఏది ఏమైనా తీసుకునే ఏ నిర్ణయం అయినా ఒకసారి బాలినేని దృష్టికి తీసుకెళ్ళి, ఆయన ఆలోచనకు అనుగుణంగా ముందుకెళ్ళాలన్న నిర్ణయానికి వైసీపీ కార్పొరేట్లు వచ్చినట్లు సమాచారం. ఇదిలా ఉంచితే మేయర్ నివాసంలో జరిగిన అత్యవసర సమావేశానికి పలువురు వైసీపీ కార్పొరేటర్లు హాజరు కాకపోవడం చర్చ జరగ్గా, హాజరైన వారు మాత్రం ఏ నిర్ణయం అయినా త్వరగా తేల్చుకుంటే మంచిదని అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. సమాశానికి ఐదారుగులు గైర్హాజరు కాగా, సుమారు ముప్పై మంది కార్పొరేటర్లు, మహిళా కార్పొటర్లు పాల్గొన్నారు.

మేయర్ పదవిపై ఎస్సీ మహిళా కార్పొరేటర్‌ల దృష్టి..

ఇదిలా ఉండగా నగర మేయర్ ఎస్సీ మహిళ కావడంతో ప్రస్తుతం వైసీపీ పాలకవర్గంలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళా కార్పొరేటర్లు మేయర్ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. అందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీ కార్పొరేటర్లలో మేయర్‌తోపాటు మరో ముగ్గురు మహిళలు ఉండటంతో ఎవరికి వారే మేయర్ పదవిని ఆశిస్తూ అందుకు అనుగుణంగా టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు వినికిడి. ఇదిలా ఉంచితే మిగిలిన వైసీపీ కార్పొరేటర్లు రెండేళ్ళు డివిజన్‌లో పట్టు జారిపోకుండా ఉండాలంటే తప్పదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

భవిష్యత్ ప్రణాళికపైనే సమావేశం
• గంగాడ సుజాత, మేయర్

వైసీపీ కార్పొరేటర్లలో జరిగిన భవిష్యత్ ప్రణాళికపైనే చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వం హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు అందించాం. అయినా ఓడిపోయాం. వైసీపీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నాం. అందుకే ఓటమికి గల కారణాలపై సమీక్షించాం. నగరంలో ఇప్పటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. అభివృద్ధి ఆగకూడదు. ఇందుకు టీడీపీ సహకారం కూడా అవసరం ఉంది. ఎన్నికల సమయంలో చోటు చేసుకున్న పరిణామాల్లో కొందరు కార్యకర్తలు, యువత ఆందోళనలో ఉన్నారు. కేసుల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని వైసీపీ అధిష్టానం వద్దకు తీసుకెళతాం. అలాగే ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దృష్టికి తీసుకెళ్ళి ఇబ్బందులు లేకుండా చూడాలని, సమష్టి కృషితో ముందుకెళ్ళాలని, అందరి సంతోషం కోసం టీడీపీ సహకారం కోరుతాం.

కంప్యూటర్ ప్రోగ్రామింగ్ స్కిల్స్ నేర్చుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న న్యామతుల్లా

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 9: త్వరలో ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరబోతున్న విద్యార్థులు కంప్యూటర్ ప్రోగ్రామింగ్ స్కిల్స్‌ను తప్పనిసరిగా నేర్చుకోవాలని డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. ఒంగోలు నగరం అంజయ్యరోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ప్రాంగణంలో ఆదివారం జరిగిన ఫ్రీ ఆస్క్ వర్క్‌షాపులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో కంప్యూటర్ వినియోగం మరింతగా పెరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో కంప్యూటర్ సేవలు అవ్వసరి అవుతాయని, అందువల్ల విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన మొదటి సంవత్సరం నుంచే కొత్త ప్రోగ్రామింగ్ సాఫ్ట్‌వేర్‌లు నేర్చుకోవాలన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీ సీనియన్ డేటా అనలిస్ట్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రోగ్రామింగ్ స్కిల్స్ బాగా నేర్చుకోవాలన్నారు. తద్వారా మంచి కంపెనీల్లో మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు పొందవచ్చన్నారు. బ్రిలియంట్ సంస్థ అధినేత డాక్టర్ న్యామతుల్లా మాట్లాడుతూ బ్రిలియంట్ సంస్థ విద్యార్థుల శ్రేయస్సుకోసం ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు సంసిద్ధంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ డాక్టర్ తహూరా, కోర్స్ డైరెక్టర్ కోటేశ్వరరావు, మొటివేషన్‌ట్రైనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపాలెంలో టీడీపీ నాయకుల పూజలు



పూజలు చేస్తున్న బాలకృష్ణ, నాయకులు

చీమకుర్తి, జూన్ 9: దేవరపాలెం గ్రామంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొత్తూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అఖండ విజయం సాధించినందుకు రాములవారి దేవాలయంలో ఆదివారం విశేషపూజలు చేశారు. అలాగే స్వామివార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, రామాంజనేయులు, శ్రీను, వెంకట్రావు, రాములు, చెన్నకేశవులు, బ్రహ్మానాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొప్పోలులో తెలుగు మహిళలు..



మొక్కులు తీర్చుకునేందుకు వెళుతున్న తెలుగు మహిళలు

ఒంగోలు (కార్పొరేషన్): తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా దామచర్ల జనార్దన్ భారీ విజయం సాధించడంతో కొప్పోలు తెలుగు మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం స్థానిక వేంకటేశ్వరస్వామి సన్నిధిలో 101 టెంకాలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దామచర్ల విజయంపై సంబరాలు జరుపుకున్నారు.

ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు సత్కారం



ఎమ్మెల్యే బీఎన్‌ను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

సంతనూతలపాడు, జూన్ 9: ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఎన్.విజయ్‌కుమార్‌ను సంతనూతలపాడు మండల బీజేపీ నాయకులు పలువురు ఒంగోలులోని బీఎన్ నివాసంలో ఆదివారం కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుంపా కోటిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను సంతనూతలపాడు ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపీ. సుబ్బారావు, జిల్లా జనరల్ సెక్రటరీ బొడ్డు హనుమంతరావు, గుంటూరు ప్రసాద్, సీతారామాంజనేయులు, కోటేశ్వరరావు, జగదీష్, సాయి పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో పల్లామల్లి సొసైటీ నిర్వీర్యం

రైతుల డిపాజిట్లు, లోన్‌కు జమచేసిన సొమ్ము గల్లంతు • నేడు సొసైటీ ఆవరణలో అధికారుల విచారణ
ఖాతాలు సరిచూసుకోవాలని రైతులకు విన్నపం



పల్లామల్లి సొసైటీ కార్యాలయం

చీమకుర్తి, జూన్ 9 : దశాబ్దాలకు పైగా రైతులకు ఉత్తమ సేవలు అందించిన పల్లామల్లి విశాల పరపతి సహకార సంఘం వైసీపీ ఏలుబడిలో నిర్వీర్యం అయిపోయింది. సొసైటీలో పనిచేసే ఉద్యోగుల అవినీతి, అక్రమ కార్యకలాపలాలు, రైతుల ఆస్తులకు కాపలాదారులుగా ఉండాల్సిన పాలకవర్గం ఉదాసీన వైఖరి, బాధ్యతారాహిత్యంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో సిబ్బంది మెక్కేసిన సొమ్ము ఏమేరకు అనేది నిగ్గు తేల్చటానికి ఉన్నతాధికారుల బృందం సోమ, మంగళ, బుధవారాల్లో సొసైటీ ఆవరణలో పబ్లిక్ విచారణతో పాటు రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించనున్నారు. దీనికోసం సొసైటీ పరిధిలోని రైతులు తమ రుణాలు, పొదుపు ఖాతా వివరాలను సరిచూచుకోవాలని విచారణ అధికారి శాస్త్రి కోరారు. సొసైటీ సిబ్బంది, రైతుల మధ్య ఉన్న నమ్మకాన్ని సిబ్బంది సొమ్ము చేసుకోవటం ద్వారా సొసైటీలో అవకతవకలకు తెరతీసినట్లు తెలుస్తున్నది. డిపాజిట్ చేసిన సొమ్మును స్వాహా చేయటం, రుణాలకు జమ చేయాలని సిబ్బందికి ఇచ్చిన నగదును జమ చేయకుండా సొంతానికి వినియోగించుకోవటం, ఆర్‌డీ ఖాతాలు, కేఎండీ డిపాజిట్లలో జమలు చేయకుండా జేబులో వేసుకొని నకిలీ రశీదులు ఇచ్చి రైతులను మోసం చేయటం లాంటి వ్యవహారం సొసైటీ పరిధిలో చోటుచేసుకున్నట్లు సమాచారం. దాదాపు రూ.50లక్షలకు పైగా అవకతవకలు జరిగినట్లు భావిస్తున్నారు. మూడురోజులపాటు అధికారులు చేపట్టబోయే విచారణలో ఎంతమేర అవకతవకలు జరిగిందనే విషయం తేటతెల్లం కానుంది. ఈ క్రమంలో సొసైటీ పరిధిలోని రైతులు తమ డిపాజిట్లు, రుణాలు, జమలు సరిగ్గా ఉన్నాయే లేదో అని, తమ ఖాతాలు సరిచూచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో తమ సొమ్ము నష్టపోవాల్సిన పరిస్థితి తలెత్తవచ్చు. విచారణ అధికారులు సొసైటీలో చోటుచేసుకున్న అవకతవకలను విచారణ చేపట్టి వెలికితీసి తమ సొమ్మును నష్టపోకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

గాడిపర్తివారిపాలెంలో కూడా విచారణ చేపట్టాలి..

పల్లామల్లి సొసైటీలో చోటుచేసుకున్న అవకతవకల తరహాలోనే గాడిపర్తివారిపాలెం సొసైటీ పరిధిలో కూడా జరిగాయని సొసైటీ పరిధిలోని రైతులు వాపోతున్నారు. దీనిమీద ఉన్నతాధికారుల సమగ్ర విచారణ చేపట్లాలని, సొసైటీ సీఈవో అవినీతికి అడ్డుకట్ట వేసి రైతులు తమ డబ్బులను నష్టపోకుండా చర్యలు చేపట్టాని గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు గమిని ప్రసాద్, రైతులు కోరుతున్నారు.

నరేంద్రమోదీతోనే దేశం అభివృద్ధి : బీజేపీ



ఒంగోలులో బాణసంచా కాల్చుతున్న నేతలు



చీమకుర్తిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



నాగులుప్పలపాడులో..

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 9: దేశం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే నరేంద్రమోదీతోనే సాధ్యమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్యయాదవ్ పేర్కొన్నారు. నరేంద్రమోదీ మూడో సారి ప్రమాణస్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి ఒంగోలులోని సాగర్‌సెంటర్‌లో సంబరాలు నిర్వహించారు. ముందుగా పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

- కాగా మౌర్యా సెంటర్ వద్ద బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి చేశారు. బాణసంచాపేల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పీవీ. రామకృష్ణ, డాక్టర్ కొమ్మి నరసింగరావు, రావులపల్లి నాగేంద్రయాదవ్, రమేష్, శివారెడ్డి, సాయికృష్ణ, కొమ్ము శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

- ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడో సారి ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా ఆదివారం అఖిల గాండ్ల తెలికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులో జిల్లా అధ్యక్షుడు బచ్చల శివప్రసాద్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఊటుకూరు ప్రసాద్, రవికుంట సురేష్‌బాబు, దాసరి వెంకట నాగరాజు, సీహెచ్.హరిబాబు, ఎం.వీరస్వామి, డి.సురేష్‌బాబు, రమేష్, సునీల్, రమేష్, గురవయ్య, ఉదయ్‌కుమార్, ఎం.మాధవి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ఆదివారం బీజేపీ నాయకులు చీమకుర్తి పట్టణంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జవహర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్డు శంకరరావు, బిల్డింగ్ వర్కర్స్ సెల్ రాష్ట్ర కమిటీ మెంబర్ గుండా శ్రీనివాసరావు, రూరల్ అధ్యక్షుడు బొడ్డుపాటి వెంకటేశ్వర్లు, పాత్తుని నాగార్జున, పొదిలి శ్రీనివాసరావు, కోరా నాగేశ్వరరావు, గోనుగుంట శివ, దివి శ్రీను, బెనర్జి తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో బీజేపీ కూటమి నాయకులు ఆదివారం రాత్రి నాగులుప్పలపాడు బస్టాండ్ కూడలి వద్ద వేడుకలు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు పెంట్యాల సుబ్బారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచాలు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొద వరప్రసాదరావు, రాయపూడి సుదర్శనం, మద్దిపాటి శ్రీనివాస్‌దీక్షితులు, లచ్చంశెట్టి టిగ్రా, గంగవరపు ఏబు, కొణిజేటి గురుబాబు, వైకంతం మణిదీప్ పాల్గొన్నారు. ఉప్పుగుండూరులో బీజేపీ గ్రామ అధ్యక్షులు పాండురంగారావు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు వాసు, ఎర్రోజు నరేష్ ఆచారి, అమరా పవన్ కుమార్, కాట్రగడ్డ చంద్రబాబు, బెల్లం వెంకటేశ్వర్లు, కనగాల శ్రీనివాసరావు, కుతంబాకు సెల్వం, తెలగతోటి జాన్సన్, బాలిశెట్టి నాగేశ్వరావు, తాడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పర్యాటకులతో నిండిని బీచ్



అలల మధ్య పర్యాటకుల ఆనందోత్సాహాలు

కడలి తీరం కళకళ..!

కొత్తపట్నం, జూన్ 9: కడలి తీరానికి పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం కావటంతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వందలాది మంది పర్యాటకులు కొత్తపట్నం సముద్రతీరానికి తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉంది. పాఠశాలలకు, కళాశాలలకు వేసవి సెలవులు కూడా ముగియనుండటంతో తీరానికి పర్యాటకుల రాక పెరిగింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి వచ్చి స్నానాలు ఆచరించారు. పర్యాటకుల రాకతో కొత్తపట్నం తీరం కళకళలాడింది. పర్యాటకులు సముద్రపు అలలపైన కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు.







సెల్ఫీ దిగుతూ..

అవీ..ఇవీ..

ఎమ్మెల్యే దామచర్లకు సత్కారం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 9: ఒంగోలు శాసనసభ్యునిగా ఘన విజయం సాధించిన దామచర్ల జనార్దన్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిగుంట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉద్యోగులు బొకేలు ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నెహేమియ, కోశాధికారి జి.సుబ్బారాయుడు, ప్రతినిధులు కె.కొండయ్య, జేమ్స్ పాల్గొన్నారు.

జిల్లాలో 10.9 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 9 : జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఆదివారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 10.9 మి.మీ వర్షపాతం నమోదైంది. జరుగుమల్లిలో 58.6, పొన్నలూరు 50.2, చీమకుర్తి 40.0, మద్దిపాడు 32.8, సింగరాయకొండ 20.8, టంగుటూరు 20.4, మర్రిపూడి 20.4, పామూరు 19.8, పీసీపల్లి 18.8, ఒంగోలు 16.8, కొండపి 15.8, కనిగిరి 14.2, నాగులుప్పలపాడు 13.6, సంతనతూలపాడు 13.4, హనుమంతునిపాడు 13.2 మి.మీ నమోదు కాగా, ఇతర పలు మండలాల్లో ఒక మోస్తరు జల్లులు పడ్డాయి.

ఐటీఐ ప్రవేశాల దరఖాస్తులకు నేటితో తుది గడువు

ఒంగోలు(విద్య), జూన్ 9: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు సోమవారం సాయంత్రంలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ అడ్మిషన్ల చైర్మన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థులు జిల్లాలోని ఒకటి కంటే ఎక్కువ ఐటీఐలను కూడా ఎంపిక చేసుకోవచ్చని, ఆన్‌లైన్‌లో విద్యార్థుల నమోదుకు సంబంధించిన పత్రాలను ప్రింట్ తీసుకొని దరఖాస్తుతో పాటు ఒక సెట్ పదో తరగతి మార్కులు జాబితా, కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఒక పాస్‌పోర్టుసైజు ఫొటోతో పాటు ఒరిజనల్ సర్టిఫికెట్లతో సోమవారం సాయంత్రం లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 8333030281 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

ఎస్ఏఏ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా శరత్‌కుమార్

ఒంగోలు(విద్య), జూన్ 9: స్కూలు అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్రశాఖ నూతన కార్యవర్గంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరికి స్థానం లభించింది. ఆదివారం తిరుపతిలోని టీపీఎం హైస్కూలులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా ఒంగోలుకు చెందిన ఎస్.శరత్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులుగా పర్చూరు నియోజకవర్గానికి చెందిన చింతల సుబ్బారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో 117 జీవోను రద్దు చేయాలని, సీపీఎస్ రద్దు, పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మీడియం కూడా ప్రవేశపెట్టాలని తీర్మానం చేసినట్లు శరత్‌బాబు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

మద్దిపాడు, జూన్ 9: వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై మహేష్ పేర్కొన్నారు. ఆదివారం సీతారాంపురం కొష్టాల్ వద్ద ఆయన వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాల వయస్సులోపు వారికి వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు పొల్యూషన్ సర్టిఫికెట్, బీమా కాగితాలు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని ఆయన సూచించారు.

నేడు ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

ఒంగోలు(విద్య), జూన్ 9: ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం ఒంగోలులోని సంఘ జిల్లా కార్యాలయంలో జరుగుతుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.జనార్దన్‌రెడ్డి, డి.శ్రీనివాసులు ఆదివానం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రేపు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 9 : ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లాకు రానున్నారు. మంగళవారం ఉదయం 8గంటలకు స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. బుధవారం కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్కు వద్ద జరిగే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

ఏఎస్ఐకి సన్మానం



వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఎస్ఐ బ్రహ్మనాయుడు

నాగులుప్పలపాడు, జూన్ 9 : ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ఏఎస్ఐని పోలీసు అధికారులు సన్మానించారు. ఆదివారం నాగులుప్పలపాడు పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న బి.వెంకటేశ్వర్లు ఎస్ఐగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. దీంతో స్థానిక పోలీసుస్టేషన్లో ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఏఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది వెంకటేశ్వర్లుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

రాజ్యాంగాన్ని కాపాడాలి

ఒంగోలు(క్రైం), జూన్ 9: రాజ్యాగాన్ని మార్చాలంటున్న బీజేపీ కార్యచరణను టీడీపీ, జనసేన అడ్డుకోవాలని ప్రజాగాయకుడు గద్దర్ కుమారుడు, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుమ్మడి సూర్యకిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని ప్రెస్‌క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి సేవ్ కాన్‌స్టిట్యూషన్, సేవ్ ఇండియా పేరుతో పల్లెపల్లె తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేశారని తెలిపారు. సమావేశంలో నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, దారా అంజయ్య తదితరుల పాల్గొన్నారు.

సైన్స్‌ను తాత్వికభావనగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న గేయానంద్

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 9 : సైన్స్‌ను తాత్వికభావనగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ పేర్కొన్నారు. ఒంగోలులోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం జరిగిన జన విజ్ఞాన వేదిక నాలుగు జిల్లాల జోనల్ స్థాయి వర్క్‌షాపు జరిగింది. జిల్లా అధ్యక్షుడు మండ్లా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో గేయానంద్ మాట్లాడుతూ విశ్వం ఆవిర్భావం, మనిషి పుట్టుక, సమాజ నిర్మాణం వంటివాటిపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలన్నారు. బాల్యంలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చాలని పేర్కొన్నారు. జేవీవీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ సైన్స్ ఉద్యమంలో పనిచేసేందుకు నూతన కార్యకర్తలు కావాలన్నారు. వారిని తయారు చేసుకొని బాధ్యత ఇప్పుడున్న నాయకులపై ఉందని తెలిపారు. జిల్లా గౌరవసలహాదారులు ఏవీ.పుల్లారావు మాట్లాడుతూ పాలకులు ఎవరు గెలిచినా పదేపదే ఓడిపోతుంది ప్రజలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యుడు శ్రీనివాస్, డాక్టర్ కాలేషా, సీహెచ్.జయప్రకాష్, దార్ల బుజ్జిబాబు, కె.సుబ్రహ్మణ్యం, యు.బాస్కర్, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, మాదాల రాము, తంగా శ్రీనివాస్, బషీరున్నీషా బేగం, ప్రకాశం,నెల్లూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల జేవీవీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

ఒంగోలు(కల్చరల్), జూన్ 9: సీవీఎన్ రైజింగ్ రాక్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూము ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. ప్రముఖ గాయకులు డాక్టర్ టి.చందు, టి.చాందినీల నిర్వహణలో ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి ఘంటసాల వెంకటేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొనసాగిన సంగీత విభావరిలో నిర్వాహకులతో పాటు గాయకులు ఎస్‌వీఎస్.ప్రసాదు, కె.అశోక్, కె.సుబ్బారావు, మధు, వెంకటేశ్వరరావు, తులసి కోటేశ్వరరావు, డాక్టర్ మున్నంగి రాజకుమారి, సుహాసిని, మహాలక్ష్మి, బుచ్చిబాబు, కొండారెడ్డి, బాష్యం రమణ తదితరులు పలు గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సీనియర్ గాయకులు లక్ష్మీతులసి ముఖ్యఅతిథిగా పాల్గొనగా, గుర్రం కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఘంటసాలకు నివాళులర్పిస్తున్న నాయకులు



ఎమ్మెల్యే దామచర్లకు
అభినందనలు తెలుపుతున్న టంగుటూరు టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే దామచర్లకు టీడీపీ నాయకుల అభినందనలు

టంగుటూరు, జూన్ 9 : ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను ఆదివారం టంగుటూరు టీడీపీ నాయకులు కలసి అభినందించారు. ఒంగోలులోని నివాసంలో ఉన్న దామచర్లను టంగుటూరు టీడీపీ నాయకులు కలిశారు. వారంతా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన దామచర్లకు గజమాల వేసి, శాలువా కప్పి సత్కరించారు. దామచర్లను కలసి వారిలో టంగుటూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, దామచర్ల శ్రీధర్‌పంతులు, టీటీడీ టెక్నికల్ విభాగాధిపతి బొల్లినేని వెంకటేశ్వరనాయుడు, ఆరికట్ల వెంకటస్వామి పాల్గొన్నారు



గుంతల రోడ్డులో నిదానంగా వెళ్తున్న 108వాహనం

అధ్వానంగా ఆర్‌అండ్‌బీ రోడ్డు

● పెట్లూరులో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

కొండపి, జూన్ 9 : మండలంలోని పెట్లూరు గ్రామం వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. పెద్దపెద్ద గోతులు రోడ్డు మధ్యలో ఏర్పడ్డాయి. ఆ గోతుల్లోకి వర్షపు నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర వాహనాలు కూడా తిరిగే పరిస్థితి లేదు. పెట్లూరు నుంచి తాటాకులపాలేనికి మధ్యలో కూడా తారురోడ్డులో గోతులు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డులో ఏర్పడ్డ గోతులు పూడ్చాలని వారు కోరుతున్నారు.

పారిశుధ్యం అధ్వానం

ప్రజాధనం నిరుపయోగం
తుప్పుపట్టిపోతున్న చెత్త తరలించే రిక్షాలు
అధికారుల నిర్లక్ష్యమే కారణమా?

మర్రిపూడి, జూన్ 9 : స్వచ్ఛ సంకల్పానికి అధికారులు తూట్లు పొడిచారు. లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టడం మానేశారు. అడపాదడపా కురుస్తున్న చినుకులకు మురుగునీరు రోడ్లపై తాండవిస్తోంది. దోమలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి అధికారులే నిర్వీర్యం చేశారన్న విమర్శలున్నాయి.

మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛరాయబారులను నియమించారు. వారి ద్వారా ఆయా గ్రామాలలో తడి, పొడి చెత్తలను సేకరించడం ద్వారా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను చేపట్టాలని తలపెట్టారు. సకాలంలో వారికి జీతభత్యాలు చెల్లించకపోవడంతో విధుల నుంచి తప్పుకున్నారు. చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం వేలాది రూపాయలు వెచ్చించి రిక్షాలను కొనుగోలు చేశారు. ఆ రిక్షాలను స్వచ్ఛరాయబారులకు అందజేయకుండా అధికారులు కాలయాపన చేశారు.

స్థానిక మండలపరిషత్ కార్యాలయం పక్కన అవి ఆరు బయట ఉంచడంతో ఎండకు ఎండి వానకు తడిసిపోయి తుప్పుబట్టి పాడవుతున్నాయి. అయినప్పటికీ నిత్యం అధికారులు కార్యాలయాలకు వస్తున్నప్పటికీ తుప్పుబట్టిపాడవుతున్న రిక్షాలను ఆయా పంచాయతీలకు అందజేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



నిరుపయోగంగా ఉన్న చెత్త తరలించే రిక్షాలు



ఇళ్లస్థలాల్లో రోడ్లు వేసుకుంటున్న ఎస్సీ కాలనీవాసులు

రోడ్ల నిర్మాణం ప్రారంభం

కొండపి, జూన్ 9 : మండలంలోని పెట్లూరు గ్రామ పంచాయతీలో వైసీపీ నాయకుడు ఆక్రమించిన స్థలాన్ని గ్రామానికి చెందిన పేద ఎస్సీలు శనివారం స్వాధీనం చేసుకుని తాత్కాలికంగా గుడిసెలు వేసిన విషయం విదితమే. ఆదివారం ఉదయం దాదాపు ఐదెకరాల స్థలంలో రెండు ఎక్స్‌కవేటర్‌లు పెట్టి తాత్కాలికంగా రోడ్లు వేసే కార్యక్రమం ప్రారంభించారు. గ్రామ టీడీపీ నాయకుడు సర్పంచ్ భర్త అరితోటి బాబూరావు, గ్రామ ఉపసర్పంచ్ మూలె రామారావుల ఆధ్వర్యంలో పనులు వేగవంతమయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి కమ్యూనిటీ హాలు నిర్మాణం ప్రారంభించారు. పట్టాలు పొందినవారు కూడా ఇళ్లు నిర్మించుకునే యత్నాలు ప్రారంభించారు. కొందరు తాత్కాలికంగా రేకుల షెడ్లు వేసుకునే యత్నాలు చేస్తున్నారు.

ఎమ్మెల్యే స్వామికి యూటీఎఫ్ నేతల శుభాకాంక్షలు

టంగుటూరు, జూన్ 9 : ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని టంగుటూరు, జరుగుమల్లి మండలాల యూటీఎఫ్ నాయకులు ఆదివారం తూర్పునాయుడుపాలెంలోని ఆయన నివాసంలో కలిశారు. గజమాల వేసి, శాలువా కప్పి సత్కరించారు. నూతన ప్రభుత్వంలో తమ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమస్యలన్నింటినీ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజేస్తానని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో దామచర్ల శ్రీధర్, కాట్రగడ్డ రమేష్, టి. శేషయ్య, పుట్టా వెంకట్రావు, కె. పూర్ణశ్రీ, కె. రమేష్, ఎం. సురేష్, పి. రాజసులోచన, కె. ఝాన్సీ, ఎస్. ప్రసాద్, ఎస్‌కే. మస్తాన్, రాము, పి.శ్రీను, జేవీ నారాయణ, ఎస్. బ్రహ్మయ్య, కె. సుబ్బనాచారి, సుబ్బయ్య ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే స్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంఆర్‌పీఎస్ నేతలు తోరటి ఆనంద్‌మాదిగ, గురుజాల నరసింహారావుమాదిగ, క్రిష్టాఫర్‌మాదిగ, గోచిపాతల తిరుపాలు, పంది ప్రభుదాస్, దేవరపల్లి సంజీవ్‌కుమార్, మన్నం రాజేష్, రావినూతల బ్రహ్మయ్య, దావులూరి రాంబాబు, నరసింహం, చిట్టిబాబు, ఇర్మియా, ఆదాం, అనిల్ ఉన్నారు.



ఎమ్మెల్యే స్వామికి
శుభాకాంక్షలు తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు



స్వామికి అభినందనలు తెలియజేస్తున్న కట్టావారిపాలెం నాయకులు

ఎమ్మెల్యే స్వామిని కలిసిన కట్టావారిపాలెం వాసులు

ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని ఆదివారం ఉదయం నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి ప్రజలు, ఉద్యోగులు, అభిమానులు కలిసి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కొండపి గ్రామ పంచాయతీలోని కట్టావారిపాలెం నాయకులు రావెళ్ల వెంకట రఘునాథ్ బాబు, వీరమోసు మస్తాన్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



పోటీలలో పాల్గొన్న వేటపాలెం ఎడ్ల జత

హోరాహోరీగా ఎడ్ల పందేలు

చినగంజాం, జూన్ 9 : మండలంలోని కడవకుదురు గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకొని నాటుబండి పోలు రాధ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆదివారం హోరాహోరీగా సాగాయి. ఈ సందర్భంగా పలు ఎడ్ల జతలు తలపడ్డాయి. జిల్లా స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పోటీలకు బాపట్ల, వేటపాలెం, చెరుకుపల్లి, ఇంకొల్లు, ముత్తాయిపాలెం, కడవకుదురు, సోపిరాల, రాజుబంగారుపాలెం, చినగంజాం తదితర గ్రామాలకు చెందిన 14 ఎడ్ల జతలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన ప్రజల మధ్య స్నేహ స్నేహ సంబంధాలు పెంపొందుతాయని గ్రామ పెద్దలు అన్నారు. పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పోటీలలో చెరుకుపల్లికి చెందిన ఎడ్ల జత 10 నిమిషాల వ్యవధిలో 3,116 అడుగులు, రాజుబంగారుపాలెంకు చెందిన ఎడ్ల జత 3,170.5 అడుగులు, వేటపాలెం ఎడ్ల జత 3600 అడుగులు, కడవకుదరుకు చెందిన ఎడ్ల జత 2742.2 అడుగులు, ఇంకొల్లుకు చెందిన ఎడ్ల జత 3547 అడుడుల దూరం లాగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎడ్ల పందేలకు న్యాయ నిర్ణేతగా తంగేడి హాజన్ వ్యవహరించారు. విజేతలైన ఎడ్ల జతల యజమానులకు సోమవారం బహుమతులను అందజేస్తామని తెలిపారు.

ఆ నాలుగు మండలాల్లో ఏం జరిగింది?

దర్శి, ఎర్రగొండపాలెంలో ఓటమిపై టీడీపీలో అంతర్మథనం
లోటుపాట్లపై నిశిత పరిశీలన
క్లీన్ స్వీప్ అవకాశాన్ని కోల్పోయామని ఆవేదన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లాలోని నాలుగు మండలాల్లో తెలుగుదేశం పార్టీ అంచనాలు తప్పాయి. ఫలితంగా దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో గెలుపు చేజారింది. దీంతో క్లీన్ స్వీప్ చేసే అవకాశాన్ని టీడీపీ కోల్పోయింది. ఓటమి చవిచూసిన టీడీపీ అభ్యర్థులు, అలాగే స్థానిక పార్టీ నాయకులతోపాటు రాష్ట్ర నాయకత్వం కూడా ఆరెండు నియోజకవర్గాల్లో ఓటమికి కారణమేమిటన్న అంశంపై దృష్టి సారించాయి. కేవలం నాలుగు మండలాల్లో అంచనాలు తప్పాయని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అందుకు అంతర్గత సమస్యలు ఏమన్నా కారణమా? అన్న అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

రెండు స్థానాల్లోనే టీడీపీ ఓటమి

సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి ఓటమి చెంది మిగిలిన చోట్ల అద్భుత విజయాలను సొంతం చేసుకుంది. రెండున్నర దశాబ్దాల తర్వాత ఒంగోలు లోక్‌సభతోపాటు మరికొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీకి విజయం లభించింది. ఇంతటి సానుకూల వాతావరణంలో కచ్చితంగా గెలవాల్సిన దర్శిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కూడా విజయం ఊరించి చివరిలో చేజారింది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈసారి లభించినంతటి ఘనవిజయం ఎప్పుడూ రాలేదని చెప్పుకోవచ్చు. 1983లో ఎన్టీఆర్ గాలిలో కూడా కందుకూరు, అప్పటి కంభం అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ ఓటమి చెందింది. ఆర్వాత 1985లో మరోసారి టీడీపీ గాలిలో కందుకూరు, మార్కాపురం, కొండపి స్థానాలను ఆపార్టీ కోల్పోయింది. ఆతర్వాత 1994లో తీవ్రమైన ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా పర్చూరు అసెంబ్లీ స్థానంలో టీడీపీ ఓటమి చవిచూసింది. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడినా ఉమ్మడి జిల్లాలో కేవలం ఐదు అసెంబ్లీ స్థానాలు మాత్రమే ఆపార్టీకి దక్కాయి. అయితే ఈపర్యాయం అనుకూల వాతావరణంలో టీడీపీకి పూర్తి విజయం లభిస్తుందని ఆశించారు. ఓట్ల లెక్కింపు రోజు వాతావరణం అర్థమైన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు దర్శి, ఎర్రగొండపాలెం కూడా టీడీపీ ఖాతాలో పడేవిధంగా కనిపించాయి. చివరలో విజయావకాశాలు దెబ్బతిన్నాయి.

నాలుగు మండలాల్లో అంచనాలు తలకిందులు

దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని నాలుగు మండలాల్లో మాత్రమే టీడీపీ అంచనాలు తలకిందులయ్యాయి. మంచి మెజారిటీ రావాల్సిన ఎర్రగొండపాలెం మండలంలో కేవలం 864 ఓట్ల ఆధిక్యత మాత్రమే టీడీపీకి లభించింది. తక్కువలో తక్కువగా వేసుకున్నా 3,000 మెజారిటీ వస్తుందని టీడీపీ నాయకులు బలంగా నమ్మారు. అలాగే పుల్లలచెరువు మండలంలో ఎన్నికలకు ముందు 5వేల ఆధిక్యత వస్తుందనుకుని అంచనా వేసిన టీడీపీ నాయకులు పోలింగ్ అనంతరం 2,000కు తగ్గదన్న నిర్ధారణకు వచ్చారు. కానీ ఆ మండలంలో వైసీపీకి 1,411 ఓట్ల మెజారిటీ లభించింది. ఎర్రగొండపాలెం మండలంలో ఆధిక్యత తగ్గడంలో సొంత పార్టీలోని నాయకులు, గ్రూపు విభేదాలే కారణమని తెలుస్తోంది. ఆకోణంలో పరిశీలన ప్రారంభమైంది. పుల్లలచెరువు మండలంలో వైసీపీ నుంచి పార్టీలో చేరిన నాయకుల ప్రభావంపై అతినమ్మకంతో టీడీపీ ముందుకు సాగిందన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేకించి కొన్ని టీడీపీ గ్రామాల్లో కూడా గ్రూపుల మధ్య ఆధిపత్య పోరు ఆధిక్యతను దెబ్బతీసింది. ఈ రెండు మండలాల బాధ్యతను స్థానిక నాయకులకే అప్పజెప్పి వైసీపీకి మంచి మెజారిటీ వచ్చే మండలాలపై టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు దృష్టి పెట్టారు. ఆయన దృష్టి పెట్టిన దోర్నాల మండలంలో వైసీపీకి కనీసం 3వేల మెజారిటీ వస్తుందని అనుకున్నప్పటికీ అది కేవలం 646 ఓట్లకే పరిమితమైంది. పెద్దారవీడు మండలంలో కూడా 5వేల ఆధిక్యత వస్తుందనుకున్న వైసీపీకి కేవలం 2,742 ఓట్ల మెజారిటీ మాత్రమే లభించింది. మొత్తంగా వైసీపీ అభ్యర్థి గెలుపొందింది 5,139 ఓట్ల ఆధిక్యతతోనే. టీడీపీ నాయకులు మందుగా అనుకున్నట్లు ఎర్రగొండపాలెం మండలంలో మెజారిటీ అనుకున్న ప్రకారం వచ్చినా ఎరిక్షన్‌బాబు గెలుపొందేవారే. వైసీపీ నాయకులు ముందు చూపుతో ఈరెండు మండలాల్లో ఎక్కువ డబ్బులు వెచ్చించడంతోపాటు ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారన్న ప్రచారం కూడా ఉంది.

దర్శిలో...

దర్శి నియోజకవర్గంలో ఓటమి తెలుగుదేశంలో ప్రత్యేక చర్చనీయాంశమైంది. టీడీపీ, జనసేన కలిసి పోటీచేసినా అక్కడ పరాజయం పొందడంలో కచ్చితంగా మనవైపు లోపమే జరిగి ఉంటుందని ఆపార్టీ నాయకులు అనుమానిస్తున్నారు. ఇక్కడ దర్శి, ముండ్లమూరు మండలాల్లో టీడీపీ నేతల నమ్మకం వమ్మయ్యింది. అయితే వైసీపీకి మంచి ఆధిక్యత వస్తుందని భావించిన దొనకొండ మండలంలో వారి ఆధిక్యతను భారీగా తగ్గించారు. అక్కడ 3వేల మెజారిటీ వస్తుందని వైసీపీ నేతలు బలంగా నమ్మగా కేవలం 719 ఓట్ల మెజారిటీ మాత్రమే లభించింది. తాళ్లూరు మండలంలో కనీసం 5వేల ఓట్ల ఆధిక్యత వస్తుందనేది వైసీపీ నాయకుల నమ్మకం. కానీ అది 3,517 ఓట్లకే పరిమితమైంది. ఆరెండు మండలాల్లో వైసీపీ ఆధిక్యతలను తగ్గించడంలో టీడీపీ సఫలీకృతమైంది. అయితే కురిచేడు మండలంలో టీడీపీకి 1,500 ఓట్ల ఆధిక్యత తగ్గకుండా లభిస్తుందని భావించగా, కేవలం 1,114 మాత్రమే లభించింది. దర్శి, ముండ్లమూరు మండలాల్లో టీడీపీ అంచనాలు తల్లకిందులయ్యాయి. దర్శి నగర పంచాయతీలో కేవలం 722 ఓట్ల ఆధిక్యత మాత్రమే లభించింది. గతంలో వైసీపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని కూడా అడ్డుకుని నగర పంచాయతీని టీడీపీ కైవసం చేసుకుంది. కనీసం 3వేల ఆధిక్యత వస్తుందని టీడీపీ నాయకులు అంచనా వేసుకోగా భారీగా తగ్గింది. దర్శి రూరల్ మండలంలో కేవలం 293 ఓట్ల మెజారిటీ లభించింది. ఒక్క రాజంపల్లిలోనే వెయ్యి ఓట్ల మెజారిటీ వస్తుందనుకుంటే 100కు మాత్రమే పరిమితమైంది. ఇక ముండ్లమూరు మండలంలో టీడీపీకి 2,500 ఓట్లకుపైగా ఆధిక్యత వస్తుందని అంచనా వేయగా 96 మాత్రమే వచ్చింది. ఈమూడు చోట్ల అనుకున్న ఆధిక్యత లభిస్తే టీడీపీకి మంచి విజయం లభించేది. అక్కడి ఆధిక్యతలు తగ్గడానికి స్థానికంగా పార్టీ నేతల పనితీరులో లోపమే కారణమని తేటతెల్లమవుతోంది. అంతకుమించి ఒకరిద్దరు నాయకులు.. పార్టీ అభ్యర్థి ఓడిపోతే వెళ్లిపోతారు. మనమే ఇక్కడ పెత్తనం చేసుకోవచ్చన్న ఆలోచనతో దెబ్బతీశారన్న అనుమానాలు బలంగా ఉన్నాయి. జనసేనలో కొత్తగా పదవులు చేపట్టిన ఒక నాయకుడు కూడా అదేతీరుతో వ్యవహరించారని అనుమానిస్తున్నారు. ఈ అంశాలన్నింటిపై టీడీపీ నాయకుల్లో లోతైన విశ్లేషణ ప్రారంభమైంది.

గ్రానైట్ కార్మికుడు ఆత్మహత్య

మేదరమెట్ల, జూన్ 9 : మండలంలోని తిమ్మనపాలెంలో నివాస ముంటున్న గ్రానైట్ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం తిమ్మనపాలెంలో నివాసం ఉంటున్న బిహార్ రాష్ట్రం బెగుసరాయ్ జిల్లా బనారా గ్రామానికి చెందిన గౌతమ్‌కుమార్ (24) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మేదరమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తీరంలో యువకుడి గల్లంతు

రామాపురం(చీరాలటౌన్), జూన్ 9 : సరదాగా సముద్ర తీరంలో ఈతకు వెళ్లి యువకుడు గల్లంతయ్యాడు. ఈ ఘటన ఆదివారం రామాపురం సముద్రతీరంలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ ఆంధ్రకేసరినగర్‌కు చెందిన కాటి జయపాల్(18) గ్రామానికి చెందిన మరో ఆరుగురు యువకులతో సముద్ర స్నానానికి దిగారు. కొద్దిసేపటికే అలల తాకిడికి గల్లంతయ్యాడు. దీంతో సహచరులు మెరైన్ పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రాత్రి వరకు గగాలింపు చర్యలు చేట్టారు. ఎటువంటి ఆచూకీ లేదు. విషయంపై కూలీ కుటుంబీకులైన తండ్రి సురేష్, తల్లి సోనీ విలపించారు.



కాటి జయపాల్(ఫైల్)

టీడీపీ ఎంపీలకు మంత్రి పదవులపై హర్షం

దర్శి జూన్ 9: ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ ఎంపీలు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు మంత్రి పదవులు లభించటం పట్ల దర్శి నియోజకవర్గ టీడీపీ నాయరాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హర్షం వ్యక్తం చేశారు. రామ్మోహన్‌నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. కేంద్రమంత్రి పదవులు చేపట్టిన ఇద్దరు ఎంపీలు కూడా రాష్ట్రాభివృద్ధికి తమ వంతు కృషి చేసి ఆదర్శంగా నిలుస్తారన్నారు.

గంగపాలెంలో వృద్ధుడి ఆత్మహత్య

బల్లికురవ, జూన్ 9 : మండలంలోని గంగపాలెం ఎస్సీ కాలనీలో పెయ్యల రామయ్య (64) చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం గ్రామానికి పక్కనే ఉన్న పొలాల్లో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలపై పలు అనుమానాలు ఉండగా, పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నారు. అతని భార్య సులోచన మాత్రం తన భర్త వైసీపీ అధికారం కోల్పోవడం తో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీని పై రైటర్ ఆంజనేయులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి పనుల పేరుతో మేత

దర్శిలో తవ్వేకొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు
వైసీపీ ముఖ్యనేతలకు నామినేషన్ పద్ధతిలో పనులు
ఒక్కొక్కరికి రూ.50లక్షలకుపైగా కేటాయింపు
అడ్డగోలుగా నిధులు దోచిపెట్టిన వైనం
పర్సంటేజీలు తీసుకొని బిల్లులు చేసిన అధికారులు

దర్శి జూన్ 9 : జిల్లా పరిషత్ నిధుల వినియోగంలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మట్టి పనుల పేరుతో వైసీపీ నేతలు చేసిన మాయాజాలం బహిర్గతమవుతోంది. నిబంధనలకు పాతరేసి అడ్డగోలుగా నిధులు దోచుకున్న వైనం విస్తుగొలుపుతోంది. ఎన్నికల్లో దర్శి నుంచి వైసీపీ తరఫున పోటీచేసిన జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కుమారుడు శివప్రసాద్‌రెడ్డికి లబ్ధిచేకూర్చేందుకు ముందస్తు వ్యూహంతో నామినేషన్ పద్ధతిలో వైసీపీ నేతలకు పనులు కట్టబెట్టారు. ఒక్కో నాయకుడికి రూ.50లక్షల వరకూ లబ్ధిచేకూర్చారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడంతో నిధుల దోపిడీ వ్యవహారం బయటపడింది.

దర్శి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయింపు

జడ్పీ సాధారణ నిధుల నుంచి జిల్లావ్యాప్తంగా 1,589 పనులకు రూ.74.94 కోట్లు గడచిన నాలుగేళ్లలో విడుదల చేశారు. అందులో మూడోవంతు నిధులను దర్శి నియోజకవర్గానికి ఇచ్చారు. మొత్తం 516 పనులకు రూ.26.92 కోట్లు కేటాయించారు. పనులను విభజించి రూ.5 లక్షలు, రూ.10 లక్షల చొప్పన నామినేషన్ పద్ధతిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు కట్టబెట్టారు. పనులు పొందిన నాయకులు మొక్కుబడిగా నాలుగు తట్టలు మట్టి పోసి పూర్తిస్థాయిలో బిల్లులు చేయించుకున్నారు. ముఖ్య నాయకులకు అధిక సంఖ్యలో పనులు కేటాయించడంతో జడ్పీ పనుల ద్వారా కొంత మంది రూ.50 లక్షల వరకూ లబ్ధి పొందినట్లు తెలిసింది. అలాంటి వారిలో పలువురు వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే యథేచ్ఛగా దోచుకోవచ్చన్న ఉద్దేశంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులకు సైతం తెగబడ్డారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారు.

పనులు చేసిన కొద్దిరోజులకే గుంతలు

రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో గత వైసీపీ పాలనలో యథేచ్ఛగా సాగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కేటాయించిన నిధుల్లో 90 శాతం మట్టి పనులను ఎంపిక చేసుకున్నారు. రోడ్ల అభివృద్ధికి, లెవలింగ్‌లకు అరకొరగా మట్టితోలి బిల్లులు చేసుకుని లక్షలాది రూపాయలు దిగమింగారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో పోసిన కొద్దిపాటి మట్టి లేచిపోయి యథాతథంగా గుంతలు కనిపిస్తున్నాయి. పలు పాఠశాలల ఆ వరణలో మొక్కుబడిగా మట్టితోలి మమ అనిపించడంతో అక్కడ కూడా గుంతలు పడి అధ్వానంగా మారాయి.

ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు

జడ్పీ నిధుల వినియోగంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. పనుల కేటాయింపులో నిబంధనలకు పాతరేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆదేశాల మేరకు అడ్డగోలుగా నిధులు కేటాయించారు. వైసీపీ నేతలు నామినేషన్ పద్ధతిలో పనులను దక్కించుకొని అరకొరగా చేసినప్పటికీ కిమ్మనకుండా బిల్లులు చేశారు. దీంతో వందలాది మంది వైసీపీ కార్యకర్తలు, నాయకుల చేతుల్లోకి లక్షలాది రూపాయల నిధులు చేరాయి. ఇంజనీరింగ్ అధికారులు పర్సంటేజీలు తీసుకుని అడ్డగోలుగా వ్యవహరించారని, నిధుల వినియోగంలో భారీ కుంభకోణం జరిగిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో విచారణ కమిటీని నియమించి అక్రమాలను నిగ్గు తేల్చే సూచనలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే విజిలెన్స్ అధికారులను నియమించినట్లు సమాచారం.



తూర్పువెంకటాపురం ఎంపీ ఉన్నత పాఠశాల ఆవరణలో జడ్పీనిధులతో పనులు మెక్కుబడిగా చేయడంతో పడిన గుంతలు

వర్మపై దాడి.. పవన్ సీరియస్..!



- వన్నెపూడి ఘటనపై విచారణకు ఆదేశం
- కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌కు బాధ్యతలు
- వారం రోజుల్లో పిఠాపురానికి జనసేనాని
- నివేదిక అందగానే బాధ్యులపై చర్యలు
- జనసైనికులు సంయమనం పాటించాలి: నాగబాబు

అమరావతి (ఆంధ్రజ్యోతి), పిఠాపురం, జూన్ 9: పిఠాపురంలో జనసేన గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన మాజీ ఎమ్మెల్యే వర్మపై కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో జరిగిన దాడిని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సంఘటన వెనుక ఎవరున్నారు..? అనే దానిపై వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీనిపై విచారణ జరిపే బాధ్యతలను పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ అప్పగించారు. ప్రస్తుతం ఆయన నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఆదివారం ఢిల్లీ వెళ్లారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఈ నెల 12న జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజీబిజీగా ఉంటారు. అనంతరం ఆయన పిఠాపురం వెళ్లి అక్కడ పరిస్థితిని చక్కదిద్దనున్నారు. ఈ లోగా సంఘటనకు కారణాలు, ఇతర అంశాలపై పార్టీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నివేదిక సిద్ధం చేయాని ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగానే పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఈ ఘటనలో పాలొన్నట్టు తెలిస్తే మాత్రం వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్న హెచ్చరికలు పంపించారు. తప్పు చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించది లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఇప్పటికే హెచ్చరించారు. అధినేత పవన్ కల్యాణ్ వచ్చిన తర్వాత ఘటనపై తుదినిర్ణయం తీసుకోనున్నారు.

ఘటనపై వివరాలు సేకరిస్తున్నాం: నాగబాబు

వన్నెపూడిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మపై జరిగిన దాడి, తదనంతర పరిణామాలు పార్టీ దృష్టికి వచ్చాయని, దీనిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు ఆదివారం తెలిపారు. పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఇందులో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుచేసిన వారిని ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తాటిపర్తి గ్రామంలో జరిగిన సంఘటన గురించి తమకు సమాచారం ఉందని, పిఠాపురం కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక నేతలతో చర్చించి దీనిపై ఒక నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. జనసైనికులందరూ సంయమనం పాటించాలని కోరారు. సాధ్యమైనంత వరకూ తాను కూడా నియోజకవర్గంలోనే అందుబాటులో ఉంటానని, సమస్యలు ఏమైనా ఉంటే కూర్చొని పరిష్కరించుకుందామని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మారు

- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

తిరుమల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటు వేశారని, దీనిపై చర్చ ఎందుకని అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని వ్యాఖ్యానించారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఓడిపోవడంపై స్పందిస్తూ 'ఇది ప్రజాతీర్పు అన్నారు. ఆ తీర్పుకు శిరసా వహించాల్సిందే. సీన్ ఈజ్ ఓవర్ అన్నారు. 40 శాతం ఓట్లు వచ్చాయని ఇప్పటికే జగన్మోహన్‌రెడ్డి తెలిపారని, అక్కడినుంచి నిలబడి వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతామని చెప్పారు. ఇదే తమ ప్రధాన అజెండా అని చెప్పారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి గిరిజనులంతా తరలిరావాలి: ధారునాయక్

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడి ప్రమాణస్వీకార కార్యక్రమానికి గిరిజనులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఘనవిజయం సాధించిన కూటమి తరపున ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించే దినంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. 16గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ సర్కార్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసి, రాష్ట్రంలో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన గిరిజనులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో గిరిజనులు ఎదుర్కొన్న ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

వీసీలు స్వచ్ఛందంగా తప్పుకోవాలి: ఏఎస్ రామకృష్ణ

అమరావతి,జూన్9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో నియమితులైన విశ్వవిద్యాలయాల ఉపకులపతులందరూ వెంటనే రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా తొలగించక ముందే స్వచ్ఛందంగా తప్పు కోవాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన చేస్తూ, ముఖ్యంగా ఆంధ్రావర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి, నాగార్జున వర్సిటీ వీసీ రాజశేఖర్ వైసీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొన్నారు. వర్సిటీల్లో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంపై దృష్టి పెట్టకుండా, వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారు. అత్యుత్సాహంతో వర్సిటీల్లో వైఎస్సార్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. వైసీపీ ఘోరంగా ఓడిపోయి, కూటమి ఘన విజయంతో అధికారం చేపడుతున్నా, ఇంకా ఏ ముఖం పెట్టుకుని, వీసీ పదవుల్లో కొనసాగుతారని మండిపడ్డారు.

బాబు పాలనలో ఏపీ అభివృద్ధి చెందాలి

- కాబోయే సీఎంకు నవీన్ పట్నాయక్ అభినందనలు

భువనేశ్వర్, జూన్ 9: టీడీపీ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కాలని బీజేడీ చీఫ్, ఒడిసా ఆపద్ధర్మ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించినందుకు చంద్రబాబును అభినందించారు. చంద్రబాబుతో మాట్లాడి అభినందనలు తెలియజేశానని ఆదివారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన రాజకీయ జీవితంలో చంద్రబాబుతో సుదీర్ఘ అనుబంధం ఉందని నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించగా, వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే.

హైవేపై ఒరిగిన విద్యుత్ స్తంభాలు

- బెంబేలెత్తిన వాహనదారులు.. కాంట్రాక్టర్ కక్కుర్తే కారణం
- కత్తిపూడి- ఒంగోలు హైవేపై తప్పిన పెను ప్రమాదం



గుడివాడ, జూన్ 9: కాంట్రాక్టర్ కక్కుర్తి ఫలితంగా ఏకంగా జాతీయ రహదారి పైనే విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారిపై ఒక్కసారిగా స్తంభాలు వంగిపోవడంతో వాహనదారులు బెంబెలెత్తిపోయారు. గుడివాడ మండలం రామనపూడి గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం సుమారు 11.30 గంటలకు ఒక్కొక్కటిగా 7 స్తంభాలు నెలకొరిగాయి. అయితే ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒరిగిన స్తంభాలు దాదాపుగా రహదారికి సగానికి పైగా ఆక్రమించడంతో ప్రమాదకరంగా మారాయి. కాగా, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. విద్యుత్ అధికారులు తీరిగ్గా సాయంత్రం 5 గంటలకు ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి వైర్లను కత్తించారు. స్తంభాలను యథావిధిగా వదిలేశారు. కనీసం అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయలేదు. దాదాపు ఐదున్నర గంటలపాటు ప్రజలు ఆ ప్రాంతంలో బిక్కుబిక్కు మంటూ గడిపారు. ఇక, ఈ స్తంభాలను వైసీపీ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్ నాసి రకంగా వేశారు. స్తంభాలు నిలబెట్టే క్రమంలో సరైన ఫౌండేషన్ వేయలేదు. కక్కుర్తిగా పనులు చేపట్టడంతో అవి ఒరిగిపోయాయి. కాంట్రాక్టర్ వైసీపీ ముఖ్య అనుచరుడు కావడంతో అధికారులు నోరుమెదపలేకపోయారన్న ప్రచారం సాగుతోంది.



గేట్లకు రోప్ లేకుండా ఉన్న గాజులదిన్నె ప్రాజెక్టు



అసంపూర్తిగా జీడీపీ ఆనకట్ట బలోపేతం పనులు

'గాజులదిన్నె'కు గండం!

- గేట్లు పెట్టారు.. రోప్ కనెక్షన్లు మరిచారు
- వరద పోటెత్తితే గేట్లు తెరిచే అవకాశమే లేదు
- 30 కోట్ల బిల్లులు రాక చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు
- జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పొంచి ఉన్న ముప్పు
- మరో 'అన్నమయ్య డ్యాం' కాకముందే స్పందించాలి
- సాగునీటి నిపుణులు, రైతుల వినతులు

(కర్నూలు-ఆంధ్రజ్యోతి)

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల మనుగడ ప్రమాదంలో పడింది. జగన్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం కారణంగా ఇప్పటికే కడప జిల్లాలో అన్నమయ్య డ్యాం వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అక్కడ ప్రాజెక్టు ఉందనే ఆనవాళ్లు కూడా లేకుండా పోయాయి. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో గాజులదిన్నె జలాశయానికీ అలాంటి ముప్పే పొంచి ఉంది. ప్రాజెక్టు ఆధునీకరణ, మరమ్మతుల్లో భాగంగా కొత్త గేట్లు బిగించారు. అయితే వాటి నిర్వహణకు వీలుగా రోప్స్, లైనాప్ ప్లేట్లు వంటివి ఏర్పాటు చేయలేదు. డ్యాం ఎగువన వర్షాలు పడుతున్నాయి. వరద పోటెత్తితే గేట్లు ఎత్తే అవకాశం లేకపోవడంతో ప్రాజెక్టుకు ప్రమాదం తప్పదని సాగునీటి నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు జగన్ ప్రభుత్వంలో రూ.30 కోట్లు బిల్లులు చెల్లించకపోవడంతో ఆరు నెలలు క్రితమే కాంట్రాక్టరు చేతులెత్తేశారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే గాజులదిన్నె కూడా అన్నమయ్య ప్రాజెక్టు తరహాలో ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాయలసీమ జిల్లాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల్లో కర్నూలు జిల్లా గాజులదిన్నె (దామోదరం సంజీవయ్య సాగర్) ప్రాజెక్టు ఒకటి. కర్నూలు జిల్లా గోనేగండ్ల, కోడుమూరు, కృష్ణగిరి, దేవనకొండ, డోన్ మండలాల్లోని పలు గ్రామాల్లో రబీ పంటలకు 24,372 ఎకరాలకు సాగునీరు, కర్నూలు నగరం, కృష్ణగిరి, డోన్ పట్టణాలతో పాటుగా 125 గ్రామాలకు తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారానే అందుతోంది. బండగట్టు రక్షిత మంచినీటి పథకం ద్వారా పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించాల్సి ఉంది. గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా కాలువ నుంచి 3 టీఎంసీల నీటిని కేటాయించారు. దీంతో జలాశయం సామర్థ్యం 7.5 టీఎంసీలకు పెంచాలనే లక్ష్యంగా రూ.108 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. అయితే ఆ తర్వాత జగన్ ముఖ్యమంత్రిగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సవరించి 5.5 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రూ.37 కోట్లతో ఆనకట్ట బలోపేతం, ఎత్తు పెంచడం వంటి పనులు చేపట్టారు. మరో రూ.12కోట్లతో కొత్త గేట్ల ఏర్పాటు పనులు చేపట్టారు. ఈ పనులను బీఎస్‌వీ కన్‌స్ట్రక్షన్, శ్రీశ్రీ విజ్ఞేశ్వర కన్‌స్ట్రక్షన్ సంస్థలు దక్కించుకోగా.. విజయవాడకు చెందిన కాంట్రాక్టరు కోటిరెడ్డి సబ్ కాంట్రాక్టు తీసుకుని 2022 ఏప్రిల్ 26న పనులు చేపట్టారు.

భారీ వరదొస్తే తిప్పలే

గాజులదిన్నె ప్రాజెక్టు ఆరు గేట్ల డిశ్చార్జ్ కెపాసిటీ (వరద విడుదల సామర్థ్యం) 80 వేల క్యూసెక్కులు. ఈ గేట్లకు దశాబ్దాలుగా మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టాయి. నిర్వహణ కష్టంగా మారింది. కొత్త గేట్ల ఏర్పాటులో భాగంగా 2023 సెప్టెంబరులోనే ఫ్యాబ్రికేషన్ (తయారీ), ఎరక్షన్ (పాతవాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చడం) వంటి పనులు పూర్తి చేశారు. వాటిని కిందకు, పైకి ఎత్తేందుకు(లిఫ్ట్) వీలుగా రోప్ కనెక్షన్లు, లైనాప్‌ప్లేట్స్ వంటి కీలకమైన పనులు చేయాల్సి ఉంది. చిన్న పనులే అయినా గేట్ల నిర్వహణలో ఇవే కీలకం. ఆనకట్ట బలోపేతం, గేట్ల ఏర్పాటు పనులకు దాదాపు రూ.30 కోట్ల మేర బిల్లుల చెల్లింపునకు జగన్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో పనులు చేయలేనంటూ కాంట్రాక్టరు చేతులెత్తేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైంది. రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. కర్నూలు జిల్లాలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 77.7 మి.మీ. కాగా ఆదివారం (9వ తేదీ) నాటికే 97.9 మి.మీ. కురిసింది. 3శాతం అధిక వర్షపాతం నమోదైంది. జలాశయం ఎగువన పత్తికొండ మండలంలో 89.9 మి.మీ.కు గానూ 154.6 మి.మీ. (72% అధికం), ఆలూరు ప్రాంతంలో 77.5 మి.మీ.కు గానూ 108.2 మి.మీ.(40% అధికం), మద్దికెర మండలంలో 70.2 మి.మీ.కు గానూ 77.4 మిల్లీమీటర్లు (10% అధికం) వర్షం పడింది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే ఆకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అదే జరిగితే డ్యాంకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఎఫ్ఆర్ఎల్ లెవల్ దాటి వరద పోటెత్తితే గేట్లు ఎత్తాల్సి వస్తుంది. కొత్తగేట్లకు రోప్స్, లైనాప్ ప్లేట్ల పనులు చేయకపోవడంతో ఆనకట్టకు గండి కొట్టకపోతే కొట్టుకుపోయే ప్రమాదం లేకపోలేదు. కడప జిల్లాలో 2022 నవంబరులో అధిక వరద అన్నమయ్య ప్రాజెక్టుకు పోటెత్తడంతో ఒక గేటు రోప్ తెగిపోయి అడ్డంగా ఇరుక్కుపోవడంతో పైకి ఎత్తలేని పరిస్థితి. సామర్థ్యానికి మించి వరద రావడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ఈ ఘటనలో 40 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు పలు గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. అలాంటి పరిస్థితులు రాకముందే గాజులదిన్నె ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు పూర్తిచేసి నిర్వహణకు అనుకూలంగా రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



ప్రాజెక్టుకు కొత్తగా ఏర్పాటు చేసిన గేట్లు

తక్షణమే మరమ్మతులు చేపడతాం

గాజులదిన్నె ప్రాజెక్టుకు కొత్త గేట్లు ఏర్పాటు చేశాం. రోప్స్, లైనాప్ ప్లేట్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. భారీ వరదలు వస్తే ఆనకట్టకు ప్రమాదం ఉన్న మాట నిజమే. కాంట్రాక్టరుపై ఒత్తిడి తెచ్చి తక్షణమే మిగిలిన పనులు చేయిస్తాం. ప్రాజెక్టుకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

- కబీర్‌బాషా, సీఈ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కర్నూలు



వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తి 99 కోట్లు

- అసెంబ్లీలో 79% మంది నేరచరితులే
- 138 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

న్యూఢిల్లీ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): తాజాగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 138 (79%) మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వీరిలో 98 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మొత్తం ఎమ్మెల్యేల్లో 162 మంది సంపన్నులు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 174 మంది అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ శనివారం ఓ నివేదిక విడుదల చేసింది. టీడీపీ తరఫున పుట్టపర్తి ఎమ్మెల్యేగా గెలిచిన పల్లె సింధూర రెడ్డి అఫిడవిట్‌ను విశ్లేషించలేదు. 2019లో ఎమ్మెల్యేలుగా గెలిచినవారిలో 96 (55%) మందిపై క్రిమినల్ కేసులుండగా ఈసారి వారి సంఖ్య మరింత పెరిగింది. ముగ్గురిపై హత్య, 32మందిపై హత్యయత్నం కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. 22మందిపై మహిళలపై దాడులకు పాల్పడిన కేసులు ఉండగా, ఒక ఎమ్మెల్యేపై అత్యాచారం కేసు నమోదైంది. పార్టీలవారీగా చూస్తే టీడీపీ తరఫున గెలిచిన 134మంది ఎమ్మెల్యేలలో 115 మంది, బీజేపీ టికెట్‌పై గెలిచిన 8 మంది, జనసేన తరఫున విజయం దక్కించుకున్న 10 మంది, వైసీపీ తరఫున గెలిచిన ఆరుగురిపై క్రిమినల్ కేసులున్నాయి. సీరియస్ క్రిమినల్ కేసులు నమోదైన వారిలో టీడీపీలో 82మంది, బీజేపీలో ఐదుగురు, జనసేనలో ఏడుగురు, వైసీపీలో నలుగురు ఉన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేల ఆస్తులే ఎక్కువ

గత అసెంబ్లీ ఎన్నికలలో 163 మంది కోటీశ్వరులు గెలవగా ఈసారి 162మంది గెలిచారు. టీడీపీలో 127, జనసేనలో 18, వైసీపీలో 9, బీజేపీలో 8 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులేనని ఏడీఆర్ తెలిపింది. ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ ఈసారి రూ.65.07 కోట్లు ఉండగా, గత అసెంబ్లీలో రూ.27.87 కోట్లుగా ఉంది. టీడీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.67.97 కోట్లు ఉండగా, వైసీపీ ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.99.19 కోట్లుగా ఉంది. బీజేపీ శాసనసభ్యుల సగటు ఆస్తుల విలువ రూ.34.29 కోట్లు, జనసేన ఎమ్మెల్యేల సగటు ఆస్తులు రూ.40.43 కోట్లుగా ఉంది.

- టీడీపీ అధినేత చంద్రబాబు రూ.931 కోట్ల ఆస్తితో అగ్రస్థానంలో ఉన్నారు. రెండోస్థానంలో నారాయణ రూ.824 కోట్లు, వైఎస్ జగన్ రూ.757 కోట్లతో మూడో స్థానంలో ఉన్నారు.
- మడకశిర టీడీపీ ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజుకు అందరికంటే అతి తక్కువగా రూ.12 లక్షల ఆస్తి ఉంది.
- రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీష రూ.19 లక్షలు, కర్నూల్ ఎమ్మెల్యే జయసూర్యకు రూ.21 లక్షల ఆస్తులున్నాయి.
- పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ కుటుంబ ఆదాయం దాదాపు రూ.73 కోట్లు ఉంది.
- విద్యార్హతల వారీగా చూస్తే.. 49 మంది ఎమ్మెల్యేలు 5 నుంచి 12వ తరగతి వరకు చదువుకున్నారు.
- 122 మంది డిగ్రీ ఆపై ఉన్నత విద్యావంతులు. ముగ్గురు డిప్లొమా చేశారు.
- వయసుల వారీగా చూస్తే.. 12 మంది 25-40 ఏళ్ల మధ్య, 118 మంది 41-60 ఏళ్ల మధ్య 43 మంది 61-80 ఏళ్ల మధ్య ఉన్నారు. ఒక ఎమ్మెల్యే వయసు 82 ఏళ్లు.

సీఐడీ ఆధీనంలో 'బేవరేజెస్'

- కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు
- ఫైళ్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు

అమరావతి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో జరిగిన అవకతవలను నిగ్గుతేల్చేందుకు సీఐడీ దూకుడు పెంచింది. రెండు రోజులుగా విజయవాడ ప్రసాదంపాడులోని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కార్యాలయంలో సోదాలు చేస్తోంది. బేవరేజెస్ ఎండీ కార్యాలయం మొత్తాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోపిడీయే లక్ష్యంగా ప్రభుత్వ షాపుల ద్వారా అమ్మకాలు సాగించి, కమీషన్లు కొల్లగొట్టిన వైనంపై విచారణ చేస్తోంది. ఇష్టానుసారం ధరలు పెంచేసి, కమీషన్ల రూపంలో వేల కోట్లు దండుకున్న వ్యవహారంలో ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. ఐదు అంతస్తులున్న భవనంలో మొదటి రెండు ఫ్లోర్లు ఎక్సైజ్ కార్యాలయంగా వాడుకుంటున్నారు. పై మూడంతస్తులు కార్పొరేషన్‌కు సంబంధించినవి. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజు మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి కార్యాలయానికి వచ్చి ఫైళ్లు తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందడంతో ఈ నెల 7న హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో సీఐడీ సోదాలు చేపట్టింది. అక్కడినుంచి వచ్చిన తర్వాత బేవరేజెస్ ఎండీ కార్యాలయాన్ని సీజ్ చేసింది. బయట పోలీసుల్ని కాపలా పెట్టి సీఐడీ అధికారులు లోపల సోదాలు చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సోదాలు కొనసాగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జగన్ హయాంలో ఒక బాక్సు(కేసు) లిక్కర్‌పై రూ.250, బీరు కేసుపై రూ.150 చొప్పున వసూళ్లు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై విచారణ చేస్తున్నారు. ఏడాదికి నాలుగు కోట్ల కేసులకు తగ్గకుండా ఐదేళ్లలో 20 కోట్ల కేసుల మద్యం విక్రయించి వేల కోట్లు దండుకున్న అక్రమార్కులను గుర్తించే పనిలో ఉన్నారు. కమీషన్ల రూపంలో దోచుకున్న వేల కోట్లలో జగన్‌కు వాటా వెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో ఆ డబ్బు దాచి, అందులో కొంత ఎన్నికల్లో ఖర్చు చేశారని, మిగిలిన డబ్బంతా బెంగళూరుకు తరలించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్రమాలు ఇలా..

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 2019 అక్టోబరులో ప్రభుత్వ మద్యం షాపుల్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 మద్యం షాపులను పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు. మద్యం షాపుల్లో ఏ బ్రాండ్లు అమ్మాలనేది ప్రభుత్వమే నిర్ణయించేది. లిక్కర్ కేసుపై రూ.250, బీరు కేసుపై రూ.150 కమీషన్‌గా ఇవ్వాలని మద్యం కంపెనీలకు వైసీపీ పెద్దలతో ప్రతిపాదన పెట్టించింది. ఇందుకు కంపెనీలు అంగీకరించలేదు. దీంతో... 'మీకు నష్టం జరగకుండా మద్యం ధర పెంచుతాం. ఆ పెంచిన ధరను తిరిగి కమీషన్ రూపంలో ఇవ్వండి' అనే విధానం తెచ్చారు. అందుకు కొన్ని కంపెనీలు అంగీకరించాయి. ప్రముఖ బ్రాండ్ల ఎంఎన్‌సీ కంపెనీలు మాత్రం ఒప్పుకోలేదు. దీంతో ఆయా కంపెనీల బ్రాండ్లను షాపుల్లో విక్రయించడం ఆపేశారు. 2020 జనవరి నుంచి వైసీపీ ప్రభుత్వ మద్యం షాపుల్లో జగనన్న బ్రాండ్లను విక్రయించింది. అలా అమ్మిన ప్రతి లిక్కర్ కేసు నుంచి వైసీపీ పెద్దలకు ముడుపులు అందాయి. గత ఐదేళ్లలో అమ్ముడైన లిక్కర్‌పై రూ.3600 కోట్లు, బీరుపై రూ.900 కోట్లు ప్రభుత్వం నుంచి కంపెనీలకు వెళ్లి, వైసీపీ నేతలకు చేరాయి. మొదట ఈ నగదు వసూలు వ్యవహారాన్ని హైదరాబాద్ కేంద్రంగా నడిపారు. కంపెనీలకు బిల్లులు చెల్లించిన వెంటనే వెళ్లి హైదరాబాద్‌లో కమీషన్లు ఇచ్చేవారు. ఈ క్రమంలోనే జగన్‌కు సన్నిహితంగా ఉండే ఓ ఫార్మా కంపెనీకి రూ.300కోట్లు ఇచ్చారు. ఆ కంపెనీపై ఐటీ దాడులు జరిగి మొత్తం సీజ్ చేయడంతో దుకాణాన్ని బెంగళూరుకు మార్చారని కంపెనీల ప్రతినిధులు అంటున్నారు. హైదరాబాద్‌లో ఐటీ కంపెనీ నడిపే వైసీపీ పెద్దల సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి ఈ వసూళ్లకు కేంద్రంగా వ్యవహరించారు. ఆ తర్వాత అనేక మంది వచ్చారు. సీఐడీ వీరందరికీ నోటీసులు పంపి విచారించే అవకాశం ఉంది. మద్యం బాటిళ్ల కేసులపై కమీషన్లు, ఇటు కార్పొరేషన్‌లో వసూళ్లు కలిపి మొత్తంగా 5 వేల కోట్లకు పైగానే దోపిడీ చేసినట్లు తెలుస్తోంది.

రెండు రాష్ట్రాల్లో ఎంత తేడా...


మేన్షన్ హౌస్ బ్రాందీ 180మి.లీ. క్వార్టర్ బాటిల్ కేసు (48 సీసాలు) ఏపీ బేవరేజెస్ కంపెనీల నుంచి రూ.1697కు కొనుగోలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం దాన్ని రూ.1094కు తీసుకుంది. అంటే ఓ కేసు ధరలో వ్యత్యాసం రూ.603. ఈ మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కు అనధికారికంగా చేరినట్టు ఆరోపణలు ఉన్నాయి. జగన్ ప్రభుత్వం మద్యం షాపుల్లో ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.220కి విక్రయించగా, తెలంగాణలో రూ.170కే అమ్మారు. ఇలా పేదలకు అధిక ధరలకు మద్యం అంటగట్టి వేల కోట్లు వెనకేసుకున్నారు.

వాసుదేవరెడ్డి నుంచి సజ్జల దాకా..

జగన్ పాలనలో మద్యం దోపిడీ తతంగం నడిపించేందుకు ఎక్సైజ్, బేవరేజెస్ కార్పొరేషన్‌లో పలువురు కీలకంగా పనిచేశారు. కమీషన్లు ఇచ్చే కంపెనీలకు మాత్రమే ఎండీ వాసుదేవరెడ్డి ఆదేశాల మేరకు ఆర్డర్లు వెళ్లేవి. తమకెందుకు ఇవ్వరని ఇతర ఉత్పత్తిదారులు ప్రశ్నిస్తే.. ఏదో మమ అనిపించేవారు. ఆ బ్రాండ్లను షాపుల్లో పెట్టి అమ్మకుండా, వాటిని ఎవరూ కొనట్లేదని వెనక్కి పంపేవారు. ఏ రోజు ఏ బ్రాండ్లు ఎక్కువ అమ్మాలన్నది సజ్జల రామకృష్ణారెడ్డి నిర్ణయించేవారు. ప్రతిరోజూ ఉదయం సజ్జల నుంచి బ్రాండ్ల చార్టు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సత్యప్రసాద్‌కు వెళ్లేది. ఆయన దాన్ని మద్యం డిపో మేనేజర్లు, షాపుల్లో సేల్స్‌మెన్‌కు పంపేవారు. దాని ప్రకారం మద్యం విక్రయించేవారు. మద్యం కంపెనీలకు బకాయిల విడుదల వ్యవహారాలను కార్పొరేషన్‌లో పదవీ విరమణ చేసిన వేణుగోపాల్ చూసేవారు. ప్రతి బిల్లులో 20శాతం కమీషన్ తీసుకుని బకాయిలు విడుదల చేసేవారు. మరో రిటైర్డ్ అధికారి శ్రీనివాసరెడ్డి 3నెలలుగా స్టాకు అమ్ముడుపోలేదనే కారణాన్ని చూపి ఎడాపెడా కంపెనీల నుంచి గ్రౌండింగ్ చార్జీలు వసూలు చేశారు.

బెట్టింగులే బలిగొన్నాయా?!

- అనుమానాస్పద స్థితిలో వైసీపీ నాయకుడి మృతి
- ఎన్నికల ఫలితాల రోజు నుంచి అజ్ఞాతంలోనే..



వేణుగోపాల్‌రెడ్డి

నూజివీడు టౌన్, జూన్ 9: ఏలూరు జిల్లా నూజివీడు మండలం తూర్పుదిగవల్లి వైసీపీ నాయకుడు జగ్గవరపు వేణుగోపాలరెడ్డి ఆదివారం అనుమానాస్పద స్థితిలో తన మామిడి తోటలోని షెడ్డు వద్ద మృతి చెందారు. తూర్పు దిగవల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భర్త అయిన వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీల గెలుపు, ఓటములపై పలు బెట్టింగ్‌లకు మధ్యవర్తిగా వ్యవహరించినట్టు సమాచారం. దాంతో పాటు తాను సైతం భారీగా బెట్టింగులు కాసి డబ్బు కోల్పోయినట్టు చెప్పుకొంటున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయల వరకు ఎన్నికల బెట్టింగుల్లో మధ్యవర్తిగా లేదా ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాల రోజు నుంచి వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు కనిపించలేదు. ఈ క్రమంలో రెండురోజుల క్రితం పలువురు పందెం రాయుళ్లు వేణుగోపాల్‌రెడ్డి ఇంటిపై దాడి చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున అతడు తన మామిడి తోటలోని షెడ్డు వద్ద అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉండగా స్థానికులు గమనించి నూజివీడు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండడంతో గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు నూజివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు నూజివీడు రూరల్ ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.



జిమ్‌కు తిరిగి ఎన్టీఆర్ పేరు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్, సాయి తదితరులు

మళ్లీ 'ఎన్టీఆర్ జిమ్'గా..

- గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో వైసీపీ శిలాఫలకాల ధ్వంసం
- వందలాదిగా పాల్గొన్న వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు
- 'ఎన్టీఆర్'ని టచ్ చేస్తే తీవ్ర పరిణామాలు: బ్రాహ్మణ చైతన్య వేదిక

గుంటూరు, జూన్ 9: గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ జిమ్ పేర్లను మార్చేందుకు గత వైసీపీ పాలకులు చేసిన కుట్రలను బ్రాహ్మణ చైతన్య వేదిక భగ్నం చేసింది. ఆ మేరకు స్టేడియంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం ధ్వంసం చేశారు. స్టేడియంలోని జిమ్ నూతన భవనంపై 'ఎన్టీఆర్ జిమ్' అంటూ భారీ అక్షరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ ఎవరైనా అన్న ఎన్టీఆర్ పేరును టచ్ చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియంను వైఎస్సార్ స్టేడియంగా పేరు మార్చేందుకు వైసీపీ ప్రజాప్రతినిధులతో అధికారులు కుట్రపన్నారన్నారు. అందుకోసమే స్టేడియంలో నూతన భవన నిర్మాణం చేపట్టి వైఎస్సార్ జిమ్‌గా పేరు పెట్టేందుకు శిలాఫలకం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దీనిపై తాము హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశామని, అయినా.. మున్సిపల్ అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై నిర్మాణ పనులు ఆపకుండా అక్రమంగా కొనసాగించారని విమర్శించారు. హైకోర్టులో పిల్ పెండింగ్‌లో ఉన్నా, ఎన్నికల కోడ్ ఉన్నా అప్పటి మంత్రి విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి తదితరులు వైఎస్సార్ పేరుతో శిలాఫలకాలు ప్రారంభించేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారన్నారు. దీనిపైనా తాను హైకోర్టులో మరో పిల్ వేయగా వైసీపీ ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. భవన నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.49 లక్షలు కేటాయించినట్లుగా చూపి ప్రజాధనాన్ని నొక్కేశారని, నూతన ప్రభుత్వం తక్షణమే ఆడిట్ జరిపించి ఆ డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, వాకింగ్ ట్రాక్ సభ్యులు, ఎన్టీఆర్ అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.

బలమైన ప్రతిపక్షంతోనే ఆరోగ్యకర ప్రజాస్వామ్యం!

- వచ్చే ఐదేళ్లు కేంద్రంలో మంచి పాలన: రజినీకాంత్
- చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణస్వీకారానికి వెళతానని వెల్లడి



చెన్నై, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలు ఎన్నుకొన్నారని, ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతమని తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఢిల్లీకి బయలుదేరిన ఆయన చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఐదేళ్లు కేంద్రంలో ఎలాంటి పాలన ఉంటుందని భావిస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా, మంచి పాలన ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన ఘనతను మోదీ సాధించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తే తప్పకుండా హాజరవుతానని రజినీకాంత్ తెలిపారు.

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమైపోతారు. జ్యోతి శ్రీవాస్తవ పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజ్ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్ ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహ'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.



తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మకల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు స్మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Private Limited., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey Nos : 206/2 206/3, Chirala Road, Throvagunta (Village), Ongole Rural (Mandal)-523262. Editor: K.Srinivas, Ph.Nos.246660, 246661,
RNI No. APTEL/2004/12966. Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N. Prasad


Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ


నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితికి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKADURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI


ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు !
NVR CINEMA
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మీ" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మీ" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి !
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
IN THEATRES JUNE 14TH
IN TELUGU & TAMIL
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY : NVR CINEMA - 79895 67742, 99669 63111


SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికి శుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH

ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం



పత్తి విత్తనాలు విత్తుతున్న కూలీలు

- తొలకరి వానతో ఏరువాక ప్రారంభం
- 500 ఎకరాల్లో పత్తి సాగు
- మిరప సాగుకు నారుమడుల ఏర్పాట్లు

పెద్ద దోర్నాల, జన్ 9: ఈ ఏడాది తొలకరి వాన సేద్యానికి అనుకూలంగానే పలకరించింది. మోస్తరు వర్షం కురవడంతో పొలాలు పదునెక్కాయి. నిన్న మొన్నటి వరకు ఠారెత్తించిన ఎండలు తగ్గి వాతావరణమూ చల్లబడింది. దీంతో రైతులు భూములను దుక్కిచేసి, ఎరువులు చల్లి తమకున్న వ్యవసాయ భూముల్లో సగ భాగంలో పత్తి విత్తేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే మండలంలోని గంటవానిపల్లె, యడవల్లి, కడపరాజుపల్లె, పెద్ద బొమ్మలాపురం, ఎగువచెర్లోపల్లి, కొత్తూరు, తిమ్మాపురం, ఐనముక్కల తదితర గ్రామాల్లో సుమారు 500ఎకరాల్లో పత్తి విత్తారు. ఇంకా ఈ నెలాఖరుకు మరో ఏడెనిమిది వందల ఎకరాల్లో పత్తి విత్తే అవకాశముందని రైతులు చెబుతున్నారు. కాగా పత్తిధరలు అంతగా ఆశాజనకంగా లేవని ఇప్పుడు క్వింటాలు ధర రూ.6,000 లకు పైగా నడుస్తోందని, ప్రస్తుతమున్న పెట్టుబడులకు ఈ ధరలు గిట్టుబాటు కావని కనీసం రూ.10,000లు ఉంటేనే గిట్టుబాటు అవుతుందన్నారు. నూతన ప్రభుత్వాలు చొరవ చూపుతాయన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మిరప సాగుకు నారు మళ్లు ఏర్పాట్లు

ఖరీఫ్ సీజన్ అనగానే పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో ప్రధానంగా రైతులకు మిరపసాగు గుర్తొస్తోంది. తమకున్న వ్యవసాయ భూముల్లో అధికశాతం మిరపసాగు చేపడతారు. ఈ క్రమంలో ఈ ఏడాది మరింత ఉత్సాహం తో సాగుకు సిద్ధం చేస్తున్నారు. జూన్ మాసంలోనే తొలకరి వానలు కురవడం వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం సాగుకు సానుకూలంగా ఉందని మిరప రైతులు మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రధానంగా మిరపసాగు అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. విత్తనాల దగ్గర నుంచి కోతల వరకు అన్నీ భారాలే. మొక్క మొలి చిన నాటి నుండి ప్రధాన పొలంలో నాటి, అవి బతికే వరకు రైతుకు ఎక్కడలేని కష్టాలన్నీ చూస్తాడు. ఒక్కసారి నాటిన మొక్క వెంటనే వేరు పోసుకోవాలని వేయిదేవుళ్లకు మొక్కుకుంటాడు. అందులో భాగంగానే పలు పలు విధాలుగా ఆలోచిస్తున్న క్రమంలో కొందరు విత్తనాలను కొనుగోలు చేసి తమ సొంత భూముల్లోనే మడులు చేసి నార్లు పోసుకుంటారు. దీంతో వ్యవసాయాధికారుల సూచనల మేరకు పోస్తే ఈ పద్ధతి వల్ల రైతుకు కొంత పెట్టుబడి తగ్గుతుంది, పైగా నారు అందుబాటులో ఉంటుంది. మరి కొంతమంది రైతులు షెడ్డులలో పెంపకం చేపట్టే యజమానులతో మాట్లాడి మొక్కకు రూ.50పై.లనుండి రూ.1.00వరకు ఒప్పందం కుదుర్చుకుంటారు. 45రోజుల వరకు మిరపనారు పెంచిపోషించే బాధ్యతను వారు తీసుకుంటారు. తద్వారా పెట్టుబడి ఖర్చుపెరగడంతో పాటు నాటు వేసే సమయానికి వాతావరణం కుదరక పోయినా నారు షెడ్డు నుండి తరలించాల్సి ఉంటుంది. మరి కొంత మంది రైతులు ఇవేమి లేకుండా అదునువచ్చిన రోజున మొక్క ఎంత ధర ఉంటే అంతిచ్చి పట్టుకెళ్లి ప్రధాన పొలంలో నాటుకొనేందుకు సిద్ధం అవుతున్నారు. మిరప సాగుకు ప్రాథమికంగా ఎకరాకు 12వేల నుండి 15వేల మొక్కలు అవసరమవుతాయి. మొక్క రూ.1.00 చొప్పున లెక్కించినా రూ.15,000లు, దుక్కి 2,000లు, గొర్రు, గుంటక రూ.1600లు, అచ్చుకోసం రూ800లు, నాటిన కూలీలు ఐదుగురికి రూ1,000లు, లారీ ఎరువు 22,000లు, ఖర్చవుతాయి. ఎకరా ప్రధాన పొలంలో మిరప మొక్కలు నాటినందుకే ప్రాథమిక ఖర్చు రూ.42,000లు దాటుతోంది. ఆ తర్వాత కనీసంలో భూములను బట్టీ కనీసం ఆరుసార్లు అంతరసేద్యం చేయాలి. మూడు సార్లు కలుపుతీయాలి. 4 సార్లు బలం మందులు వేయాలి. ఇవన్నీ ఒక ఎత్తైతే పురుగు మందులు పిచికారి చెప్పనలవి కాదు. ఒకరిని చూసి మరొకరు రోజు విడిచిరోజు మందులు పిచికారి చేసిన ఘటనలున్నాయి. దీంతో రూ.లక్ష నుండి లక్షన్నర వరకు ఖర్చు చేస్తారు. గిట్టుబాటు ధర ఉండి, వాతావరణం అనుకూలిస్తే పెట్టుబడులు, ఆదాయాలు వస్తాయి. రూ.18,000లు అయినా ఉంటే మిరపకు గిట్టుబాటవుతుందని రైతులు చెబుతున్నారు.



నారుమడుల్లో మిరప విత్తనాలు నాటుతున్న కూలీలు

ఖరీఫ్‌కు రైతులు సన్నద్ధం

తర్లుపాడు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాలు పదును కావడంతో రైతన్నలు ఖరీఫ్ సాగుకు సన్నద్ధ మవుతున్నారు. వర్షాలకు పొలాల్లోని కుంటలు, వాగులు, వంకలు పొర్లి పారడంతో పొలాలు బాగా పదునయ్యాయి. ఇప్పటి వరకు అడుగంటిన భూగర్భ జలాలు పెరిగి బోర్లకు కూడా నీరు వచ్చే అవకాశం ఉందని రైతన్నలు పేర్కొన్నారు. ఎక్కువగా మండలంలో కంది, సజ్జ, మిరప పంటలను సాగుచేస్తున్నారు. వ్యవసాధికారులు పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై అందజేస్తున్నారు. పొగాకు సాగు చేసే రైతులు కూడా పచ్చిరొట్ట విత్తనాలను పొలాల్లో వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. రెండు రోజుల పాటు వర్షాలు లేకపోతే వ్యవసాయ పనులు ముమ్మరం కానున్నాయి.

బీజేపీ నేతల విజయోత్సవ ర్యాలీ



దోర్నాలలో కేకు కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 9: కేంద్రంలో మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసే సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పురవీధులలో ర్యాలీ నిర్వహించి దోర్నాల కూడలిలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. దేశాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించిన నరేంద్ర మోదీకి దేశ ప్రజలు తిరిగి పట్టం కట్టారన్నారు. దేశానికి ఆయన కార్యదీక్షత ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమిని ఆదరించి గెలిపించారని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేపీ యువ మోర్చా, మహిళా మోర్చా, కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ అదుపుతప్పి బోల్తా



బోల్తాపడిన లారీ

కొమరోలు, జూన్ 9 : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ సమీపం లోని రాష్ట్రీయ రహదారిలో అదుపు తప్పి లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అందిన వివరాల మేరకు.. ఆదివారం తెల్లవారు ఝామున కొమరోలు నుంచి పోరుమామిళ్ల వైపు లోడుతో వెళుతుండగా తిమ్మారెడ్డిపల్లి సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి లారీ బోల్తాపడింది, ఈ ఘటనలో లారీడ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి వారిని గిద్దలూరు వైద్యశాలకు తరలించారు.

పేదలకు చీరలు పంపిణీ



చీరెలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 9: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అవోపా ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్య మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ.. ఆర్య వైశ్యులకే కాక సమాజంలో అందరికీ ఉపయోగపడేలా అవోపా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ రోజు దయాల్ బాగ్ స్టోర్ సహకారంతో 100 మంది మహిళలకు చీరలు, 10 మంది పురుషులకు పంచెలు, కండువాలు అందజే సినట్లు తెలిపారు. కార్యక్రమంలో అవోపా నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, కోటిమోహన్, సీహెచ్‌వీ సుబ్బారావు, డి.రామశేఖర్, నాగేశ్వరరావు, రమాకృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ కాంప్లెక్స్‌కు తిరిగి కోటయ్య పేరు



పేరు మార్చిన అనంతరం కాంప్లెక్స్

ఎర్రగొండపాలెం, జూన్ 9 : ఎర్రగొండపాలెం పంచాయతీ ఆవరణలో 2019లో 'వేగినాటి కోటయ్య' పేరుతో గ్రామ పంచాయతీ వాణిజ్య కాంప్లెక్సును పంచాయతీ నిధులతో నిర్మించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే స్థానిక వైసీపీ నాయకులు రాత్రిపూట వైసీపీ నాయకులు వేగినాటి కోటయ్య పేరును తొలగించారు. అప్పట్లోనే టీడీపీ శ్రేణులు దీనిపై ఆందోళన వ్యక్తం చేశాయి. అప్పట్లో పోలీసులు అధికారపార్టీ వైపు ఉండడంతో టీడీపీ నాయకులు నిరసనతో సరిపెట్టుకున్నారు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2023 ఏప్రిల్ 20న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎర్రగొండపాలెం పర్యటనకు వచ్చిన సమయంలో గ్రామ పంచాయతీ కాంప్లెక్సుకు శ్రీ వేగినాటికోటయ్య పేరుపెడితే వైసీపీ నాయకులు అక్రమంగా తొలగించారని, టీడీపీ అధికారం చేపట్టగానే తిరిగి శ్రీ వేగినాటి కోటయ్య పేరు కాంప్లెక్స్‌కు పెడతామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే టీడీపీ నాయకులు కోరిక మేరకు పంచాయతీ కార్యదర్శి రాజశేఖరెడ్డి రికార్డులలో ఉన్న ప్రకారం వాణిజ్య కాంపెక్సుకు శ్రీవేగినటి కోటయ్య పేరు ఆదివారం రాయించారు. దీంతో టీడీపీ కేడర్ హర్షం వ్యక్తం చేస్తోంది.

శుద్ధి జలకేంద్రం మూత



మూతపడిన శుద్ధిజలకేంద్రం

మార్కాపురం రూరల్, జూన్ 9: మండలంలోని బోడపాడు గ్రామంలో గతంలో ప్రారంభించిన శుద్ధజలకేంద్రం వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా తయారైంది. దీంతో గ్రామస్థులకు శుద్ధిజలం మూడునాళ్ల ముచ్చటగానే మారింది.

గ్రామానికి ఫ్లోరిన్‌నీటి సమస్య నుంచి ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం శుద్ధజల కేంద్రాన్ని మంజూరు చేసింది. మంజూరు చేసిన శుద్ధజల కేంద్రానికి మండల నిధులు రూ.3లక్షలు మంజూరు చేసి బోడపాడు గ్రామం చివర శుద్ధ జల కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2022 మార్చి 25న గ్రామంలో శుద్ధజల కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమం అప్పటి అధికారులు, నాయకులు ఆర్భాటంగా నిర్వహించారు. అయితే ఈ శుద్ధిజల కేంద్రానికి మంచి నీటి సరఫరా గ్రామంలోకి పైప్‌లైన్ ద్వారా వెళ్లే బోరు నుంచి ప్రత్యేక లైన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. కొద్ది రోజులపాటు గ్రామంలో ఐదు రూపాయ లకే ఒక వాటర్ క్యాన్ శుద్ధజలాన్ని గ్రామస్థులకు రాయితీ ధరతో ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి నడిపించారు. ఆ వాటర్ క్యాన్ ద్వారా వచ్చిన రూ.5లను శుద్ధిజల కేంద్రం నిర్వహణకు వ్యక్తి కూలిపాటు గిట్టుబాటు అయ్యే విధంగా ఏర్పాటు చేశారు. ఆరు నెలల పాటు అలాగే గ్రామంలో ప్రజలు శుద్ధజలకేంద్రం నుంచి నీటిని వినియోగించుకున్నారు. ఆరు నెలల తర్వాత కరెంట్ బిల్లు పాత బకాయి దాదాపు రూ.75వేల ఉందని విద్యుత్ శాఖ అధికారులు మెంటైన్ చేసి వ్యక్తికి తెలియజేశారు. అంత కరెంట్ బిల్లు కట్టడం తన వల్ల కాదని ఆ వ్యక్తి వాటర్ ప్లాంట్‌ను నడిపించలేక మూసివేశాడు. దీంతో ప్రారంభిన ఈ కేంద్రం కొద్ది నెలలు మాత్రమే ప్రజలకు మినరల్ వాటర్ సరఫరా చేయగలిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కేంద్రానికి మరమ్మతులు చేయించి గ్రామస్థులకు తక్కువ ధరకు మినరల్ వాటర్‌ను అందించాలని కోరుతున్నారు.

సాగునీరు పోయే.. మురుగునీరు మిగిలే..



ఆర్టీసీ బస్టాండుకు వెళ్లే దారిలో ఇరిగేషన్ కాలువ

కంభం, జూన్ 9 : మండలకేంద్రం కంభం, కందులాపురం పంచాయతీలలో మురికి కాలువలు దర్గంధభరితంగా ఉన్నాయి. అయినప్పటికీ, ఇరిగేషన్ పంట కాలువలను కూడా శుభ్రం చేసేవారు లేకుండా పోయారు. దీంతో పట్టణ నడిబొడ్డున, జనావాసాల మధ్య నుంచి వెళ్లే ఇరిగేషన్ పంట కాలువలు అతి పెద్ద మురికి కాలువలుగా మారి దోమల వ్యాప్తికి నిలయాలుగా మారాయి. దశాబ్దకాలం క్రితం వరకు కంభం చెరువు నుండి పంట పొలాలకు నీటిని అందించిన ఈ ప్రధాన కాలువలన్నీ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా, గృహాల వ్యర్థాలు వేయడంతో ఎక్కడి మురికి అక్కడే పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతు న్నాయి. ఈ మురికి కాలువలను ఎవరూ శుభ్రం చేయకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తు న్నది. పంట కాలువలను తాము శుభ్రం చేయకూడదని పంచాయతీ అధికారులు చెబుతుండగా ఇరిగేషన్ అధికారులు మాత్రం కాలువలను శుభ్రం చేసేందుకు నిధులు లేవని చెబుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయి అధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమలతో యుద్ధం, పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ చేయాలని ఆదేశిస్తున్నారే తప్ప అమలుకు నోచుకోవడం లేదు. మండలస్థాయి అధికారులు మాత్రం వీధుల్లో డ్రైనేజీలు శుభ్రం చేస్తునర్నట్లు ఫొటోలకు ఫోజులిచ్చి మమ అంటున్నారు. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు స్పందించి రోగాలకు నిలయాలుగా మారిన ఇరిగేషన్ పంట కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ప్రజలు కోరుతున్నారు.



స్టార్ సినిమా హాలు ఎదురుగా పేరకు పోయిన చెత్త

ఆ నాలుగు మండలాల్లో ఏం జరిగింది?

- దర్శి, ఎర్రగొండపాలెంలో ఓటమిపై టీడీపీలో అంతర్మథనం
- లోటుపాట్లపై నిశిత పరిశీలన
- తొలిసారి క్లీన్ స్వీప్ అవకాశాన్ని కోల్పోయామని ఆవేదన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

జిల్లాలోని నాలుగు మండలాల్లో తెలుగుదేశం పార్టీ అంచనాలు తప్పాయి. ఫలితంగా దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో గెలుపు చేజారింది. దీంతో క్లీన్ స్వీప్ చేసే అవకాశాన్ని టీడీపీ కోల్పోయింది. ఓటమి చవిచూసిన టీడీపీ అభ్యర్థులు, అలాగే స్థానిక పార్టీ నాయకులతోపాటు రాష్ట్ర నాయకత్వం కూడా ఆ రెండు నియోజకవర్గాల్లో ఓటమికి కారణమేమిటన్న అంశంపై దృష్టి సారించాయి. కేవలం నాలుగు మండ లాల్లో అంచనాలు తప్పాయని ప్రాథమికంగా నిర్ధార ణకు వచ్చారు. అందుకు అంతర్గత సమస్యలు ఏమన్నా కారణమా? అన్న అంశాన్ని విశ్లేషిస్తున్నట్లు తెలిసింది.

రెండు స్థానాల్లోనే టీడీపీ ఓటమి

సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి ఓటమి చెంది మిగిలిన చోట్ల అద్భుత విజయాలను సొంతం చేసుకుంది. రెండున్నర దశాబ్దాల తర్వాత ఒంగోలు లోక్‌సభతోపాటు మరికొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీకి విజయం లభించింది. ఇంతటి సానుకూల వాతావరణంలో కచ్చితంగా గెలవాల్సిన దర్శిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కూడా విజయం ఊరించి చివరిలో చేజారింది. టీడీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈసారి లభించినంతటి ఘనవిజయం ఎప్పుడూ రాలేదని చెప్పుకోవచ్చు. 1983లో ఎన్టీఆర్ గాలిలో కూడా కందుకూరు, అప్పటి కంభం అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ ఓటమి చెందింది. ఆర్వాత 1985లో మరోసారి టీడీపీ గాలిలో కందుకూరు, మార్కాపురం, కొండపి స్థానాలను ఆపార్టీ కోల్పోయింది. ఆ తర్వాత 1994లో తీవ్రమైన ఎన్టీఆర్ ప్రభంజనంలో కూడా పర్చూరు అసెంబ్లీ స్థానంలో టీడీపీ ఓటమి చవిచూసింది. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడినా ఉమ్మడి జిల్లాలో కేవలం ఐదు అసెంబ్లీ స్థానాలు మాత్రమే ఆపార్టీకి దక్కాయి. అయితే ఈపర్యాయం అనుకూల వాతావరణంలో టీడీపీకి పూర్తి విజయం లభిస్తుందని ఆశించారు. ఓట్ల లెక్కింపు రోజు వాతావరణం అర్థమైన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు దర్శి, ఎర్రగొండపాలెం కూడా వైపు మొగ్గాయి. అయితే చివరలో విజయావకాశాలు దెబ్బతిన్నాయి.

నాలుగు మండలాల్లో అంచనాలు తల్లకిందులు

దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని నాలుగు మండలాల్లో మాత్రమే టీడీపీ అంచనాలు తల్లకిందుల య్యాయి. మంచి మెజారిటీ రావాల్సిన ఎర్రగొండపాలెం మండలంలో కేవలం 864 ఓట్ల ఆధిక్యత మాత్రమే టీడీపీకి లభించింది. తక్కువలో తక్కువగా వేసుకున్నా 3,000 మెజారిటీ వస్తుందని టీడీపీ నాయకులు బలంగా నమ్మారు. అలాగే పుల్లలచెరువు మండలంలో ఎన్నికలకు ముందు 5వేల ఆధిక్యత వస్తుందనుకుని అంచనా వేసిన టీడీపీ నాయకులు పోలింగ్ అనంతరం 2,000కు తగ్గదన్న నిర్ధారణకు వచ్చారు. కానీ ఆ మండలంలో వైసీపీకి 1,411 ఓట్ల మెజారిటీ లభించింది. ఎర్రగొండపాలెం మండలంలో ఆధిక్యత తగ్గడంలో సొంత పార్టీలోని నాయకులు, గ్రూపు విభేదాలే కారణమని తెలుస్తోంది. ఆకోణంలో పరిశీలన ప్రారంభమైంది. పుల్లలచెరువు మండలంలో వైసీపీ నుంచి పార్టీలో చేరిన నాయకుల ప్రభావంపై అతినమ్మకంతో టీడీపీ ముందుకు సాగిందన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేకించి కొన్ని టీడీపీ గ్రామాల్లో కూడా గ్రూపుల మధ్య ఆధిపత్య పోరు ఆధిక్యతను దెబ్బతీసింది. ఈ రెండు మండలాల బాధ్యతను స్థానిక నాయకులకే అప్పజెప్పి వైసీపీకి మంచి మెజారిటీ వచ్చే మండలాలపై టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు దృష్టి పెట్టారు. ఆయన దృష్టి పెట్టిన దోర్నాల మండలంలో వైసీపీకి కనీసం 3వేల మెజారిటీ వస్తుందని అనుకున్నప్పటికీ అది కేవలం 646 ఓట్లకే పరిమితమైంది. పెద్దారవీడు మండలంలో కూడా 5వేల ఆధిక్యత వస్తుందనుకున్న వైసీపీకి కేవలం 2,742 ఓట్ల మెజారిటీ మాత్రమే లభించింది. మొత్తంగా వైసీపీ అభ్యర్థి గెలుపొందింది 5,139 ఓట్ల ఆధిక్యతతోనే. టీడీపీ నాయకులు ముందుగా అనుకున్నట్లు ఎర్రగొండపాలెం మండలంలో మెజారిటీ అనుకున్న ప్రకారం వచ్చినా ఎరిక్షన్‌బాబు గొలుపొందేవారే. వైసీపీ నాయకులు ముందు చూపుతో ఈరెండు మండలాల్లో ఎక్కువ డబ్బులు వెచ్చించడంతోపాటు ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారన్న ప్రచారం కూడా ఉంది.

దర్శిలో

నియోజకవర్గంలో ఓటమి తెలుగుదేశంలో ప్రత్యేక చర్చనీయాంశమైంది. టీడీపీ, జనసేన కలిసి పోటీచేసినా అక్కడ పరాజయం పొందడంలో కచ్చితంగా మనవైపు లోపమే జరిగి ఉంటుందని ఆపార్టీ నాయకులు అనుమానిస్తున్నారు. ఇక్కడ దర్శి, ముండ్లమూరు మండలాల్లో టీడీపీ నేతల నమ్మకం వమ్మయ్యింది. అయితే వైసీపీకి మంచి ఆధిక్యత వస్తుందని భావించిన దొనకొండ మండలంలో వారి ఆధిక్యతను భారీగా తగ్గించారు. అక్కడ 3వేల మెజారిటీ వస్తుందని వైసీపీ నేతలు బలంగా నమ్మగా కేవలం 719 ఓట్ల మెజారిటీ మాత్రమే లభించింది. తాళ్లూరు మండలంలో కనీసం 5వేల ఓట్ల ఆధిక్యత వస్తుందనేది వైసీపీ నాయకుల నమ్మకం. కానీ అది 3,517 ఓట్లకే పరిమితమైంది. ఆరెండు మండలాల్లో వైసీపీ ఆధిక్యతలను తగ్గించడంలో టీడీపీ సఫలీకృతమైంది. అయితే కురిచేడు మండలంలో టీడీపీకి 1,500 ఓట్ల ఆధిక్యత తగ్గకుండా లభిస్తుందని భావించగా, కేవలం 1,114 మాత్రమే లభించింది. దర్శి, ముండ్లమూరు మండలాల్లో టీడీపీ అంచనాలు తల్లకిందులయ్యాయి. దర్శి నగర పంచాయతీలో కేవలం 722 ఓట్ల ఆధిక్యత మాత్రమే లభించింది. గతంలో వైసీపీ ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని కూడా అడ్డుకుని నగర పంచాయతీని టీడీపీ కైవసం చేసుకుంది. కనీసం 3వేల ఆధిక్యత వస్తుందని టీడీపీ నాయకులు అంచనా వేసుకోగా భారీగా తగ్గింది. దర్శి రూరల్ మండలంలో కేవలం 293 ఓట్ల మెజారిటీ లభించింది. ఒక్క రాజంపల్లిలోనే వెయ్యి ఓట్ల మెజారిటీ వస్తుందనుకుంటే 100కు మాత్రమే పరిమితమైంది. ఇక ముండ్లమూరు మండలంలో టీడీపీకి 2,500 ఓట్లకుపైగా ఆధిక్యత వస్తుందని అంచనా వేయగా 96 మాత్రమే వచ్చింది. ఈమూడు చోట్ల అనుకున్న అధిక్యత లభిస్తే టీడీపీకి మంచి విజయం లభించేది. అక్కడి ఆధిక్యతలు తగ్గడానికి స్థానికంగా పార్టీ నేతల పనితీరులో లోపమే కారణమని తేటతెల్లమవుతోంది. అంతకుమించి ఒకరిద్దరు నాయకులు.. పార్టీ అభ్యర్థి ఓడిపోతే వెళ్లిపోతారు. మనమే ఇక్కడ పెత్తనం చేసుకోవచ్చన్న ఆలోచనతో దెబ్బతీశారన్న అనుమానాలు బలంగా ఉన్నాయి. జనసేనలో కొత్తగా పదవులు చేపట్టిన ఒక నాయకుడు కూడా అదేతీరుతో వ్యవహరించారని అనుమానిస్తున్నారు.

అవీ..ఇవీ..

దామచర్ల జనార్దన్‌కు సన్మానం



జనార్దన్‌ను సన్మానిస్తున్న కార్యకర్తలు

బేస్తవారపేట, జూన్ 9 : ఒంగోలు ఎమ్మెల్యేగా గెలుపొందిన దామచర్ల జనార్దన్‌ను ఆదివారం బేస్తవారపేట జంక్షన్‌లో టీడీపీ కార్యకర్తలు సన్మానించారు. దామచర్ల ఒంగోలు నుండి గిద్దలూరు వెళుతుండగా, బేస్తవారపేట జంక్షన్‌లో ఆపి పూలమాలలతో సత్కరించారు. టీడీపీ ఘన విజయంపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో పూనూరు భూపాల్‌రెడ్డి, తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి, వేశపోగు బాలు, పూనూరు జగన్మోహన్‌రెడ్డి, సోరెడ్డి మోహన్‌రెడ్డి, రోషన్‌బాబు, మూప్పూరి రాము, సత్యేలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలభిషేకం



మోదీ చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు, జూన్ 9 : దేశ ప్రధానిగా ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేస్తున్న మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలభిషేకం చేశారు. పట్టణంలోని రాచర్లగేటు కూడలిలో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు ఎ.ఉదయ్ శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బి.వి.రామాంజనేయులు, బీజేపీ నాయకులు రాచర్ల కాసులు, గుమ్మా రాముడు, ముప్పూరి శ్రీనివాసులు, షేక్ ఖాదర్‌వలి, మట్టిమల్ల పుల్లయ్య పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

గిద్దలూరు, జూన్ 9 : పట్టణంలోని సంజీవిని వృద్ధాశ్రమానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాగులూరి శ్రీకాంత్ తన పుట్టిన రోజు సందర్భంగా నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ కోఆర్డినేటర్ కందగట్ల రమణ, వృద్ధాశ్రమం డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రమణయ్య సేవలు మరువలేనివి

కొమరోలు, జూన్ 9 : కొమరోలు మండల పరిషత్‌లో పంచాయతీరాజ్ ఏఈగా పనిచేసి మే 31న ఉద్యోగ విరమణ పొందిన నెలకుర్తి వెంకట రమణయ్యను ఆదివారం వారి నివాసగృహంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య, జెడ్పీటీసీ సభ్యులు సారె వెంకటనాయుడు పాల్గొని ఏఈని పూలమాలవేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషిచేశారని గుర్తుచేశారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్‌శాఖ మర్కాపురం డివిజన్ అధికారులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో గణపవరం విద్యార్థిని ప్రతిభ

త్రిపురాంతకం, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల ఫలితాలలో మండలంలోని గణపవరానికి చెందిన తంగిరాల మధుప్రియ ఉత్తమ ర్యాంకు సాధించారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో జాతీయ స్థాయిలో 395వ ర్యాంకు సాధించినట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. కాగా ర్యాంకు సాధించిన మధుప్రియను గ్రామస్థులు అభినందించారు.

పోలేరమ్మకు ఆదివారం జాతర



విశేష అలంకరణలో అమ్మవారు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 9: మార్కాపురం పట్టణ శివారులలో వెలసిన అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి జాతర వైభవంగా నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని నిమ్మకాయ దండలు, వివిధ పుష్పమాలలతో అలంకరించారు. మహిళలు పొంగళ్లు వండి నైవేద్యం సమ ర్పించి నాగుల పుట్టలో పాలు పోశారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎర్రగొండపాలెం వైసీపీ కంచుకోట



విలేకర్లతో మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

ఎర్రగొండపాలెం, జూన్ 9 : ఎర్రగొండపాలెం వైసీపీ కంచుకోట అని ప్రజలు రుజువు చేశారని ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఎర్రగొండపాలెం వైసీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.విపత్కర పరిస్థితులలో తనకు అండగా నిలబడి తమ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో ఘర్షణలు హర్షనీయం కాదన్నారు. ప్రజల మద్దతు పొందిన ప్రభుత్వం ప్రజలను కాపాడే ప్రయత్నం చేయాలని అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో ఐదుమండలాల వైసీపీ కన్వీనర్లు, ఎంపీపీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల పహారా

ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఎర్రగొండపాలెం వచ్చిన సందర్భంగా ప్రధాన రోడ్లపై ర్యాలీ నిర్వహించడానికి, సభ నిర్వహించుకోవడానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. దీంతో పార్టీ కార్యాలయానికి వెళ్లి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడే నియోజకవర్గం నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపి, సన్మానించారు. మార్కాపురం డీఎస్పీ పర్యవేక్షణలో 100 మందికి పైగాసాయుధ పోలీసులు ఎర్రగొండపాలెం ప్రధాన కూడళ్లలో ఆదివారం ఉదయం నుంచి పహారా కాస్తున్నారు.



పహారా కాస్తున్న పోలీసులు

మట్టి పనుల పేరుతో మేత

- దర్శిలో తవ్వేకొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు
- వైసీపీ ముఖ్యనేతలకు నామినేషన్ పద్ధతిలో పనులు
- ఒక్కొక్కరికి రూ.50లక్షలకుపైగా కేటాయింపు
- అడ్డగోలుగా నిధులు దోచిపెట్టిన వైనం
- పర్సంటేజీలు తీసుకొని బిల్లులు చేసిన అధికారులు


తూర్పువెంకటాపురం పాఠశాల ఆవరణలో మొక్కుబడిగా మట్టి చల్లగా పడిన గుంతలు

దర్శి, జూన్ 9: జిల్లా పరిషత్ నిధుల వినియోగంలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మట్టి పనుల పేరుతో వైసీపీ నేతలు చేసిన మాయాజాలం బహిర్గతమవుతోంది. నిబంధనలకు పాతరేసి అడ్డగోలుగా నిధులు దోచుకున్న వైనం విస్తుగొలుపుతోంది. ఎన్నికల్లో దర్శి నుంచి వైసీపీ తరఫున పోటీ చేసిన జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కుమారుడు శివప్రసాదరెడ్డికి లబ్ధి చేకూర్చేందుకు ముందస్తు వ్యూహంతో నామినేషన్ పద్ధతిలో వైసీపీ నేతలకు పనులు కట్టబెట్టారు. ఒక్కో నాయకుడికి రూ.50లక్షల వరకూ లబ్ధిచేకూర్చారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడంతో నిధుల దోపిడీ వ్యవహారం బయటపడింది.

దర్శి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయింపు

జడ్పీ సాధారణ నిధుల నుంచి జిల్లావ్యాప్తంగా 1,589 పనులకు రూ.74.94 కోట్లు గడచిన నాలుగేళ్లలో విడుదల చేశారు. అందులో మూడోవంతు నిధులను దర్శి నియోజకవర్గానికి ఇచ్చారు. మొత్తం 516 పనులకు రూ.26.92 కోట్లు కేటాయించారు. పనులను విభజించి రూ.5 లక్షలు, రూ.10 లక్షల చొప్పున నామినేషన్ పద్ధతిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు కట్టబెట్టారు. పనులు పొందిన నాయకులు మొక్కుబడిగా నాలుగు తట్టలు మట్టి పోసి పూర్తిస్థాయిలో బిల్లులు చేయించుకున్నారు. ముఖ్య నాయకులకు అధిక సంఖ్యలో పనులు కేటాయించడంతో జడ్పీ పనుల ద్వారా కొంత మంది రూ.50 లక్షల వరకూ లబ్ధి పొందినట్లు తెలిసింది. అలాంటి వారిలో పలువురు వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే యథేచ్ఛగా దోచుకోవచ్చన్న ఉద్దేశంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులకు సైతం తెగబడ్డారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారు.

పనులు చేసిన కొద్దిరోజులకే గుంతలు

రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో గత వైసీపీ పాలనలో యథేచ్ఛగా సాగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కేటాయించిన నిధుల్లో 90 శాతం మట్టి పనులను ఎంపిక చేసుకున్నారు. రోడ్ల అభివృద్ధికి, లెవలింగ్‌లకు అరకొరగా మట్టితోలి బిల్లులు చేసుకుని లక్షలాది రూపాయలు దిగమింగారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో పోసిన కొద్దిపాటి మట్టి లేచిపోయి యథాతథంగా గుంతలు కనిపిస్తున్నాయి. పలు పాఠశాలల ఆవరణలో మొక్కుబడిగా మట్టితోలి మమ అనిపించడంతో అక్కడ కూడా గుంతలు పడి అధ్వానంగా మారాయి.

ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు

జడ్పీ నిధుల వినియోగంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. పనుల కేటాయింపులో నిబంధనలకు పాతరేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో జడ్పీ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు అడ్డగోలుగా నిధులు కేటాయించారు. వైసీపీ నేతలు నామినేషన్ పద్ధతిలో పనులను దక్కించుకొని అరకొరగా చేసినప్పటికీ కిమ్మనకుండా బిల్లులు చేశారు. దీంతో వందలాది మంది వైసీపీ కార్యకర్తలు, నాయకుల చేతుల్లోకి లక్షలాది రూపాయల నిధులు చేరాయి. ఇంజనీరింగ్ అధికారులు పర్సంటేజీలు తీసుకుని అడ్డగోలుగా వ్యవహరించారని, నిధుల వినియోగంలో భారీ కుంభకోణం జరిగిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈవిషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో విచారణ కమిటీని నియమించి అక్రమాలను నిగ్గుతేల్చే సూచనలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే విజిలెన్స్ అధికారులను నియమించినట్లు సమాచారం.


పొలాలకు వెళ్లే రహదారిలో పోసిన మట్టి లేచిపోయి పడిన గుంతలు


దర్శిలో జరిగిన సాయిబాబా నగరోత్సవం

వైభవంగా సాయిబాబా నగరోత్సవం

దర్శి, జూన్ 9: దర్శిపట్టణంలోని లంకోజనపల్లిరోడ్డు సాయిపథం భక్తులు ఆదివారం పారాయణం నిర్వహించారు. అనంతరం దర్శి పట్టణంలో నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో నారాయణ స్వామి పూజలు


నారాయణస్వామి మూలవిరాట్

సీఎస్‌పురం(పామూరు), జూన్ 9: సీఎస్‌పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో భక్తులు ఆదివారం భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ముందుగా దేవస్థానంలోని నారాయణ స్వామి మూలవిరాట్‌కు ఆలయ ప్రధాన అర్చకులు అభిషేకాలు, పూలు, వస్త్రాలతో అలంకరించారు. స్వామి వారికి నైవేద్యాన్ని ఆలయం చుట్టూ మేళతాళాలతో ప్రదక్షిణలు చేసి స్వామి వారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న తెలుగు మహిళలు


తిరుమలలో మొక్కులు తీర్చుకున్న తెలుగు మహిళలు

పామూరు జూన్ 9: టీడీపీ అధికారంలోకి రావడంతో పార్టీ శ్రేణులు మొక్కులు తీర్చుకున్నారు. కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపొందడంతో ఆదివారం తెలుగుమహిళలు తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శంచుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉగ్ర అత్యధిక మెజార్టీగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావాలని, అందుకు తిరుపతిలో మొక్కులు చెల్లిస్తామని కోరుకున్నట్లు వారు తెలిపారు. స్వామి అనుగ్రహంతో తమ కోరిక నెరవేరడంతో మొక్కులు చెల్లించారు. మొక్కులు చెల్లించి నవారిలో ఎం.రమాదేవి, ఆవుల రమణమ్మ, జగదాబి రమణమ్మ, ఈశ్వరమ్మ, షేక్ నూర్జాహాన్, షేక్ మస్తాన్‌బి, విజయ, హరిత ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరంలో 620 మందికి పరీక్షలు


రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ముండ్లమూరు, జూన్ 9: ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉన్నం చారిటబుల్ ట్రస్ట్, విజయవాడ వారిచే ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ముండ్లమూరు మండలంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిను 620 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 366 మందికి ఆపరేషన్‌లు అవసరమైనట్టు కంటి వైద్యులు అరుణ్, సేతన తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ఉన్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉన్నం నరసింహారావు ప్రారంభించి మాట్లాడారు. తాము పుట్టిన పెరిగిన మండలంలోని తూర్పుకంభంపాడు గ్రామానికి సేవ చేయటంతో పాటు మండలంతో పాటు పలు మండలాల్లో ఉన్న పేదలను గుర్తించి వారికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మానం నాగేశ్వరరావు, పోగ్రాం కోఆర్డినేటర్లు రాము, రవి, తదితరులు పాల్గొన్నారు.

పొలం పనులు ప్రారంభం


ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

కురిచేడు, జూన్ 9: మండలంలో రైతులు పొలం పనులకు సిద్ధం అయ్యారు. దుక్కులు దున్నుతున్నారు. ట్రాక్టర్లతో దుక్కులు దున్నడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఆనవాయితీల ప్రకారం పశువులతో ఏరువాక ప్రారంభించిన అనంతరం ట్రాక్టర్లతో దుక్కులు దున్నుతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో కంది పంట సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనపబరుస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు ఇప్పటికే ఆముదాలు, సజ్జ పంటలను రైతులు విత్తారు. ఈ సంవత్సరం పంటలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ర్యాంక్ సాధించిన అవినాష్



దొనకొండ, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన గుమ్మా అవినాష్ ర్యాంక్ సాధించాడు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో గుమ్మా చిన్నబోడయ్య, బాలనాగమ్మ దంపతుల కుమారుడు అవినాష్ ఓబీసీ క్యాటగిరిలో 892వ ర్యాంక్ సాధించాడు. గుంటూరు భాష్యం కాలేజీలో చదివిన అవినాష్ ఇంటర్‌లో 952 మార్కులు సాధించాడు. ఈసందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

టీడీపీ ఎంపీలకు మంత్రి పదవులపై హర్షం

దర్శి జూన్ 9: ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ ఎంపీలు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు మంత్రి పదవులు లభించటం పట్ల దర్శి నియోజకవర్గ టీడీపీ నాయరాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హర్షం వ్యక్తం చేశారు. రామ్మోహన్‌నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు.

కేంద్రమంత్రి పదవులు చేపట్టిన ఇద్దరు ఎంపీలు కూడా రాష్ట్రాభివృద్ధికి తమ వంతు కృషి చేసి ఆదర్శంగా నిలుస్తారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఎంతో ముందు చూపుతో రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్డీఏలో భాగస్వామిగా కలిసి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారని తెలిపారు.

మీసేవా కేంద్రాలు నిర్వీర్యం

- అగమ్యగోచరంగా నిర్వాహకులు
- నూతన ప్రభుత్వంలో పూర్వవైభవం వచ్చేనా!

పామూరు, జూన్ 9: ఒకప్పుడు అర్జీదారులు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు మీసేవా కేంద్రాలను ఆశ్రయించేవారు. దాంతో అర్జీదారులతో రద్దీగా ఉండేవి. గత వైసీపీ ప్రభుత్వం తీసకున్న నిర్ణయంతో ఇవి నిర్వీర్యంగా మారాయి. గతంలో మీసేవా కేంద్రాల్లో 150కు పైగా సర్వీసులు లభిస్తుండేవి. అలాంటి మీసేవా కేంద్రాలు వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకురావడంతో ఆదరణ కోల్పోయాయి. సచివాలయల్లో ప్రభ్వుత్వ సేవలు అందుబాటులోకు తీసుకురావడంతో క్రమేణా మీ సేవా కేంద్రాల్లో పౌరసేవలను తగ్గిస్తూ వచ్చింది. దాంతో ప్రజలు ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం, పౌరసేవల కోసం సచివాలయలను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తల్లో మీ సేవా కేంద్రాల్లో ఇన్‌కం, కుల ధ్రువీకరణ పత్రాలు, అడంగల్, ఈ పాస్‌బుక్, ఆధార్, చేర్పులు, మార్పులు లాంటి సేవలు లభించేవి. ప్రస్తుతం అడంగల్, ఒన్‌బి సేవలకే పరిమితం చేయ డంతో మీ సేవా కేంద్ర నిర్వాహకుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైం ది. దానికి తోడు ప్రభుత్వం మీసేవా కేంద్రాల నిర్వాహకులకు ఇవ్వవలసిన కమీషన్ కూడా ఇవ్వకపోవడంతో పరిస్థితి అధ్వానంగా మారింది.

మండలంలో పామూరు. మోపాడు, బొట్లగూడూరు, కంభాలదిన్నె. వగ్గంపల్లి, నర్రమారెళ్ల, పడమటకట్టకిందపల్లిలో మీ సేవా కేంద్రాలు ఉన్నాయి. ఒక్క కంభాలదిన్నె గ్రామంలో తప్ప మిగిలిన కేంద్రాలన్ని పామూరులోనే కామన్ సర్వీస్ పాయింట్ పేరుతో పామూరులోనే కేంద్రాలను ఏర్పాటుచేసుకొని ఉన్నారు. ప్రభుత్వ నిర్ణాయాలతో పూర్తిస్థాయిలో పౌరులకు సేవలు ఇవ్వలేక గదులకు అద్దెలు చెల్లించలేక అల్లాడి పోతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు. నూతన ప్రభుత్వం స్పందించి మీ సేవా కేంద్రాలకు పూర్తిస్థాయిలో పౌర సేవలు అభించేల పూర్వవైభవం కల్పించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


విశేష అలంకారంలో గంగమ్మ తల్లి

తాళ్లూరు, జూన్ 9: పవిత్ర పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని గుంటిగంగ సన్నిధిలో ఆదివారం గుంటి గంగాభవానీ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లికి పొంగళ్లు పెట్టి కరుణించమని వేడుకున్నారు. తాళ్లూరు పరిసర మండల గ్రామాలకు చెందిన భక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకునేందుకు రావటంతో సందడిగా మారింది. చల్లంగ చూడమ్మ గంగమ్మ తల్లి అంటూ వేడుకున్నారు. గంగమ్మ తల్లిని భక్తులు దర్శించుకోగా, పలువురు వాహనపూజలు చేయించారు. ఆలయ బ్రాహ్మణ అర్చకులు ఎన్.కామేశ్వరశర్మ, పూజారి ప్రకాశ్‌రావు అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయఈవో పి.కార్తిక్, ఆలయ కమిటీ ఛైర్మన్ కొసనా గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

ముండ్లమూరు, జూన్ 9: మండలంలోని పలు గ్రామాల్లో వేంచేసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యాన్ని సమర్పించారు. మండలంలోని బొప్పూడివారిపాలెం, నూజెండ్లపల్లి, ముండ్లమూరు, పోలవరం, ఈదర, పసుపుగల్లుతో పాటు పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కూటమి విజయోత్సవ సంబరాలు


పామూరులో ఎన్డీఏ శ్రేణుల సంబరాలు

పామూరు, జూన్ 9: దేశ ప్రధానిగా నరేంద్రమోదీ వరుసగా మూడో పర్యాయం ప్రమాణ స్వీకారం చేయడం గత చరిత్రను బీజేపీ తిరగ రాసిందని ఆపార్టీ కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య అన్నారు. దేశ ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ఆదివారం స్థానిక మమ్మిడాడీ సెంటర్‌లో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు. మోదీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రపంచదేశాల సరసన భారత్ నిలబడిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.ప్రభాకర్, కె.సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ డీవీ మనోహార్, సయ్యద్ అమీర్‌బాబు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎన్.సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో.. పీసీపల్లి, జూన్ 9: భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూటమి శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు దగ్గుమాటి బలరాంరెడ్డి ఆధ్వర్యంలో పెదయిర్లపాడు గ్రామంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. జవహర్‌లాల్ నెహ్రూ తరువాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టిన ఘనత మోదీకే దక్కిందని బలరాంరెడ్డి అన్నారు. ఈసందర్భంగా కేకు కట్ చేసిన కూటమి శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


తాళ్లూరులో స్వీట్లు పంపిణీచేస్తున్న కూటమి శ్రేణులు

తాళ్లూరులో.. తాళ్లూరు, జూన్ 9: మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయటంతో తాళ్లూరులోని బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరిపారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అనుమల కోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, బీజేపీ నేతలు మారం గోవిందరెడ్డి, సుబ్బారెడ్డి, చందోలు రామారావు, పుల్లారావు, టీడీపీ నేతలు ఐ.శ్రీనివాసరెడ్డి, వేణుబాబు, రామకోటిరెడ్డి, వంగపల్లి నాగేశ్వరరావు, రామయ్య, కె.రామిరెడ్డి, బాదం వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

వెలిగండ్ల, జూన్ 9: రైతులకు అవసరంమేర పచ్చిరొట్ట విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లు ఏవో రంగాకృష్ణ ఓప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కావల్సిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకులకు ముందుగా తెలియజేయాలని సూచించారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి

కనిగిరి, జూన్ 9: హనుమాన్ శోభాయాత్రను ప్రజలందరూ ఐక్యంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఉత్సవకమిటీ సమావేశమయ్యారు. ఈనెల 23న జరిగే హనుమాన్ శోభాయాత్ర ఉత్సవ కరపత్రాలను విడుదలచేశారు.

ఈసందర్భంగా ఉత్సవ ఏర్పాట్లు, నిర్వహణ, విధి విధానలపై చర్చించారు. గత ఏడాది కంటే రెట్టింపు ఉత్సాహంగా శోభాయాత్రను దిగ్విజయంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్



దొనకొండలో నిరుపయోగంగా మారిన బస్‌షెల్టర్

దొనకొండ, జూన్ 9: దొనకొండలో నిర్మించిన బస్‌షెల్టర్ నిరుపయోగంగా మారింది. ఏడేళ్ల క్రితం బస్సులు నిలిచే ప్రదేశంలో కాకుండా అప్పట్లో మద్యం దుఖాణాల మధ్య లక్షలు ఖర్చు చేసి నిర్మించారు. ప్రజల సౌకర్యార్థం ఇక్కడ బస్‌షెల్టర్ నిర్మించారనే విషయం నేటికి ప్రజలకు అవగాహన లేకపోవటంతో నిరుపయోగంగా మారింది. ఏడేళ్ల క్రితం నిర్మించిన బస్‌షెల్టర్ వద్ద నేటికి బస్సులు నిలవటం కాని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవటం గాని జరగలేదు. దీంతో మద్యం ఫుల్‌గా సేవించిన వారు నడవలేక పడుకునేందుకు, వాహనాల పార్కింగ్‌కు మాత్రమే ఇది ఉపయోగపడుతుంది. ఆర్టీసీ ప్రయాణికుల శ్రేయస్సు నిమిత్తం ప్రభుత్వం నిర్మించిన బస్‌షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగపడకపోగా ప్రజాదనం దుర్వినియోగమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులకు ఉపయోగం లేని ప్రదేశంలో బస్‌షెల్టర్‌ను అధికారులు నిర్మించటంతో ప్రయోజనం లేకుండాపోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

మార్కెట్‌కు మోక్షం కల్గేనా..!

- పాలకుల వైఫల్యంతో అమలుకాని హామీ
- కనిగిరి ప్రజలకు తప్పని ఇబ్బందులు


పార్క్ ముందు ప్రధానరోడ్డు వెంబడి చేపల విక్రయాలు

కనిగిరి, జూన్ 9: పాలకులు మారుతున్నారు.. దశాబ్దాలు గడిచిపోతున్నాయి. కనిగిరి పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న మార్కెట్ సమస్య మాత్రం తీరలేదు. రోడ్ల పక్కన, మురుగు కాల్వల పక్కన కూరగాయలు, మాంసం విక్రయాలు చేసుకుంటూ నానా యాతనలు పడుతున్నారు. ఆయా విక్రయశాలల నుంచి వెదజల్లే దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌పాత్‌లపై, బొడ్డుచావిడి ప్రధాన సెంటర్‌లో కూరగాయల మార్కెట్, ఆహ్లాదంగా ఉండాల్సిన పార్కు వద్ద దుర్వాసన వెదజల్లేలా మాంసం, చేపలు విక్రయాలు చేస్తున్నారు. ఈ వ్యాపారంతోనే తమ కుటుంబాలు పోషించుకుంటూ జీవనం గుడుపుతున్న వారికి నిత్యం వారి వ్యాపారాల నిర్వహణలో ప్రజల నుంచి, పోలీసుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకోపక్క ఫుట్‌పాత్‌లను దాటి చేపలు విక్రయాలు రోడ్డుపైకి రావటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో పోలీసుల అదిరింపులతో వారు ఆందోళన పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన ప్రతి నేత మార్కెట్‌ను నిర్మిస్తామని హామీ ఇవ్వడం పరిపాటిగా మారింది. కనిగిరి డివిజన్‌గా రూపాంతరం చెందిన తర్వాత నగరంలో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమైంది. దీంతో రోడ్డు పక్క మాంసం విక్రయాలు చేసుకునే వ్యాపారులకు ఇబ్బందిగా మారింది. దీని పరిష్కారం కోసం ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ముందడుగు వేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ముండ్లమూరులో మోస్తరు వర్షం

ముండ్లమూరు, జూన్ 9: మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఒక మోస్తరు వర్షం ఆదివారం సాయంత్రం కురిసింది. ప్రస్తుతం రైతులకు మెట్ట పైర్లు వేసుకొనే అవకాశం కలిగింది. వేముల, కమ్మవారిపాలెం, చింతలపూడి, పసుపుగల్లు, పెదఉల్లగల్లు, పులిపాడుతో పాటు ఈదర, భీమవరం, మారెళ్ళలో వర్షం కురిసింది.

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI


పెమ్మసానికి కేంద్ర మంత్రి పదవి ఇవ్వడంతో గుంటూరులో టీడీపీ శ్రేణుల ర్యాలీ

సోమవారం | 10-6-2024 | Guntur | Vijayawada Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | బాపట్ల



పెమ్మసాని.. అనే నేను

కేంద్ర మంత్రివర్గంలో చంద్రశేఖర్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము
- కలిసొచ్చిన అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం
- ఏపీ రాజకీయాల్లో తొలి అడుగే సంచలనం

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.. ఓ సంచలనం. ఓ ప్రభంజనం. తొలి అడుగు పేరుతో రాజకీయ రంగ ప్రవేశం చేసి సంచలనం సృష్టించారు. నామినేషన్‌తోనే హోరెత్తించారు. ఆస్తుల ప్రకటనతో జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించారు. గుంటూరు లోక్‌సభ చరిత్రలో 3.44 లక్షల భారీ ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. తొలి అడుగే కేంద్ర మంత్రిగా గుంటూరు వాణిని లోక్ సభలో వినిపించే అవకాశం దక్కించుకున్నారు. పెమ్మసాని అనే నేను.. పేరుతో ఎన్నికలకు ముందు గుంటూరు లోక్‌సభ పరిధిలో పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ అన్నట్లుగానే ఆదివారం ప్రధానమంత్రి మోదీతో కలిసి రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికా నుంచి నేరుగా గుంటూరు జిల్లా కు వచ్చిన పెమ్మసాని కూటమి అభ్యర్థిగా టీడీపీ తరపున ఎంపీ టిక్కెట్ దక్కించుకుని ప్రజల్లోకి వెళ్లారు. అఖండ మె జార్టీ సాధించారు. పైగా అంతర్జాతీయంగా వైద్యరంగంలో ఆయనకున్న పేరు ప్రతిష్ఠలు మోదీ మంత్రివర్గంలో స్థానం సంపాదించేలా చేశాయి.

బుర్రిపాలెం నుంచి అమెరికాకు..

గుంటూరు జిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన పెమ్మసాని సాంబశివరావు, సువర్చల కుమారుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్. తండ్రి సాంబశివరావు వ్యాపార రీత్యా నరసరావుపేటలో స్థిరపడ్డారు. చంద్రశేఖర్ పదో తరగతి వరకు నరసరావుపేట మున్సిపల్ స్కూల్‌లో, ఇంటర్మీడియట్ గుంటూరులో అభ్యసించారు. ఎంసెట్‌లో 60 వేల మంది విద్యార్థులతో పోటీపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. పీజీ చదివేందుకు అమెరికా వెళ్లిన ఆయన అక్కడి యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామ్(యూఎస్ఎంఎల్ఈ) పూర్తి చేయడంలో వసతి, శిక్షణకు అధిక వ్యయభారం వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కేవలం శిక్షణ ఖర్చు లెక్కిస్తే 2001లో నాటి అమెరికా లెక్కల ప్రకారమే 5 వేల డాలర్లు. గ్రామీణ ప్రాంతాల నుంచి అమెరికాకు కోటి ఆశలతో వచ్చి ఎన్నో వ్యయప్రయాసలకు లోనయ్యే పేద విద్యార్థులు ఎవరూ భవిష్యత్తులో తనలా ఇబ్బందులు పడకూడదని పెమ్మసాని భావించారు. తాను శిక్షణ కోసం రూపొందిం చుకున్న మెటీరి యల్‌ను ముద్రించి అందరికీ ఉపయోగపడేలా చేశారు. తన సతీమణి డాక్టర్ శ్రీరత్న, సోదరులు రవిశంకర్, కోనేరు శ్రీకాంత్‌ల సహకారంతో మెటీరియల్‌ను పుస్తకరూపంలో కంప్యూటరీకరించి అంతర్జాలంలో పెట్టారు. వైద్య విద్యారంగం నుంచి దానికి స్పందన లభించింది. పెమ్మసాని తన పీజీ జనరల్ గైసింగర్ వైద్య కేంద్రం నుంచి పూర్తి చేయడమే కాకుండా అక్కడ కూడా అత్యధిక మార్కులు సాధించి అమె రికాలో సైతం తన ప్రతిభను చాటుకున్నారు. పీజీ శిక్షణ సమయంలో సైతం అమెరికాలో జరిగిన వైద్య విద్య విజ్ఞాన పోటీల్లో వరుసగా రెండుసార్లు అవార్డులు అందుకున్నారు. తదనంతరం జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలోని సైనై హాస్పిటల్‌లో ఐదేళ్ల వైద్య విద్యా బోధకుడిగా, ఫిజీషియన్‌గా సేవలందించారు. అమెరికాలో లైసెన్సింగ్ ఎగ్జామ్స్‌కు హాజర య్యే విద్యార్థుల కోసం యూ వరల్డ్ పేరుతో ఆన్‌లైన్ శిక్షణ సంస్థని స్థాపించారు. దీంతో అనతికాలంలోనే ఆయన అమె రికాలో మంచి ఖ్యాతి గడించారు.

అమెరికన్ పౌరసత్వం కాదని..

అమెరికాలో సుదీర్ఘకాలం ఉన్నా అక్కడి ప్రభుత్వం పౌరసత్వం ఇస్తామన్నా తీసుకోలేదు. ఎప్పటికైనా పుట్టిన గడ్డకు సేవ చేయాలన్న సంకల్పం ఆయనలో ఉంది. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న డాక్టర్ పెమ్మసాని అమెరికా నుంచే టీడీపీ సంక్షే మ కార్యక్రమాలకు బాసటగా నిలిచారు. ఈ క్రమంలో 2010 నుంచి టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం తరఫున పని చేశారు. పెమ్మసాని ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పాదయాత్ర సమయంలో చంద్రబాబునాయుడు స్వయంగా చూశారు. డాక్టర్ పెమ్మసా నిని రాజకీయాల్లోకి వచ్చి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవా లని చంద్రబాబు ఆహ్వానించారు. చంద్రబాబు కోరిక మేరకు 2014లో నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీకి సిద్ధ మవగా చివరి దశలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేప థ్యంలో పెమ్మసానికి అవకాశం దక్కలేదు. ఈ దఫా ఎన్నికల్లో గల్లా జయదేవ్ తాత్కాలికంగా రాజకీయాలకు విరామం తీసుకోవడంతో పెమ్మసానికి అవకాశం దక్కింది. ఇప్పటికే నిర్వహించినసేవా కార్యక్రమాలు పెమ్మసానికి ప్లస్ పాయింట్ అయ్యాయి. తొలిసారి లోక్‌సభకు ఎన్నికైనా కేంద్ర మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం పెమ్మసానిని వరించింది.

28 ఏళ్ల తర్వాత ...

గత కొన్ని పర్యాయాలుగా కేంద్ర మంత్రివర్గంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు స్థానం లేకుండా పోయింది. టీడీపీ తరఫున 1996లో డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. యూపీయే-1లో బాపట్ల నుంచి ఎన్నికైన దగ్గుబాటి పురందేశ్వరి, యూపీయే-2లో పనబాక లక్ష్మి కేంద్ర మంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. 2014 నుంచి 19 వరకు పదేళ్లలో జిల్లా నుంచి ఎన్నికైన ఎంపీలలో ఏ ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కలేదు. మళ్లీ ఇప్పుడు గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రూపంలో కేబినెట్ బెర్తు లభించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం తప్పనిసరి. పెండింగ్‌లో ఉన్న ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు, మంగళగిరి ఎయిమ్స్‌లో పెండింగ్ పనులకు కేంద్రం సహకారం కావాలి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి హోదాలో డాక్టర్ పెమ్మసాని రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి గుంటూరు జిల్లా రూపురేఖలే మారుస్తారన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.

అధినేతల సమక్షంలో..


కేంద్ర మంత్రిగా ప్రమాణం చేస్తున్న పెమ్మసాని

'డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను.. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతా..' అంటూ ఆంగ్లంలో గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రపతి భవన్ ముంగిట ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార వేదికపై కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం ఆదివారం చేశారు. ప్రధానమంత్రిగా మూడో సారి ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో పాటు ఏడు దేశాల అధ్యక్షులు, దేశ, రాష్ట్ర నాయకుల సాక్షిగా ఆయన ఈ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం డాక్టర్ పెమ్మసాని స్పందిస్తూ చంద్రబాబు వైపు చూస్తూ నమస్కరించారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసినంతసేపు గుంటూరు ప్రజలు టీవీలకు అతుక్కు పోయారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత గుంటూరు లోక్‌సభ స్థానానికి కేంద్ర మంత్రి పదవిని తీసుకొచ్చిన పెమ్మసానికి జిల్లావాసులు, టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

పనులు.. పర్యటనలు

ఐదేళ్లు శ్మశానంలా మారిన రాజధాని అమరావతిలో పనుల హడావుడి.. అధికారుల పర్యటనలతో సందడి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాజధాని ప్రాంతం సరికొత్త కళను సంతరించుకుంది. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ రాజధాని గ్రామాల్లో పర్య టించి జరుగుతున్న పనులను పరిశీలించారు.


ఉద్దండ్రాయునిపాలెంలో అమరావతి నమూనాను పరిశీలిస్తున్న సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్


రాజధానిలో ముళ్లకంచెలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లకు
ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులకు బాధ్యతలు

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పలువురు అధికారులకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఆయా అధికారులను తక్షణమే రిలీవ్ చేయాల్సిందిగా కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదివారం ఆదేశాలు అందాయి. పల్నాడు జిల్లా నుంచి గురజాల ఆర్డీవో గాజులపల్లి వెంకట రమాకాంత్ రెడ్డి, నరసరావుపేట, సత్తెనపల్లి ఆర్డీవోలు సరోజిని, మురళీకృష్ణ, కేఆర్ఆర్‌సీ పల్నాడు ఎస్‌డీసీ కుముదినిసింగ్, పులిచింతల ఎస్‌డీసీ శ్రీరాములు, డిప్యూటీ కలెక్టర్ కందుల శ్రీరాములును నియమించారు. గుంటూరు ఆర్‌డీవో శ్రీకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ స్వాతి, కేఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ గంగరాజు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈడీ గడ్డిపాటి అనీల్‌కుమార్, సీసీఎల్‌ఏ సీఎంఆర్‌వో పీడీ పనబాక రచన, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శిరీష, అదనపు పీఎస్ నాగార్జునరెడ్డి, మెప్మా పీడీ కావేటి వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఏ ఏపీసీ విజయలక్ష్మి, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జేఎస్ఆర్ శివరావు, సీసీఎల్ఏ అసిస్టెంట్ సెక్రెటరి వెంకటరత్న సాయిబాబాలను నియమించారు.

మెప్మా సభ్యుల పెట్టుబడికి లెక్కలేవీ..?

- రెండేళ్లు దాటినా చూపని జమాఖర్చులు
- రూ.10లక్షల సభ్యుల వాటా ధనం ఇక అంతేనా
- చెల్లించాలని సంఘాల డిమాండ్

అద్దంకి, జూన్ 9 : స్వయం సహాయక సంఘాల సభ్యుల పెట్టుబడితో మెప్మా ఆధ్వర్యంలో నడిపిన జగనన్న మహిళా మార్ట్ జమాఖర్చులు ఇంకా చూపకపోవడం పట్ల సభ్యుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఏటా జమాఖర్చుల లెక్కలు చూసి వచ్చే లభాలను సభ్యులకు పంచుతామని చెప్పి ఇంతవరకూ కనీసం లెక్కల విషయం చెప్పకపోవడం పట్ల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం పేదల ప్రజల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను వైసీపీ అధికారంలోకి వచ్చీరావడంతోనే మూసి వేయించారు. ఇంతటితో ఆగకుండా అద్దంకి పట్టణంలో ఉన్న అన్న క్యాంటీన్‌లో మెప్మా ఆధ్వర్యంలో 2022 ఫిబ్రవరి 3వ తేదీన జగనన్న మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశారు. అద్దంకి పట్టణంలోని స్వయం సహాయక సభ్యులు సుమారు 8000 మంది ఉండగా ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.150 చొప్పున సుమారు 10.20 లక్షల రూపాయలు పెట్టుబడి నిధిని వసూలు చేశారు. ఆ డబ్బులతో సరుకులు కొనుగోలు చేసి అమ్మకాలను ప్రారంభించారు. బయట మార్కెట్‌లో ఉన్న సరుకుల ధర కంటే మహిళా మార్ట్‌లో ఒకింత ఎక్కువ ధరలు ఉండడంతో సభ్యులు కొనుగోళ్లపై అంతగా ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో మెప్మా అధికారుల ఒత్తిడితో ఆర్‌పీల ద్వారా నెలవారీ టార్గెట్‌లు విధించి సభ్యులతో సరుకులు కొనుగోలు చేయించారు. సభ్యులే పెట్టుబడి పెట్టి వాళ్లే



అద్దంకిలో మూసివేసిన మహిళా మార్ట్

ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మార్ట్ ప్రారంభించే సమయంలో ఏటా జమా ఖర్చులు లెక్కలు చూసి వచ్చిన ఆదాయాన్ని సభ్యులకు పంచుతామని చెప్పారు. అయితే ఇప్పటికి రెండు సంవత్సరాలు దాటినా ఇంతవరకు సభ్యులకు జమాఖర్చులు లెక్కలు చెప్పలేదు. ఒక వేళ ఆదాయం వచ్చి ఉంటే ఇంతవరకు ఏ ఒక్క సభ్యురాలికి కూడా పంపిణీ చేయలేదు. ఎన్నికలలో వైసీపీ ఓటమిపాలై టీడీపీ అధికారంలోకి రావడంతో పలువురు టీడీపీ శ్రేణులు మహిళా మార్ట్ జగనన్న మహిళా మార్ట్‌గా ఉండడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే సమయంలో సభ్యులపై ఒత్తిడి చేసి సరుకులు కొనుగోలు చేయిస్తున్నారని ఫిర్యాదులు అందడం, మరలా అన్న క్యాంటీన్‌లు తెరిచే అవకాశం ఉండడంతో మున్సిపల్ అధికారులు రెండు రోజుల కిందట మహిళా మార్ట్‌పై ఉన్న బోర్డును తొలగిండంతో పాటు మార్ట్‌ను మూసి వేయించారు. ఈ నేపథ్యంలో మార్ట్‌లో ఉన్న సరుకుల నిల్వలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళా మార్ట్‌ను నిర్వహిస్తున్న వ్యక్తులు అందులో ఉన్న సరుకులను ఎటో దాటవేశారేమోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సభ్యుల పెట్టుబడితో నిర్వహిస్తున్నందున వారు కట్టిన వాటా ధనాన్ని తిరిగి ఇచ్చి వేయడంతో పాటు ఇప్పటి వరకు నిర్వహించిన అన్ని లావాదేవిలు, జమాఖర్చులు లెక్కలను వెంటనే చెప్పాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సభ్యుల పెట్టుబడి నిధిని వెనక్కి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తాత్కాలికంగా మూసివేత

అద్దంకిలో నిర్వహిస్తున్న మహిళామార్ట్ ను ఇటీవల తాత్కాలికంగా మూసి వేయటం జరిగింది. సభ్యుల నుండి 10.20 లక్షల రూపాయల పెట్టుబడి నిధి తో నిర్వహించటం జరుగుతుంది. తొలి ఏడాది కి సంబంధించి ఆడిట్ జరిగింది. గత ఆర్థిక సంవత్సరం కు సంబంధించి ఆడిట్ ఇంకా జరగలేదు. అన్ని విషయాలను ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకుపోయి వారి ఆదేశాల మేరకు నడుచుకోవటం జరుగుతుంది. మార్ట్ లో ఉన్న నిల్వ ఉన్న సరుకులు అక్కడే ఉన్నాయి.

– ఫణికుమారి, సీఎంఎం, మెప్మా, అద్దంకి


ఆలయం చుట్టూ నైవేద్యాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్ల

కడవకుదురు, జూన్ 9 : మండలంలోని కడవకుదురు, సోపిరాల గ్రామాల్లోని పోలేరమ్మ అమ్మవార్ల తిరునాళ్ల వార్షికోత్సవ పూజలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కడవకుదరు గ్రామంలోని సీతాలక్ష్మణ్ హనుమత్ సమేత కోదండ రామస్వామి దేవస్థాన ప్రాగంణంలోని మహాలక్ష్మీ అమ్మవారికి వేద పండితులు మాజేటి సాయిరాం శర్మ ఆధ్వర్యంలో మాల్లాది శేఖరబాబు దంపతులచే శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంకమ్మ, పోతురాజు శిలల వద్ద పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం సద్ది, సాయంత్రం వడపప్పు, పానకాలను మంగళవాయిద్యాలు, కనకతప్పెట్లలతో గ్రామంలోని పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లి పూజలు నిర్వహించి, మొక్కుబడులు తీర్చుకున్నారు. సోపిరాల గ్రామంలో మహిళా భక్తులు సద్దులు, వడపప్పు, పానకాలను ఊరేగింపుగా గుండా అమ్మవారి ఆలయానికి తీసుకొని వెళ్లి పూజలు నిర్వహించారు. ఆలయ పూజార్లు పోలేరమ్మ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఆలయాల నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

వైభవంగా రేణుకాంబ వార్షికోత్సవం


రేణుకాంబకు పూజలు చేస్తున్న జంపని కుటుంబసభ్యులు

యద్దనపూడి (మార్టూరు) జూన్ 9 : యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో ఆదివారం రేణుకాంబ అమ్మవారి 9వ వార్షిక వేడుకలను జంపని కుటుంబాలవారు వైభవంగా నిర్వహించారు. ఏటా జంపని కుటుంబసభ్యులు రేణుకాంబ అమ్మ వారి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అందులో భాగంగా ఈ ఏడాది నిర్వహించిన కార్యక్రమానికి ఈ ప్రాంతంలోని జంపని కుటుంబాల వారు భారీగా కార్యక్రమానికి తరలివచ్చారు. ముఖ్యంగా అమ్మ వారి ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అర్చనలు, యోగాలు, తదితర పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దాదాపుగా 600 మందికి పైగా కుటుంబాలవారు విచ్చేశారు. కార్యక్రమం అనంతరం భారీగా అన్నదానం ఏర్పాటుచేశారు.

ముగిసిన భరతనాట్యం శిక్షణ


భరతనాట్యం చేస్తున్న చిన్నారులు

అద్దంకి, జూన్ 9 : స్పందన సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్యం వేసవి శిక్షణా తరగతులు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో గ్రావటీ స్కూల్ వ్యవస్థాపకులు శ్రీనివాసరెడ్డి, స్పందన సేవాసమితి అధ్యక్షుడు కూకట్ల సుబ్బారావు, కోటేశ్వరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మెళకువలు నేర్చుకోండి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మేదరమెట్ల, జూన్ 9 : ఫార్మా పరిశ్రమలో పని చేయడానికి అవసరమైన మెళకువలనె నేర్చుకోవాలని ఫార్మా విద్యార్థులకు ఎంఎస్ఎన్ ల్యాబొరేటీస్ వైస్ చైర్మన్ దేసు శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ద్వైవాలరావూరులోని కిరణ్‌జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫార్మా విద్యార్థులకు నిర్వహించిన అ వగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫార్మా చదువుతున్న విద్యార్థులు భవిషత్‌లో ఫార్మారంగంలో పని చేయాడానికి అవరమైన కోర్సులు నేర్చుకోవాలన్నారు. ఇప్పటి నుంచే క్రమశిక్షణతో కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు సబ్జెక్ట్‌లో కూడా ప్రావీణ్యం సంపాదించే విధంగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ద్వైవాలరావూరు గ్రామానికి చెందిన విద్యార్థులందరూ భవిష్యత్‌లో ఉద్యోగ నియమకాలల్లో లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన శిక్షణను అందిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కందెపు రాజశేఖర్ తెలిపారు. ఈ గ్రామంలో అన్ని రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు ఉన్నారని వారి ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌కు అవసరమైన అన్ని విషయాల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక విద్యార్థులతోపాటు వేద ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గంగపాలెంలో వృద్ధుడి ఆత్మహత్య

బల్లికురవ, జూన్ 9 : మండలంలోని గంగపాలెం ఎస్సీ కాలనీలో పెయ్యల రామయ్య (64) చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం గ్రామానికి పక్కనే ఉన్న పొలాల్లో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలపై పలు అనుమానాలు ఉండగా, పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నారు. అతని భార్య సులోచన మాత్రం తన భర్త వైసీపీ అధికారం కోల్పోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై రైటర్ ఆంజనేయులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు మహిళల పాదయాత్ర

శింగరకొండలో మొక్కులు తీర్చుకున్న రెండు గ్రామాల శ్రేణులు

సంతమాగులూరు (అద్దంకి), జూన్ 9 : టీడీపీ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మరోసారి విజయం సాధించడంతో సంతమాగులూరు మండలం కుందుర్రు, పరిటాలవారిపాలెంకు చెందిన తెలుగు దేశం పార్టీ మహిళా నేతలు ఆదివారం శింగరకొండకు పాదయాత్రగా వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. సంతమాగులూరు మండలం కుందుర్రు, పరిటాలవారిపాలెంలకు చెందిన మహిళలు శనివారం ఉదయం గ్రామంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శింగరకొండకు పాదయాత్ర గా బయలుదేరారు. మధ్యాహ్నానికి శింగరకొండకు చేరుకున్న మహిళలు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళా నేతలు సుజాత, అనూరాధ, సుశీల, పద్మావతి, లక్ష్మి, అంజమ్మ పాల్గొన్నారు.


కుందుర్రులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పాదయాత్రగా బయలుదేరిన మహిళలు

బాబు, గొట్టిపాటి గెలుపుతో పాదయాత్ర

బల్లికురవ : మండలంలోని ఉప్పుఆమగులూరు గ్రామానికి చెందిన టీడీపీ యువనేత చిట్టిపోతు నరేంద్ర ఆదివారం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ కావాలని ప్రసన్నాంజనేయస్వామికి మొక్కు కున్నారు. వారి గెలుపుతో చిట్టిపోతు నరేంద్ర పాదయాత్రగా శింగరకొండకు వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. యువనేతకు సంఘీబావంగా మహిళా కార్యకర్తలు నడిచారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమరనేని కాశీవిశ్వనాథం, వినోద్, సుబ్బారావు పాల్గొన్నారు.


ఉప్పుమగులూరు నుంచి పాదయాత్ర చేస్తున్న యువనేత చిట్టిపోతు


రామోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సాహితీ ప్రతినిధులు

అక్షరం ఉన్నంతవరకు రామోజీరావు బతికే ఉంటారు

అద్దంకి, జూన్ 9 : అక్షరం ఉన్నంతవరకు రామోజీరావు ప్రజల హృదయాలలో బతికే ఉంటారని రిటైర్డ్ ఆర్‌జేడీ, జానపద కళాపీఠం అధ్యక్షుడు ఉబ్బా దేవపాలన అన్నారు. నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం కమేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాక్రమంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ, మన్నే రామారావు, పలు సాహితీ సంస్థల ప్రతినిధులు జ్యోతి చంద్రమౌళి, అన్నమనేని వెంకటరావు, గాడేపల్లి దివాకర్‌దత్, చెన్నుపాటి రామాంజనేయులు, సందిరెడ్డి శ్రీనివాసరావు, ధూళిపాళ్ల వీరనారాయణ, మలాది శ్రీనివాసరావు, పీసీహెచ్ కోటయ్య, నర్రా గోపాల్, దామా హనుమంతరావు, నాదెండ్ల సుబ్బారావు, మాబు, పియన్ఆర్ ఆంజనేయులు, చే బ్రోలు వెంకటసుబ్బయ్య, గోవాడ శ్రీకాంత్, చెన్నుపల్లి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


లీలా కుమారిని సన్మానిస్తున్న సంఘ సభ్యులు

విశ్వబ్రాహ్మణ మహిళలను చైతన్యవంతం చేయాలి

అద్దంకిటౌన్, మే 9 : విశ్వబ్రాహ్మణ మహిళలను కూడా చైతన్యవంతులను చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని దర్శి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ టీడీపీ సాధికార కమిటీ కన్వీనర్ తువ్వపాటి జనార్దనాచారి అన్నారు. ఆదివారం అద్దంకిలోని విశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో సంఘ పట్టణ అధ్యక్షుడు పొన్నపల్లి బ్రహ్మానంద అధ్యక్షతన సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ పట్టణ విశ్వబ్రాహ్మణ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా లీలా కుమారిని నియమించారు. సార్వత్రిక ఎన్నికలల్లో విజయం సాధించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు ఈ సందర్భంగా సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ మహిళ అధ్యక్షురాలగా ఎన్నికైన లీలాకుమారిని సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అద్దంకి టీడీపీ నాయకులు చెన్నుపల్లి కోటిలింగాచారి, చోడా వెంకటసుబ్బారావు, ఆళ్లగడ్డ వీరసుందరాచారి, ఏలూరు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్యకు అభినందనలు

చీరాల, జూన్ 9 : ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు పలు విభాగాలకు చెందిన అధికారులు, ప్రజలు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో అభిమానుల అభినందనల మధ్య కొండయ్య ఉక్కిరిబిక్కిరయ్యారు. వేటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


కొండయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు


సోపిరాల రైల్వే గేటు సెంటర్‌లో బాణసంచాకాల్చుతున్న నేతలు

మోదీ ప్రమాణస్వీకారంపై హర్షం

చినగంజాం, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ ప్రజా కూటమి విజయం సాధించడంతోపాటు ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయడంపై శ్రేణులు హర్షం ప్రకటించారు. రైల్వే గేటు సెంటర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి కూటమి నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఉలిచి ఏసుబాబు, మంగతాయారు, కోటయ్య, జయరావు, శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, సుబ్బారావు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ప్రధాన మంత్రిగా మోదీ ఆదివారం ప్రమాణస్వీకారం చేయడం పట్ల బాపట్ల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి పి.జగజ్జీవన్‌రావు, బీజేపీ మండల నాయకులు హరిబాబు, నల్లూరి కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, పార్థసారథి, పలువురు కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.


దుస్తులను అందజేస్తున్న సీనియర్ క్రీడాకారులు

కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల అందజేత

చినగంజాం, జూన్ 9 : బాలకోటేశ్వర కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు క్రీడాదుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మే 1వ తేదీ నుంచి జూన్ 9వ వరకు కబడ్డీలో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చినట్లు కబడ్డీ క్లబ్ అధ్యక్షుడు మరప్రోలు గిరిబాబు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న 60 మంది క్రీడాకారులకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించినట్లు తెలిపారు. మున్నం శ్రీనివాసరెడ్డి (పీఈటీ) జ్ఞాపకార్థం వారి అల్లుడు మూలగాని శ్రీనివాసరెడ్డి కబడ్డీ క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందచేశారు. సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కుంచాల సుబ్బరామిరెడ్డి, ఆట్ల మునలారెడ్డి, ఆసోది వెంకారెడ్డిలను క్లబ్ తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు బోగిరెడ్డి నాగంజనేయులు, దేశం సుబ్బారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న ఈపురుపాలెంవాసులు

స్ట్రయిట్ కట్ కట్టను కొడితే ఉప్పెనే

పనులను అడ్డుకున్న గ్రామస్థులు

చీరాల, జూన్ 9 : ఈపురుపాలెం వద్ద స్ట్రయిట్ కట్ కరకట్టను కొడితే ఉప్పెనలను ఆపలేమని జడ్పీటీసీ మాజీ సభ్యుడు జీ చంద్రమౌళి అన్నారు. 167ఏ వాడరేవు, పిడుగురాళ్ల రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనులను ఆదివారం చంద్రమౌళి అధ్వర్యంలో గ్రామస్థులు అడ్డుకున్నారు. కుందేరు కరకట్టలను తవ్వితే పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించారు. ఉన్నతాధికారులకు తెలపాలని స్థానిక అధికారులకు చెప్పారు. తమ మాటను పెడచెవిన పెడితే పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించారు. అందుకు సంబంధించి 167ఏ నిర్మాణదారులు తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృత్తిపై అంకితభావం ఉండాలి


వృత్తులలో నైపుణ్యం ప్రదర్శించిన వారిని సత్కరిస్తున్న రోటరీ

మార్టూరు, జూన్ 9 : మనం చేసే వృత్తిపట్ల మనకు గౌరవభావం ఉండాలని తద్వారా సమాజంలో బాధ్యతగల పౌరుడిగా గుర్తింపు పొందుతామని ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు అన్నారు. మార్టూరు రోటరీ క్లబ్ వారు వివిధ వృత్తులలో నైపుణ్యం ప్రదర్శిస్తూ సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరిస్తున్న వివిధ రంగాలలో ఉన్న వారిని ఎంపిక చేసి సత్కరించారు. శనివారం రాత్రి ఎఫర్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన వారిని శాలువాకప్పి పూలమాలతో, రోటరీ జ్ఞాపికలతో సన్మానించారు. మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కూలినాలి చేసుకునే కార్మికులైన అడపా మల్లేష్ ఊర్వశి దంపతులను, ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే స్టాఫ్‌నర్సు నిర్మలను, ఎస్‌బీఐ మేనేజర్ వై.లెనిన్‌బాబును సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, చెన్నుపాటి బసవరాములు, ఎం.ఈశ్వరప్రసాద్, చెరుకూరి అంజిబాబు, జాష్టి అనూరాధ, తాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫ్యాబ్రిక్స్ డిజైనింగ్‌పై శిక్షణ


మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది నరేంద్ర కుమార్

పర్చూరు, జూన్ 9 : పర్చూరు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవనంలో ఉచిత ఫ్యాబ్రిక్స్ డిజైనింగ్, పెయింటింగ్ ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆదివారం క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. మహిళలకు వృత్తి విద్యారంగంలో శిక్షణ కల్పించి ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో మహిళలకు ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది కొల్లా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మహిళలకు ఎంతో ఉపయోగకరమైన ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, కుట్టు శిక్షణ నిపుణురాలు దగ్గుబాటి రాజ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా చింతల



మార్టూరు, జూన్ 9 : స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్‌గా రాష్ట్ర అధ్యక్షునిగా మండలంలోని వలపర్ల జడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చింతల సుబ్బారావు ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. ఆయన గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆదివారం తిరుపతిలోని టీపీఎం హైస్కూల్‌లో రాష్ట్ర కార్యవర్గసమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షునిగా చింతల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా పీ.సర్వోత్తమరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా గౌరవాధ్యక్షునిగా ఎన్.శరత్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీ సౌరిరాయలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మదన్మోహన్, మహిళా ప్రతినిధిగా బసవ సుజాత, ఉపాధ్యక్షుడిగా సీహెచ్.శివశంకర్ తదితరులు కమిటీలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు టీడీపీ కూటమి ప్రభుత్వానికి కృజ్ఞతలు తెలిపారు. అనంతరం 117 జీవోని రద్దుచేయాలని సీపీఎస్‌ను రద్దుచేయాలని, ఇంగ్లీష్ మీడియంతోపాటు తెలుగు మీడియంను కూడా ప్రవేశ పెట్టాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం

పేరాల(చీరాలటౌన్), జూన్ 9 : శనివారం అర్ధరాత్రి పేరాల మసీద్ సెంటర్‌లోని ఓ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళితే పేరాలకు చెందిన పఠాన్ మస్తాన్ వలి ఎప్పటిలాగే శనివారం రాత్రి భోజనాలు చేసుకుని నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి మంటలు పెద్ద ఎత్తున వ్యాపిస్తుండడంతో అందరూ బయటకు వచ్చేశారు. ఈసమయంలో పలు గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే సుమారు రూ.3లక్షలు వరకు ఆస్తినష్టం జరిగిందని యజమాని తెలిపారు.

కోటకు ఆర్యవైశ్య నేతల శుభాకాంక్షలు

అద్దంకి, జూన్ 9 : ఆర్య వైశ్య సంఘం ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడు కోట హనుమంతరావు ఆదివారం అద్దంకి వచ్చిన సందర్భంగా పలువురు స్థానిక ఆర్యవైశ్య సంఘం నేతలు కలిసి అభినందనలు తెలిపారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరపాటి రామకోటేశ్వరరావు, శింగరకొండ వాసవీ అన్నదాన సత్రం అధ్యక్షుడు భోజనపల్లి సత్యనారాయణ, అమరా భాను, గార్లపాటి కృష్ణ తదితరులు ఉన్నారు.


కోటకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


పోటీలలో పాల్గొన్న వేటపాలెం ఎడ్ల జత

హోరాహోరీగా ఎడ్ల పందేలు

చినగంజాం, జూన్ 9 : మండలంలోని కడవకుదురు గ్రామంలో పోలేరమ్మ అమ్మ వారి తిరునాళ్లను పురస్కరించుకొని నాటుబండి పోలు రాధ ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆదివారం హోరాహోరీగా సాగాయి. ఈ సందర్భంగా పలు ఎడ్ల జతలు తల పడ్డాయి. జిల్లా స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పోటీలకు బాపట్ల, వేటపాలెం, చెరుకుపల్లి, ఇంకొల్లు, ముత్తాయిపాలెం, కడవకుదురు, సోపిరాల, రాజుబంగారుపాలెం, చినగంజాం తదితర గ్రామాలకు చెందిన 14 ఎడ్ల జతలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన ప్రజల మధ్య స్నేహ స్నేహ సంబంధాలు పెంపొందుతాయని గ్రామ పెద్దలు అన్నారు. పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పోటీలలో చెరుకుపల్లికి చెందిన ఎడ్ల జత 10 నిమిషాల వ్యవధిలో 3,116 అడుగులు, రాజుబంగారుపాలెంకు చెందిన ఎడ్ల జత 3,170.5 అడుగులు, వేటపాలెం ఎడ్ల జత 3600 అడుగులు, కడవకుదరుకు చెందిన ఎడ్ల జత 2742.2 అడుగులు, ఇంకొల్లుకు చెందిన ఎడ్ల జత 3547 అడుదుల దూరం లాగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎడ్ల పందేలకు న్యాయ నిర్ణేతగా తంగేడి హాజన్ వ్యవహారించారు. విజేతలైన ఎడ్ల జతల యజమానులకు సోమవారం బహుమతులను అందజేస్తామని తెలిపారు. నిర్వహణ కమిటీ సభ్యులు బత్తిన శ్రీనివాసరావు, గుద్దేటి వెంకటేశ్వర్లు, తోటకూర వీరయ్య, పేరాబత్తుల రామకృష్ణ, తోటకూర సుబ్బారావు, అనంత యశ్వంత్ తదితరుల ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు.


పాదయాత్రగా వెళ్తున్న తమ్మవరం గ్రామస్థులు

మొక్కు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు

మేదరమెట్ల, జూన్ 9 : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ తిరిగి ఎన్నిక కావడంతో టీడీపీ శ్రేణులు మొక్కులు తీర్చుకుంటున్నాయి. ఆదివారం తమ్మవరం గ్రామస్థులు మొక్కులు తీర్చుకోవడానికి కాలినడకన శింగరకొండ వెళ్లారు. పాదయాత్రలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తీరంలో యువకుడి గల్లంతు

రామాపురం(చీరాలటౌన్), జూన్ 9 : సరదాగా సముద్ర తీరంలో ఈతకు వెళ్లి యువకుడు గల్లంతయ్యాడు. ఈ ఘటన ఆదివారం రామాపురం సముద్రతీరంలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ ఆంధ్రకేసరినగర్‌కు చెందిన కాటి జయపాల్(18) గ్రామానికి చెందిన మరో ఆరుగురు యువకులతో సముద్ర స్నానానికి దిగారు. కొద్దిసేపటికే అలల తాకిడికి గల్లంతయ్యాడు. దీంతో సహచరులు మెరైన్ పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రాత్రి వరకు గగాలింపు చర్యలు చేట్టారు. ఎటువంటి ఆచూకీ లేదు. విషయంపై కూలీ కుటీంబీకులైన తండ్రి సురేష్, తల్లి సోనీ విలపించారు.


కాటి జయపాల్(ఫైల్)

వైసీపీతో అంటకాగిన

పోలీసు అధికారుల్లో వణుకు

ప్రభుత్వం మారడంతో గుండెల్లో గుబులు

ఐదేళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన

పలువురు

ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు

ఒంగోలు సమతానగర్, రిమ్స్ ఘటనల్లో

లేనివారిపైనా రౌడీషీట్లు

ఇప్పుడు తప్పించుకునేందుకు ప్రయత్నాలు

టీడీపీ ఎమ్మెల్యేలు,

నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు

ఇప్పుడెలా?

వైసీపీ నేతలతో అంటకాగారు. ప్రతిపక్షాలే టార్గెట్‌గా పేట్రేగిపోయారు. టీడీపీ నేతలను అనేక రకాలుగా వేధించారు. అక్రమ కేసులు బనాయించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా ఏకపక్షంగా వ్యవహరించారు. పలు ఘటనల్లో బాధితులపైనే కేసులు నమోదు చేశారు. ఒంగోలులో టీడీపీ నేతలపై రౌడీషీట్లు కూడా తెరిచారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందన్న ధీమాతో తెంపరితనం ప్రదర్శించారు. అలాంటి పోలీసు అధికారుల్లో ఇప్పుడు వణుకు మొదలైంది. ఆ శాఖలో పైస్థాయి నుంచి కానిస్టేబుల్ వరకూ వైసీపీ సేవలో తరించిన వారంతా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునేందుకు క్యూకడుతున్నారు. అదేసమయంలో వైసీపీ ఐదేళ్లపాలనలో టీడీపీ అనుకూలురుగా ముద్రపడి సుదూరప్రాంతాలకు బదిలీ అయిన, ఇతరత్రా ఇబ్బందులు పడిన పోలీసు అధికారులు, సిబ్బంది కూడా టీడీపీ శాసనసభ్యులను ఆశ్రయిస్తున్నారు.



ఒంగోలు (క్రైం), జూన్ 9 : వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో జిల్లాలోని కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరించారు. టీడీపీ నేతలకు కనీస గౌరవం ఇవ్వకపోగా వారిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారు. వైసీపీ ప్రజాప్రతినిధుల ఆదేశాలకు అనుగుణంగా రకరకాలుగా వేధించారు. ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని ధీమాతో ఉన్న వారి అంచనాలు తలకిందులయ్యాయి. టీడీపీ అధికారంలోకి వచ్చింది. తప్పులు చేసిన వారిపై చర్యలు తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో వైసీపీతో అంటకాగిన వారందరిలోనూ ఇప్పుడు బదిలీల భయం పట్టుకుంది. ఇప్పుడేం చేయాలి అన్న ఆలోచనలో పడ్డారు. మరలా గెలిచేది మేమే.. మాకే పనిచేయాలంటూ చెప్పిన వైసీపీ నేతలంతా ఇప్పుడు పత్తాలేకుండాపోయారు. దీంతో ఆయా పోలీసు అధికారులు, సిబ్బందిలో గుబులు మొదలైంది.

అంతా వివక్ష

ఎన్నికల కోడ్ వస్తే పోలీసు శాఖ పారదర్శకంగా పని చేస్తుందనేది ఒకప్పటి మాట. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలీసులు వ్యవహరించిన తీరును చూస్తే ఈవిషయం అర్థమవుతుంది. కేసుల నమోదు నుంచి రౌడీషీట్లు తెరిచే వరకూ ఏకపక్షంగా వ్యవహరించారు. కొండపి నియోజకవర్గంలో పార్టీ మారకపోతే రౌడీషీట్లు తెరుస్తానని టీడీపీ నేతలను ఓ ఎస్సై బెదిరించాడు. పోలింగ్ సందర్భంగా దర్శి నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలలో వైసీపీ నేతలపై కేసుల నమోదుకు అక్కడి పోలీసు అధికారులు మీనమేషాలు లెక్కించారు. ఒంగోలులోని సమతానగర్‌లో వైసీపీ మూకల దాడులు, అనంతరం రిమ్స్‌లో బీభత్సం తదితర ఘటనల్లో బాధితులపైనే కేసులు నమోదు చేశారు. ఇదే విషయమై టీడీపీ నేతలపై రౌడీషీట్లు కూడా తెరిచారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారికి భద్రత కల్పించకుండా గుడ్లప్పగించి చూసిన పోలీసు అధికారులూ ఉన్నారు. ఇవి మచ్చుకు ఉదాహరణలు మాత్రమే. ఎన్నికల సమయంలో పారదర్శకంగా ఉండాల్సిన అధికారులు అనేక మంది వైసీపీ నేతల కనుసన్నల్లో పనిచేశారన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దీంతోపాటు గత ఐదేళ్లుగా టీడీపీ నేతలు, కార్యకర్తలను అనేక రకాలుగా వేధించిన వారు కూడా ఉన్నారు. ఇలాంటి వారంతా ఇప్పుడు వణికిపోతున్నారు.

పోలీసు శాఖలో కలవరం

జిల్లాలో నిన్నమొన్నటి వరకూ చట్టాన్ని పక్కన పెట్టి ఒకరకంగా అధికార పార్టీ రాజ్యాంగాన్ని అమలు చేసిన పోలీసు అధికారుల్లో కలవరం మొదలైంది. వారంతా బదిలీకి సిద్ధంగా ఉన్నప్పటికీ తాము చేసిన తప్పులపై చర్యలు లేకుండా చూసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అదేసమయంలో పోలీసుశాఖలో కొందరు ముఠాగా ఏర్పడి అధికార పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరించారు. అనేక మందిని కానిస్టేబుళ్లు అని కూడా చూడకుండా టీడీపీ వారు అని ముద్ర వేసి పేరుపేరునా వెతికి మరీ సుదూర ప్రాంతాలకు బదిలీ చేయించారు. ఇప్పుడు ఈ ముఠా పరిస్థితి ఏమిటన్నది పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. అదేసమయంలో ఇంతకాలం అజ్ఞాతంలో ఉన్న వారు తమను బయటకు తీసుకురావాలని ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలను కోరుతున్నారు.

ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు

వైసీపీ అనుకూలంగా బరితెగించి పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బంది టీడీపీలో తమకు తెలిసిన నాయకుల ద్వారా ఎమ్మెల్యేలను కలిసి ఆశీస్సులు పొందే ప్రయత్నం చేస్తున్నారు. తాము ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే చేశామని కొందరు చెప్పుకుంటున్నారు. కొందరు తమను క్షమించాలని ప్రాధేయపడుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ ఇలాంటి వారి బదిలీ ఖాయంగా కనిపిస్తోంది. ఒంగోలులో ఏకపక్షంగా రౌడీషీట్లు తెరవడం, అసలు ఘటనలో లేని వారిపై కేసులు నమోదు చేయడం లాంటి విషయమై టీడీపీ నేతలు సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. మొత్తంమీద రాష్ట్రంలో అధికార మార్పిడి పోలీసు శాఖలో ప్రకంపనలు సృష్టిస్తోంది.

వాన జోరు

తొలివారంలోనే నెల మొత్తం సగటు కన్నా

అధిక వర్షపాతం

పలు మండలాల్లో భారీ వర్షం

పశ్చిమ ప్రాంతంలో జలకళ

చెక్‌డ్యాంలు, కుంటల్లోకి చేరిన నీరు

ఒంగోలు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నైరుతి రుతుపవనాల ఆరంభంలోనే వాన జోరు కొనసాగుతోంది. విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనెల తొలివారంలోనే జిల్లా సగటు కంటే అధిక వర్షపాతం నమోదైంది. పలు మండలాల్లో ఈనెల సాధారణ వర్షపాతం కన్నా రెండు, మూడు రెట్లు అధికంగా వాన పడింది. జిల్లాలో సాధారణ వార్షిక వర్షపాతం 841.30 మి.మీ. కాగా అందులో జూన్ నుంచి సెప్టెంబరు వరకు నైరుతి రుతుపవనాల కాలంలో 366.2 మి.మీ, అక్టోబరు నుంచి డిసెంబరు వరకు ఈశాన్య రుతుపవనాల కాలంలో 384.8 మి.మీ కురుస్తుంది. ఇక జనవరి నుంచి మే వరకు శీతాకాలం, వేసవికాలం కలిపి 90.30 మి.మీ ఉంటుంది. నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యే జూన్‌లో జిల్లాలో 57.9 మి.మీ సగటు వర్షపాతం నమోదవుతుంది. ఈ సమయంలో కురిసే జల్లులతో రైతులు దుక్కులు దున్ని నెలాఖరు నుంచి ఖరీఫ్ పైర్ల సాగు చేపడతారు. మే ఆఖరులో ఒక మోస్తరు జల్లులు పడితే నైరుతి ఆరంభంలోనే తొలకరి పైర్లు వేయడం ఆరంభిస్తారు. అయితే గత కొన్నేళ్లుగా నైరుతి ఆరంభమయ్యే జూన్‌లో సాధారణ వర్షాలు కూడా పడక ఖరీఫ్ సాగు ఆలస్యమవుతోంది. రెండేళ్లుగా జూన్‌లో లోటు వర్షపాతం నమోదైంది. 2022 జూన్‌లో 13.3 శాతం లోటుతో 50.20 మి.మీ, 2023లో సుమారు 22.10 శాతం లోటుతో 45.10 మి.మీ మాత్రమే కురిసింది. దీంతో ఆ రెండేళ్ల పంటల సాగు ఆలస్యమైంది. ఈ ఏడాది అందుకు భిన్నంగా తొలివారంలోనే సగటు కన్నా అధిక వర్షం కురిసింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు ముందే ప్రవేశించడం, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో మంచి వర్షాలు పడ్డాయి.


తర్లుపాడులోని చిన్నమ్మ కుంటలో చేరిన వర్షపు నీరు


మేడపి వద్ద చెక్‌డ్యామ్‌లోకి వచ్చిన వర్షపు నీరు

తొమ్మిది రోజుల్లో 67.70శాతం వర్షపాతం

జిల్లాలో ఈనెల ఆరంభం నుంచి 9వతేదీ వరకూ ఏకంగా 67.70శాతం వర్షపాతం నమోదైంది. అది ఈనెల మొత్తం సగటు వర్షపాతమైన 57.9శాతం కన్నా సుమారు 10.20 శాతం అధికం. ఈ సమయానికి కురవాల్సిన దాని కన్నా జిల్లాలోని 39 మండలాల్లో అధికంగానే వర్షపాతం నమోదైంది. ఈ పరిణామం తొలకరి పైర్లకే కాక మొత్తం ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు బాగా ఉపకరిస్తుందని రైతులు చెప్తున్నారు. అంతేకాక తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఈనెల సగటు వర్షపాతం 57.9 మి.మీ కాగా ఇప్పటికే అత్యధికంగా గిద్దలూరులో 155.88 మి.మీ కురిసింది. టంగుటూరులో 155.0 మి.మీ, తర్లుపాడులో 133.6, త్రిపురాంతకంలో 128.6, పుల్లలచెరువులో 121.4, జరుగుమల్లిలో 116.0, చీమకుర్తిలో 107.4, హనుమంతుని పాడులో 106.0. మర్రిపూడిలో 99.2మి.మీ వర్షపాతం నమోదైంది. కురిచేడులో 78.4 మి.మీ, వెలిగండ్లలో 77.6, పొన్నలూరులో 77.4, కనిగిరిలో 75.6, మద్దిపాడులో 71.8, పామూరులో 71.0, దోర్నాలలో 69.8, ఎర్రగొండపాలెంలో 69.4, పొదిలిలో 66.8, సింగరాయకొండలో 60.4 మి.మీ నమోదైంది. ఇతర మండలాల్లోనూ ఒక మోస్తరు వర్షం కురిసింది.

గ్రానైట్ కార్మికుడి ఆత్మహత్య

మేదరమెట్ల, జూన్ 9 : మండలంలోని తిమ్మనపాలెంలో నివాస ముంటున్న గ్రానైట్ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం తిమ్మనపాలెంలో నివాసం ఉంటున్న బిహార్ రాష్ట్రం బెగుసరాయ్ జిల్లా బనారా గ్రామానికి చెందిన గౌతమ్‌కుమార్ (24) ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకున్నాడు. గతంలో హైదరబాద్‌లో పనిచేసే ఇతను వారం రోజుల కిందట గ్రోత్ సెంటర్‌లో పాలిషింగ్ కార్మికుడిగా పని చేయడానికి బంధువుల సహాయంతో ఇక్కడకు వచ్చాడు. ప్రేమ విషయమై ఆత్మహత్యకు కారణమని అతని సన్నిహితులు భావిస్తున్నారు. మేదరమెట్ల స్టేషన్‌హౌస్ ఆఫీసర్ జ్యోతి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు.

మట్టి పనుల పేరుతో మేత

దర్శిలో తవ్వేకొద్దీ

వెలుగు చూస్తున్న అక్రమాలు

వైసీపీ ముఖ్యనేతలకు

నామినేషన్ పద్ధతిలో పనులు

ఒక్కొక్కరికి రూ.50లక్షలకుపైగా


కేటాయింపు

అడ్డగోలుగా నిధులు దోచిపెట్టిన వైనం

పర్సంటేజీలు తీసుకొని

బిల్లులు చేసిన అధికారులు

దర్శి, జూన్ 9 : జిల్లా పరిషత్ నిధుల వినియోగంలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మట్టి పనుల పేరుతో వైసీపీ నేతలు చేసిన మాయాజాలం బహిర్గతమవుతోంది. నిబంధనలకు పాతరేసి అడ్డగోలుగా నిధులు దోచుకున్న వైనం విస్తుగొలుపుతోంది. ఎన్నికల్లో దర్శి నుంచి వైసీపీ తరఫున పోటీ చేసిన జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కుమారుడు శివప్రసాద్‌రెడ్డికి లబ్ధిచేకూర్చేందుకు ముందస్తు వ్యూహంతో నామినేషన్ పద్ధతిలో వైసీపీ నేతలకు పనులు కట్టబెట్టారు. ఒక్కో నాయకుడికి రూ.50లక్షల వరకూ లబ్ధిచేకూర్చారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడంతో నిధుల దోపిడీ వ్యవహారం బయటపడింది.


పొలాలకు వెళ్లే రహదారిలో పోసిన మట్టిలేచి పోయి పడిన గుంతలు

దర్శి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయింపు

జడ్పీ సాధారణ నిధుల నుంచి జిల్లావ్యాప్తంగా 1,589 పనులకు రూ.74.94 కోట్లు గడచిన నాలుగేళ్లలో విడుదల చేశారు. అందులో మూడోవంతు నిధులను దర్శి నియోజకవర్గానికి ఇచ్చారు. మొత్తం 516 పనులకు రూ.26.92 కోట్లు కేటాయించారు. పనులను విభజించి రూ.5 లక్షలు, రూ.10 లక్షల చొప్పున నామినేషన్ పద్ధతిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు కట్టబెట్టారు. పనులు పొందిన నాయకులు మొక్కుబడిగా నాలుగు తట్టలు మట్టి పోసి పూర్తిస్థాయిలో బిల్లులు చేయించుకున్నారు. ముఖ్య నాయకులకు అధిక సంఖ్యలో పనులు కేటాయించడంతో జడ్పీ పనుల ద్వారా కొంత మంది రూ.50 లక్షల వరకూ లబ్ధి పొందినట్లు తెలిసింది. అలాంటి వారిలో పలువురు వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే యథేచ్ఛగా దోచుకోవచ్చన్న ఉద్దేశంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులకు సైతం తెగబడ్డారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారు.

పనులు చేసిన కొద్దిరోజులకే గుంతలు

రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో గత వైసీపీ పాలనలో యథేచ్ఛగా సాగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కేటాయించిన నిధుల్లో 90 శాతం మట్టి పనులను ఎంపిక చేసుకున్నారు. రోడ్ల అభివృద్ధికి, లెవలింగ్‌లకు అరకొరగా మట్టితోలి బిల్లులు చేసుకుని లక్షలాది రూపాయలు దిగమింగారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో పోసిన కొద్దిపాటి మట్టి లేచిపోయి యథాతథంగా గుంతలు కనిపిస్తున్నాయి. పలు పాఠశాలల ఆ వరణలో మొక్కుబడిగా మట్టితోలి మమ అనిపించడంతో అక్కడ కూడా గుంతలు పడి అధ్వానంగా మారాయి.


తూర్పువెంకటాపురం ఎంపీ ఉన్నత పాఠశాల ఆవరణలో జడ్పీనిధులతో పనులు మొక్కుబడిగా చేయడంతో పడిన గుంతలు

ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు

జడ్పీ నిధుల వినియోగంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. పనుల కేటాయింపులో నిబంధనలకు పాతరేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో జడ్పీ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు అడ్డగోలుగా నిధులు కేటాయించారు. వైసీపీ నేతలు నామినేషన్ పద్ధతిలో పనులను దక్కించుకొని అరకొరగా చేసినప్పటికీ కిమ్మనకుండా బిల్లులు చేశారు. దీంతో వందలాది మంది వైసీపీ కార్యకర్తలు, నాయకుల చేతుల్లోకి లక్షలాది రూపాయల నిధులు చేరాయి. ఇంజనీరింగ్ అధికారులు పర్సటేంజీలు తీసుకుని అడ్డగోలుగా వ్యవహరించారని, నిధుల వినియోగంలో భారీ కుంభకోణం జరిగిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈవిషయంలో ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో విచారణ కమిటీని నియమించి అక్రమాలను నిగ్గుతేల్చే సూచనలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే విజిలెన్స్ అధికారులను నియమించినట్లు సమాచారం.

ఐటీఐలో ప్రవేశాల దరఖాస్తులకు నేడు తుది గడువు

ఒంగోలు(విద్య), జూన్ 9: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు సోమవారం సాయంత్రంలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ అడ్మిషన్ల చైర్మన్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థులు జిల్లాలోని ఒకటి కంటే ఎక్కువ ఐటీఐలను కూడా ఎంపిక చేసుకోవచ్చని, ఆన్‌లైన్‌లో విద్యార్థుల నమోదుకు సంబంధించిన పత్రాలను ప్రింట్ తీసుకొని దరఖాస్తుతో పాటు ఒక సెట్ పదో తరగతి మార్కులు జాబితా, కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఒక పాస్‌పోర్టుసైజు ఫొటోతో పాటు ఒరిజనల్ సర్టిఫికెట్లతో సోమవారం సాయంత్రం లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 8333030281 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

రాజ్యాంగాన్ని కాపాడాలి

ఒంగోలు(క్రైం), జూన్ 9: రాజ్యాగాన్ని మార్చాలంటున్న బీజేపీ కార్యచరణను టీడీపీ, జనసేన అడ్డుకోవాలని ప్రజాగాయకుడు గద్దర్ కుమారుడు, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుమ్మడి సూర్యకిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి సేవ్ కాన్‌స్టిట్యూషన్, సేవ్ ఇండియా పేరుతో పల్లెపల్లె తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేశారని తెలిపారు. సమావేశంలో నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, దారా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎంపీలకు మంత్రి పదవులపై హర్షం

దర్శి, జూన్ 9: ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ ఎంపీలు కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు మంత్రి పదవులు లభించటం పట్ల దర్శి నియోజకవర్గ టీడీపీ నాయరాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హర్షం వ్యక్తం చేశారు. రామ్మోహన్‌నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. కేంద్రమంత్రి పదవులు చేపట్టిన ఇద్దరు ఎంపీలు కూడా రాష్ట్రాభివృద్ధికి తమ వంతు కృషి చేసి ఆదర్శంగా నిలుస్తారన్నారు.

అలరించిన సంగీత విభావరి

ఒంగోలు(కల్చరల్), జూన్ 9: సీవీఎన్ రైజింగ్ రాక్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూము ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. ప్రముఖ గాయకులు డాక్టర్ టి.చం దు, టి.చాందినీల నిర్వహణలో ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి ఘంటసాల వెం కటేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొనసాగిన సంగీత విభావరిలో నిర్వాహకులతో పాటు గాయకులు ఎస్వీఎస్.ప్రసాదు, కె.అశోక్, కె.సుబ్బారావు, మధు, వెంకటేశ్వరరావు, తులసి కోటేశ్వరరావు, డాక్టర్ మున్నంగి రాజ కుమారి, సుహాసిని, మహాలక్ష్మి, బుచ్చిబాబు, కొండారెడ్డి, భాష్యం రమణ తదితరులు పలు గీతాలను ఆలపించారు.

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సోమవారం | 10-6-2024
Nellore | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమశిలకు పెరిగిన ఇన్‌ఫ్లో

● ఎగువ నుంచి 2,966 క్యూసెక్కుల రాక



అనంతసాగరం, జూన్ 9: ఎగువ ప్రాంతాల నుంచి సోమశిలకు వచ్చే ప్రవాహం పెరిగింది. శనివారం 521 క్యూసెక్కులు నమోదు కాగా, ఆదివారానికి ఈప్రవాహం 2,966 క్యూసెక్కులకు చేరింది. జలాశయం పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, 7.525 టీఎంసీల నీటి మట్టం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నామని వారు తెలిపారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో

జిల్లా విద్యార్థుల ప్రతిభ

- ఓబీసీ కోటాలో 11, 27వ ర్యాంకు
- 1000లోపు మరో 9 మందికి..
- నేటి నుంచి కౌన్సెలింగ్

నెల్లూరు (విద్య), జూన్ 9: దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలతోపాటు పలు కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ సీట్లను భర్తీ చేసేందుకు రాసే ప్రతిష్ఠాత్మక జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల ఫలితాలు ఆదివారం ఉదయం విడుదలయ్యాయి. ఈ ఏడాది మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఉదయం, మధ్నాహ్నం రెండువిడతలుగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 2,800 మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపడంతోపాటు 75శాతంమంది ఉత్తీర్ణత సాధించారు. బీటెక్, బ్యాచ్‌లర్ ఆఫ్ సైన్స్(బీఎస్), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీకి జోసా పేరుతో సంయుక్తంగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 10 (సోమవారం) నుంచి జూలై 23వతేదీ వరకు కౌన్సెలింగ్ జరగనున్నట్లు విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు. జాతీయ పరీక్షల సంస్థ గతంలో జరిగిన మెయిన్స్ పరీక్షల్లో వచ్చిన స్కోర్‌ను పరిగణలోకి తీసుకుని ర్యాంకులను కేటాయించింది. ఆయా సామాజిక విభాగాలను బట్టి కటాఫ్ స్కోర్ నిర్ణయించారు. వీరిలో నెల్లూరుకు చెందిన షేక్.సూరజ్ ఓబీసీ కేటగిరిలో ఆలిండియా 11వ ర్యాంక్, బిరుదురాజు బద్రీనాథ్‌వర్మ ఆలిండియా 27వ ర్యాంకు, ఎం.లావణ్య చంద్రిక 439వ ర్యాంకు, ఓ.చక్రేష్ 523వ ర్యాంకు, బీ.శ్రీకాంత్ 638వ ర్యాంకు, జె.చరిత సాయి సుష్మ 752వ ర్యాంకు, ఎ.విరించి 843వ ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో డీ రూపేష్ 93వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో పీ సాయినితీష్ 151వ ర్యాంకు, బీ రితేష్‌రెడ్డి 206వ ర్యాంకు, కే మనోజ్‌కుమార్‌రెడ్డి 542వ ర్యాంకు సాధించారు.



సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా రాణిస్తా...

నెల్లూరు నగరానికి చెందిన తాను భవిష్యత్‌లో కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా రాణించాలనుకుంటున్నా. విద్యాసంస్థల్లో అధ్యాపకులు అందించిన విద్యావిధానాలు, తల్లిదండ్రులు మల్లీశ్వరి, దరియాసాహెబ్‌ల ప్రోత్సహించడంతో ఈ ర్యాంకు సాధించా. అడ్వాన్స్‌డ్‌లో ఓబీసీ కేటగిరిలో 11వ ర్యాంకు సాధించడం ఆనందంగా ఉంది.

- ఎస్‌కె.సూరజ్, ఓబీసీ కేటగిరి 11వ ర్యాంకర్

కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్‌గా రాణిస్తా..



నెల్లూరు మూలాపేటలో నివాసం ఉండే తాను ఉత్తమ విద్యార్థిగా విద్యలో రాణించా. తల్లిదండ్రులు శిరీష, మధుసూదన్ రావు అందించిన ప్రోత్సాహం, అధ్యాపకులు అందించిన నాణ్యమైన విద్యతోనే ర్యాంకు సాధించా. ముంబయి ఐఐటీలో సీటు సాధించాలన్న పట్టుదలతో జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఓబీసీ కేటగిరిలో 27వ ర్యాంకు సొంతం చేసుకున్నా. ఇదే ఉత్సాహంతో భవిష్యత్‌లో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా గుర్తింపు పొందుతా.

-బిరుదురాజు బద్రీనాథ్ వర్మ, ఓబీసీ కేటగిరి 27వ ర్యాంకర్

సిటీ ప్లానింగ్‌లో

పక్కా అవినీతి!

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని సిటీ ప్లానింగ్ విభాగం అవినీతికి కేరాఫ్‌గా మారింది. ముందే అక్రమాలకు ఆలవాలమైన ఈ విభాగం తాజాగా మరింత బరితెగించి ఫోర్జరీ సంతకాలకు కూడా సిబ్బంది తెగబడ్డారు. నూతన భవనాలను అనుమతులు దగ్గర నుంచి మార్టిగేజ్‌ల విడుదల వరకు ప్రతి ఫైల్‌కు ఓ రేటు విధిస్తున్నారు. అంతేకాక కమీషన్ల పేరుతో అధికారులు విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో నానాటికి కార్పొరేషన్ ప్రతిష్ట భ్రష్టుపడుతున్నా, చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కాగా ఫోర్జరీ స్కాంలో మేయర్ భర్త పేరు ప్రముఖంగా వినిపించడం గమనార్హం.



- ప్రతి ఫైల్‌కి ఓ రేటు
- విచ్చలవిడిగా కమీషన్ల వసూలు
- బరితెగించి అధికారుల సంతకాలు ఫోర్జరీ
- నానాటికి భ్రష్టుపడుతున్న నగర కార్పొరేషన్
- చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారుల విఫలం

నెల్లూరు(సిటీ), జూన్ 9: సిటీ ప్లానింగ్ విభాగం అనగానే గుర్తుకువచ్చేది ఫైలు... దానికి వసూలు చేసే కమీషను. భవన నిర్మాణంలో ఈ విభాగం ఇచ్చే అనుమతులకు తీసుకునే కమీషను ఒక ఎత్తైతే... ఆ నిర్మాణంలో మార్టిగేజ్ రిలీజ్‌కు తీసుకునే కమీషను మరో ఎత్తు. నిర్మాణంలో జరుగుతున్న అతిక్రమణలను చూసీచూడనట్లు ఉన్నందుకు పొందే ఆర్థిక ప్రయోజనం ఇంకోకెత్తు. ఇలా ప్రతి పనికి ఓ రేటు విధిస్తున్న ఈ విభాగంలోని అధికారులు ఆర్థిక పరమైన ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ అవినీతి పరంపరలో మరింత ముందడుగు వేసిన సిటీ ప్లానింగ్ అధికారులు మరింత బరితెగించి ఏకంగా కమిషనర్ సంతకాన్నే ఫోర్జరీ చేసే స్థాయికి చేరుకోవడం గమనార్హం. ఇలా ఒకటి కాదు. రెండు కాదు ఏకంగా 70 ఫైళ్ల వరకు ఇలా జరిగినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో ముట్టిన సొమ్ము రూ.లక్షలు దాటి కోట్లకు చేరుకున్నట్లు ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు లేఖలను బట్టి తెలుస్తున్నది.

● ఎవరెవరి హస్తం....?

భవన నిర్మాణంలో ఓసీ మంజూరు, మార్టిగేజ్ విడుదల వంటి విషయాల్లో కమిషనర్ సంతకాలు ఫోర్జరీ జరిగాయంటూ ఓ న్యాయవాది లిఖిత పూర్వకంగా అందించిన ఫిర్యాదు ప్రస్తుతం పురపాలక శాఖలోనే చర్చనీయాంశంగా మారింది. ఈ రాకెట్‌లో ఎవరెవరి ప్రమేయం ఉందన్న అంశం ఆశక్తికరంగా మారింది. ఒక్క వ్యక్తితో జరిగేదికాదని గుసగుసలు వినిపిస్తుండగా, సిటీ ప్లానింగ్‌లోని క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఇందులో ప్రత్యక్షంగా, పరోక్షంగానూ పాత్ర, సూత్రదారులుంటారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

● మేయర్ భర్తపై తీవ్ర ఆరోపణలు

ఫోర్జరీ సంతకాల రాకెట్‌లో మేయర్ భర్త ప్రమేయం ఉన్నట్లు న్యాయవాది కాకు మురళి లిఖితపూర్వకంగా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ ప్రతిష్ఠ దెబ్బతింటున్నదని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రకటించడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పటి వరకు జరిగిన పలు అవినీతి వ్యవహారాల్లో అధికారులు, సిబ్బంది ప్రమేయం బయటకు రాగా, తాజా ఫోర్జరీ రాకెట్‌లో ఏకంగా మేయర్ భర్త పేరును ఫిర్యాదుదారుడు ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం. బాధ్యులైన అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేసిన కమిషనర్ అంతటితో సరిపెట్టుకుంటారా..? లేక లోతైన విచారణ జరుపుతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.

నత్తే నయం

- సా...గుతున్న పెన్నా బ్రిడ్జి పనులు
- ఇంకా పూర్తికాని గడ్డర్ల ఏర్పాటు
- బ్రిడ్జి రోడ్డు కోసం భూసేకరణా పెండింగే..
- నిత్యం ట్రాఫిక్‌తో ప్రజల కష్టాలు

నెల్లూరు (వెంకటేశ్వరపురం) జూన్ 9: నెల్లూరు పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడనక సాగుతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టిన ఈ పనులు ఏడాదికాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఇంతవరకు బ్రిడ్జి గడ్డర్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. దీంతోపాటు బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డుకు అవసరమైన భూసేకరణ కూడా ప్రారంభించలేదు. దీంతో బ్రిడ్జి నిర్మాణం ఎప్పటికి పూర్తి చేస్తారో అర్థం కావడంలేదు. ఇనమడుగు నుంచి పడుగుపాడు వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పూర్తిచేశారు. అయితే వెంకటేశ్వరపురం,శెట్టిగుంటరోడ్డు ప్రాంతాల్లో బ్రిడ్జి రోడ్డుకు అవసరమైన భూసేకరణ చేయలేదు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో సుమారుగా 40 ఏళ్ల నుంచి వేలాదిమంది నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వీరందరికీ పరిహారం చెల్లించి, నిర్మాణాలను తొలగించాల్సి ఉంది. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత. ఇకపోతే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన సుమారు రూ. 100 కోట్లను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. అయితే భూసేకరణ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి ఉంది. అది ఎప్పటికి చేస్తుందో తెలియడం లేదు.

● ట్రాఫిక్‌తో ప్రజల ఇక్కట్లు

నెల్లూరు నగరం రోజురోజుకు విస్తరిస్తుండటంతో నిత్యం నగరానికి వస్తున్న వాహనాల సంఖ్య పెరుగుతూనే ఉంది. దీంతో ట్రాఫిక్ కష్టాలు ఎక్కువయ్యాయి. నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో పాతపెన్నా బ్రిడ్జిపై ట్రాఫిక్ స్తంభిస్తున్నది. సమయానికి విధులకు వెళ్లాల్సిన వేలాదిమంది తరచూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



సాగుతున్న పెన్నా వంతెన పనులు

ఆనంను కలసిన టీడీపీ నాయకులు

కలువాయి, జూన్ 9: ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరులో ఆదివారం టీడీపీ మండల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పీర్ల సోమయ్య యాదవ్ ఆధ్వ ర్యంలో రామనారాయణరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.


ఆనం రామనారాయణరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీడీపీ నాయకులు

కోతకు గురైన రోడ్డు మార్జిన్లు

ఉదయగిరి, జూన్9: మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు గంగిరెడ్డిపల్లి, వెంకట్రావుపల్లి, గండిపాళెం, గడ్డంవారిపల్లి, కుర్రపల్లి, శకునాలపల్లి, అన్నంపల్లి, బిజ్జంపల్లి, దే కూరుపల్లికి వెళ్లే రోడ్ల మార్జిన్లు కోతకుగురయ్యాయి. ఈ సమస్యతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపైకి వర్ష పునీటితో కంకరరాళ్లు రావడంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు ప్రమాదానికి గురవుతున్నాయి.


గానుగపెంటపల్లి వద్ద కోతకు గురైన రోడ్డు


గంగిరెడ్డిపల్లి వద్ద కోతకు గురైన పైకొచ్చిన కంకర

కూటమి నాయకుల సంబరాలు.. ప్రత్యేక పూజలు

చేజర్ల, ఏప్రిల్ 9: నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఆనం రామనారాయణరెడ్డి గెలవడంతో కొలపనాయుడుపల్లికి చెందిన టీడీపీ నాయకుడు అచ్చాల నారాయణరెడ్డి, అచ్చాల చెంచుసుబ్బారెడ్డి దంపతులు కార్యకర్తలతో కలిసి ఆదివారం గ్రామదేవత దేశమ్మకు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. అలాగే గాలిపాలెంలో టీడీపీ నాయకులు అన్నదానం చేశారు.

ఉదయగిరి రూరల్: సీఎంగా నారా చంద్రబాబునాయుడు, ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్‌లు విజయం సాధించడంతో దాసరిపల్లి మాజీ సర్పంచ్ సయ్యద్ జమ్మత్‌బేగం జాఫర్‌మొహిద్దీన్, టీడీపీ మైనారిటీ నాయకులతో కలిసి కడప అమీన్‌పీర్(పెద్ద) దర్గాలో ప్రార్థనలు చేసి 101టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో సయ్యద్ ఖాజానవాజ్, జావీద్, నవాజ్ ఉన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని ప్రధాన వీధిలో ఆర్యవైశ్యలతో కలిసి నాలుగో వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ నూరా భాస్కర్‌రెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో చల్లా రవికుమా ర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, దోర్నాదుల సురేష్‌బాబు, మెంటా శ్రీనివా సులు, పరిటాల సత్యం, గ్రంధి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఆత్మకూరు: విజయోత్సవంలో టీడీపీ నాయకులు


కలువాయిలో టీడీపీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ


ఉదయగిరి రూరల్: కడప పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు


వరికుంటపాడులో పాలాభిషేకం


చేజర్ల: పూజలకు వెళుతున్న నాయకులు

సీతారామపురం: పండ్రంగిలో తెలు గుయువత జిల్లా అధికార ప్రతినిధి సింగా ల నాగేశ్వరావు స్థానికులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వార్డు నెంబర్ కులారి రామలక్ష్మమ్మ, సింగాల సుబ్బయ్య, సింగాల రమణయ్య, సింగాల వెంకటరమణయ్య, కులారి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వరికుంటపాడు: తిమ్మారెడ్డిపల్లిలో జనసేన మండలాధ్యక్షుడు పఠాన్ రసూల్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ర్యాలీ చేపట్టి పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పూలు, పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేడిద వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్లా, తుంగ వెంకటసాయి, సుత్తినేని రవి పాల్గొన్నారు.

కలువాయి: స్థానిక అరుంధతీయ కాలనీవాసులు ఆదివారం సాయంత్రం టీడీపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా ఆలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చల్లా రఘురామిరెడ్డి, బుజ్జిరెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, పిడిగు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

గురుకులంలో టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు, జూన్ 9: పట్టణంలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సి పల్ కామేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఇంగ్లీషు, హిందీ, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు అర్హత కలిగిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 12, 13 తేదీలోగా దరఖాస్తులను ఆత్మకూరులోని గురుకుల పాఠశాలలో అందజేయాలన్నారు. ఇంగ్లీషులో టీజీటీ, పీజీటీ, హిందీ బోధనలకు టీజీటీ, పీజీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

సంగం, జూన్ 9: దువ్వూరు, అన్నారెడ్డిపాళెంలోని నిరుపేద కుటుంబాలకు ఆదివారం జనసేన నాయకులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీధర్, భానుకిరణ్, హరీష్ కుమార్, హరి, నాయబ్‌భాష, చక్రవర్తి పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత


గుంతలు పూడ్చుతున్న పంచాయతీ సిబ్బంది

ఉదయగిరి రూరల్, జూన్ 9: స్థానిక నాగుల బావివీధి, సచివాలయం-3 సమీపంలోని ప్రధాన రహదారికి మధ్యలో ఉన్న గుంతలను ఆదివారం పంచాయతీ సిబ్బంది పూడ్చివేశారు. ఈ నెల 6న 'రోడ్ల మధ్యలో గుంతలతో రాకపోకలకు అవస్థలు' అనే కథనం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి కరీముల్లా సిబ్బందితో గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. గుంతలు పూడ్చడంతో ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

కొరవడిన పారిశుధ్యం

ఉదయగిరి రూరల్, జూన్ 9: స్థానిక గాజుల వీధిలోని చేతిపంపు, చేదురబావి చుట్టూ చెత్త పేరుకుపోయి దుర్వాసనతో అల్లాడు తున్నామని ఆ ప్రాంత ప్రజలు ఆదివారం వాపోయారు. పంచాయతీ పారిశుధ్య కార్మి కులు రోజుల తరబడి చెత్త తొలగించకపోవడంతో ఈ సమస్య నెలకొందని వాపోయారు. వ్యాధులు ప్రబలుతాయోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

రామోజీరావుకు ఘన నివాళి

ఏఎస్ పేట, జూన్ 9: టీడీపీ మండలాధ్యక్షుడు అబ్బూరి రమేష్ నాయుడు, జిలాని బాషా, ఖాజామియ్య, ఖాదర్‌బాషా, శ్రీహరి నాయుడు, వాకిచర్ల బాబు, కృష్ణారెడ్డిలు స్థానిక దర్గా సెంటర్‌లో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల జర్నలిస్టులు సంతాప సభ నిర్వహించి రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విలేకర్లు పెం చలమోహన్, జిలాని, రహమత్ ఆలీ, రహమత్, రాజా, సంజీవయ్య, అమీర్‌జాన్, రబ్బని, దావుద్ పాల్గొన్నారు.


మర్రిపాడులో నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

మర్రిపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం టీడీపీ నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అరికట్ల జనార్దన్‌నాయుడు, శాఖమూరి నారాయణ, ఎలగాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 9: త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక దుత్తలూరు సభ్యులు ఆదివారం నందిపాడులో భగవద్గీతపై విస్తృత ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ప్రసాద్, కమిటీ సభ్యులు పెంచలం రత్నం, నరసింహులు, నాగమ్మ పాల్గొన్నారు.


పొనుగోడులో ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

ఏఎస్ పేట: త్రైత సిద్ధాంత భగవద్గీతపై త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ సభ్యులు పొనుగోడు, తాటిరెడ్డిపల్లి,రాజవోలులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పెంచల నరసయ్య, సభ్యులు కార్తీక్, పెంచల స్వామి, సుధాకర్ ఆచారి, అభినయ, భాగ్యమ్మ, గాయత్రి, జాహ్నవి, పద్మమ్మ, కొండయ్య పాల్గొన్నారు.

చినుకు రాలితే చిత్తడే..

ఉదయగిరి రూరల్, జూన్ 9: స్థానిక గండిపాళెం మార్గం, బాలాజీ నగర్, చిన్నమసీదు ప్రాంతాల రోడ్లపై వర్షపు నీరు నిల్వ చేరడంతో ప్రజలు రాకపోలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం వస్తే మురుగు కాలువలు పొంగుతాయని వాపోతున్నారు. శనిరాత్రి నుంచి చిరుజల్లులు పడుతుండడంతో పలు ప్రాంతాలు చిత్తడిగా మారాయి.


గండిపాళెం మార్గంలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

వరికుంటపాడు: మండలంలో శనివారం రాత్రి నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తారు వర్షం ఆది వారం తెల్లవారుజాము వరకు కురిసింది. ఆపై కొంత సమయం తెరుకున్నా మధ్యాహ్నం నుంచి విడతవారీగా వర్షం కురుస్తూనే ఉంది. వాగులు, వంకల్లోకి కొంతమేర నీరు చేరింది. రహదారులు, వీధుల్లో ఎక్కడి నీరు అక్కడే నిలిచి పోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందిపడ్డారు.

పని చేయని ఏటీఎంలు

ఉదయగిరి, జూన్ 9: పట్టణంలోని మెయిన్‌బజార్, సొసైటీ కార్యాలయం, బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ, కెనరా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు ఏటీఎంలు రెండు రోజులుగా పని చేయడం లేదు. ఈ సమస్యతో ఖాతాదారులు సకాలంలో నగదు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై స్థానిక బ్యాంకు అధికారులను వివరణ కోరడానికి వెళ్లగా శని, ఆదివారాల్లో సెలువు దినాలు కావడంతో ఎవరూ బ్యాంక్ అధికారులు అందుబాటులో లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏటీఎంలు పనిచేసేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ఏఎస్ పేట, జూన్ 9: ఆత్మకూరు క్రాస్ రోడ్డు నుంచి ఏఎస్ పేట మీదుగా హసనాపురానికి నూతనంగా నిర్మి స్తున్న తారురోడ్డు పనులను ఆదివారం టీడీపీ నాయకులు తెల్లపాడులో పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్ర మంలో పార్టీ మండ లాధ్యక్షుడు అబ్బూరి రమేష్ నాయుడు, జిలాని, ఖాదర్, ఖాజమియా, బాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం ప్రమాణ స్వీకారానికి కంచర్లకు ఆహ్వానం

కావలి, జూన్ 9: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో ఆదివారం చేపట్టిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి కావలి నుంచి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళీకృష్ణ నాయుడికి ఆహ్వానం అందింది. దీంతో పార్టీలో ఆయనకు సముచిత స్థానం కల్పించినట్లుగా భావిస్తున్నారు.

ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం పునఃప్రారంభం

బిట్రగుంట (దగదర్తి) జూన్ 9: దగదర్తి మండలం వెలుపోడు సెంటర్‌లో ఐదేళ్ళు నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకాన్ని మాలేపాటి సోదరుల సొంత నిధులతో మరమ్మతులు చేయించి ఆదివారం పునః ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికలో స్థానిక ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సిద్ధం చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతిని మాజీ స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు ప్రారంభించారు. యువనేతలు మాలేపాటి భానుచందర్ నాయుడు, లోకేష్ నాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండంపై దృష్టి సారించామని, చంద్రబాబునాయుడి పాలనలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు ఎం సుధాకర్‌నాయుడు, కంచర్లకృష్ణ, వడ్డే వినయ్ కుమార్, జలదంకి శ్రీహరి తదితరులు ఉన్నారు.


ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకాన్ని పునఃప్రారంభిస్తున్న మాలేపాటి రవీంద్రనాయుడు తదితరులు

కావలి ఎమ్మెల్యే కావ్యకు అభినందనల వెల్లువ


ఎమ్మెల్యే కావ్యకు పుష్పగుచ్ఛం అందచేసి అభినందిస్తున్న కమ్మవారి సేవాసమితి సభ్యులు

కావలి, జూన్ 9: కావలి ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డి అత్యధిక మెజార్టీ సాధించటంతో కావలి పట్టణం ముసునూరులోని కావ్య నివాసం ఆదివారం అభిమానులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కిటకిటలాడింది. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కావ్యను కలిసి అభినందనలు తెలిపారు. కమ్మవారి సేవా సమితి తర పున వారి సభ్యులు వచ్చి కావ్యను సత్కరించారు. అలాగే వివిధ ప్రయివేట్ పాఠశాలల కరస్పాండెంట్లు కూడా కావ్యను కలిసి అభినందనలు తెలిపారు. బీద గిరిధర్ ఆధ్వర్యంలో అల్లూరు మండలం నుంచి టీడీపీ క్యాడర్ వచ్చి కావ్యను సత్కరించారు.

టీడీపీ, జనసేన కలయికతో ఊహించని విజయం : బీద


బీద గిరిధర్‌ను సత్కరిస్తున్న జనసేన నాయకులు

అల్లూరు, జూన్ 9 : టీడీపీ, జనసేన కలయికతో ఊహించని విజయాన్ని సాధించామని నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. ఆయన నివాసంలో ఆదివారం అల్లూరు మండలం జనసేన అధ్యక్షుడు కారుమంచి కార్తీక్‌శర్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కత్తుల విజయకుమార్, రాఘవులు అలియాస్ బాబాయ్, చేవూరు సుబ్రహ్మణ్యం, బెజవాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలి

కలిగిరి, జూన్ 9: సత్వర న్యాయం కోసం ప్రజలు లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలని కావలి డివిజన్ లోక్ అదాలత్ సభ్యుడు ఎమ్ మాలకొండారెడ్డి తెలిపారు, ఆదివారం ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు, పెండింగ్ కేసులను కాలయాపన లేకుండా అప్పీలులేని అంతిమతీర్పును లోక్ అదాలత్ ఇవ్వడం జరుగుతుందన్నారు, కావలి సబ్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తుల సమక్షంలో రాజీల ద్వారా కేసులకు పరిష్కార మార్గం సులభంగా దొరుకుతుందన్నారు. డివిజన్ పరిధిలోని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

లింగసముద్రం, జూన్ 9: మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో లింగసముద్రం పోలీసులు ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. ఆదివారం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న ఎస్సై ఎం బాజీబాబు, సిబ్బందితో పేకాట శిబిరంపై దాడిచేసి ఏడుగురు వ్యక్తులను అరెస్ట్‌చేసి, రూ.5010 స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

నాగవరపమ్మకు ప్రత్యేక పూజలు

బిట్రగుంట, జూన్ 9: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామ శివారుల్లో వెలసిన నాగవరపమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు. అభిషేకాలు జరిగాయి. ఉదయం గోపూజ, గణపతి పూజ, అంకురార్పణ, అమ్మవారికి అభిషేక కార్యక్రమాలు వేదపండితులు వరహాచల సాయిరామాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో గణపతి, లక్ష్మీనారాయణ, మృత్యుంజయ హోమాలు, మహాపూర్ణాహుతి, మహానైవేద్యం, మంగళహారతులు పూజలు జరిగాయి. హోమ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపకులు మాలేపాటి నాగేశ్వరావు దంపతులతో పాటు యారం శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్ర, మల్లి మాలేపాటి నాగభూషణం దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఇంటూరికి ఐటీడీపీ ప్రతినిధుల సత్కారం

కందుకూరు, జూన్ 9: కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు 20 సంవత్సరాల తర్వాత విజయం రుచి చూపించిన ఘనత ఇంటూరి నాగేశ్వరరావుదేనని నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా అన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఐటీడీపీ ప్రతినిధులు నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ ప్రతినిధులు ముక్లపాటి మహేష్, రాజశేఖర్, రామకృష్ణ, మోదేపల్లి రమేష్, షేక్ షరీఫ్, వలేటి వెంకటేశ్వర్లు, మట్టెపు సురేంద్ర, మేకల అశోక్, దివాకర్ పాల్గొన్నారు.


ఇంటూరిని సత్కరిస్తున్న ఐటీడీపీ ప్రతినిధులు

వలేటివారిపాలెం: మండలంలోని నలదలపూరులో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్థులు ఆదివారం ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలు, నాయకులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు అత్తోటి రమేష్, పొన్నగంటి రామయ్య, మన్నం మహేశ్వరావు, మన్నం సుబ్బారావు, మన్నం కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాన్ని తప్పించి గుండెపోటుతో కుప్పకూలిన బస్సుడ్రైవర్

కందుకూరు, జూన్ 9 : వేగంగా వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడి తనువు చాలించాడు.ఈ సంఘటన కందుకూరు సమీపంలోని ఓగూరు వద్ద ఆదివారం రాత్రి జరిగింది. కందుకూరు నుంచి 50 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరిన బస్సు ఓగూరు వద్దకు చేరేసరికి బస్సు డ్రైవర్‌కు ఆకస్మికంగా గుండెపోటు రాగా ఆయన బస్సును రోడ్డు మార్జిన్‌లో ఆపి సీటులో కుప్పకూలి మృతిచెందాడు. ఈ ఘటనతో దిగ్భ్రాంతికి గురైన ప్రయాణికులు త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదాన్ని తలుచుకొని ఆందోళన చెందారు.

జలదంకిలో కూటమి నేతల సంబరాలు

జలదంకి, జూన్ 9: కేంద్రంలో వరుసగా మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండడంతో కూటమి నాయకులు స్థానిక కార్యాలయంలో ఆదివారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు కంచర్ల శరత్ ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు పి మధుమోహన్‌రెడ్డి, తోట మురళీలతో పాటు మూడు పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని భారీకేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సంబరాల్లో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వంటేరు జయచంద్రారెడ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ నేతలు బండారు తిరుపతిరెడ్డి, చల్లా హనుమారెడ్డి, జిల్లా నేత మారెళ్ళ బ్రహ్మారెడ్డి, జనసేన జిల్లా నాయకుడు నిమ్మలపల్లి రామ్‌చైతన్య, జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంబరాలు చేసుకుంటున్న కూటమి నాయకులు

అర్ధరాత్రి రాళ్లపాడు నీరు మన్నేరుకు విడుదల

● చీమలపెంట టీడీపీ నేతల ఆందోళన

లింగసముద్రం, జూన్ 9: రాళ్లపాడు ప్రాజెక్టులోని నీటిని అర్ధరాత్రి సమయాల్లో మన్నేరుకు విడుదల చేస్తున్నారని పెంట్రాల పంచాయతీ పరిధిలోని చీమలపెంట గ్రామ టీడీపీ నేతలు, ఆయకట్టు రైతులు గంగినేని మధుసూదనరావు, బొల్లినేని రమణయ్య, కరణం మోహన్‌రావు, ముత్తులూరి సుధాకర్, కరణం హజరత్తయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గత పదిహేను రోజులలో నాలుగు సార్లు రాళ్లపాడు నీటిని గేట్ల ద్వారా మన్నేరుకు విడుదల చేశారని, కేవలం ప్రాజెక్టులో చేపలు పెంచుతున్న వారి కోసం నీటిని విడుదల చేశారని వారు ఆరోపించారు. అసలే నీటి ఎద్దడి ఉన్న సమయంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న దశలో ఇలా నీరు విడుదల చేయడం పట్ల తమతో పాటు ఆయకట్టు రైతులు కూడా ఆందోళన చేస్తున్నట్టు వారు చెప్పారు.

ఘనంగా కనకదుర్గమ్మకు పొంగళ్లు

బిట్రగుంట, జూన్ 9: బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ గ్రామస్థుల ఆధ్వర్యంలో పోలేరమ్మకు పొంగళ్ళ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కనకదుర్గమ్మకు భక్తులు పొంగళ్ళను సమర్పించారు. ఉదయం గ్రామంలోని ప్రతి కుటుంబం ఊరు శివారుల్లోని పొల్లాల్లో కనకదుర్గమ్మ అందమైన ప్రతిమను ఏర్పాటు చేశారు. గుడారాలు నిర్మించుకుని బంధుమిత్రులను ఆహ్వానించుకుని పొంగళ్ళను పొంగించి వనభోజనాలు చేశారు. తప్పెట్లు తాళాలతో అమ్మవారిని ఊరేగించి జలిదిలో నిమజ్జనం చేశారు.


ప్రత్యేక అలంకారంలో కనకదుర్గమ్మ

నేడు బండలాగుడు పోటీలు

కొండాపురం, జూన్ 9: మండలంలోని కొమ్మి గ్రామంలో రాములవారి తిరునాళ్లలో భాగంగా ఆదివారం అంకురార్పణ కార్యక్రమం జరిగింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణతోపాటు మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు, రైతు బాంధవుడు దామా మహేశ్వరరావు పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం రాష్ట్రస్థాయి ఒంగోలుజాతి గిత్తల బండలాగుడు పందేలు, బలప్రదర్శన పోటీలు ఏర్పాటుచేస్తున్నట్లు ఉభయకర్తలు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి గ్రామంలోని శివాలయం దగ్గర పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్యకు అభినందనలు

వలేటివారిపాలెం, జూన్ 9 : వలేటివారిపాలెం మండలంలోని అంకభూపాలపురం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ శ్రేణులు ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాల ఎమ్మెల్యే మధులూరి మాలకొండయ్యకు చీరాలలో ఆదివారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెగడ శ్రీనివాసులు (న్యాయవాది), వెంకటరత్నం, ప్రెగడ నరసింహం, సత్యనారాయణ, నరసింహరావు, ప్రెగడ రమణయ్య, ప్రెగడ పిచ్చయ్య పాల్గొన్నారు.

వైసీపీకి, సొసైటీ అధ్యక్ష పదవికి రవిరెడ్డి రాజీనామా

జలదంకి, జూన్ 9: జలదంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు కేతిరెడ్డి రవీంద్రరెడ్డి తన అధ్యక్ష పదవికి, వైసీపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం జమ్మలపాలెంలోని ఆయన నివాసంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో తాను రాజీనామా చేస్తున్నానని తెలియజేశారు.